వైజయంతీ విలాసము

అను

విప్రనారాయణ చరిత్రము

సారంగు-తమ్మయామాత్యునిచే రచియింపఁబడియె

ప్రకాశకులు:

యస్. అప్పలస్వామి అండ్ సన్సు

పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు

రాజమండ్రి.

1949.

వెల 1-0-0

గౌతమీ ముద్రణాలయము

ఇన్నీసుపేట - రాజమండ్రి.

16-9-1949

పీఠిక.

నీతిబోధక మగునీవైజయంతీవిలాసమును మిగుల మనోహర మగుశైలిని రచించిన కవి సారంగు తమ్మయ్య. ఈతఁడు ఆపస్తంభ సూత్రుఁడు. భారద్వాజగోత్రుఁడు నరసింహామంత్రిపుత్రుఁడు. సారంగు తమ్మయామాత్యపౌత్రుఁడు. నాలుగాశ్వాసముల పద్యకావ్యముగా రచింపఁబడిన యీవైజయంతీవిలాసమునందు విప్రనారాయణుఁడనెడి యాళ్వారుచరిత్రము మిగుల రమణీయముగా వర్ణింపబడినందున దీనికి విప్రనారాయణచరిత్ర మనియు నామాంతరము గలదు ఈవిప్రనారాయణునికే భక్తపాదరేణువని యర్థమిచ్చు తొండరడిప్పొడి యాళ్వారని యనువపేరు. ఈపుస్తకమునందలి కవిత్వము మనోహరముగానేయున్నను నందందు గవిత్రయమువారి ప్రయోగములకు విరుద్ధములయిన ప్రయోగములు విరుద్ధము లయినప్రయోగములు గానబడు చున్నవి.

ఇందలికథయు మిక్కిలియింపుగా నుండును. విప్రనారాయణుఁడను వైష్ణవబ్రహ్మచారి కావేరీతీరమున శ్రీరంగక్షేత్రమునందు నొక పూలతోఁట నాటించి యందు వసించుచు మాధుకరవృత్తిచేజీవించుచు భక్తితో శ్రీరంగనాయకునకుఁ దులసిమాలల నర్పించుచుఁ గాలము గడపుచుండెను. ఇట్లుండఁగా మధురవాణియు దేవదేవియు ననువేశ్యాలక్కచెలియండ్రిద్ద ఱాతని నాపుష్పవాటిలోఁ జూచి యాతనినిష కద్భుతపడి భక్తితో మ్రొక్కఁగా నతఁడు వారిమ్రొక్కు గైకొనక పోయెను. అప్పుడు దేవదేవి యలిగి యప్పణో నెంతయు నెదిరించి పలుకఁగా మధురవాణి చెల్లెలినూరార్చుచు నట్టకేలకు శాంతచిత్తను జేసి యాతని వైరాగ్యమును గొంత ప్రశంసించెను అప్పమాట లంగీకరింపక బహువిధంబులఁ జెల్లెలా వీరవైష్ణవుని విటుని జేయవచ్చునని యు, అప్ప యాతని నట్లు చేయుట సాధ్యము కాదనియు వివాదపడిరి. దేవదేవి తానావైష్ణవబ్రహ్మచారిని విటుని జేసి యింటికిఁ దేలేకపోయిన

పక్షమునఁ దాను వేశ్యావృత్తిని విడిచి దాసి వయ్యెద ననియు మధురవాణి యాతని నట్లు చేయఁగలిగినయెడలఁ దాను దేవదాసీత్వము విడిచి యుండే దాసిని వయ్యెద ననియు నొండొరులతోఁ బంతములు పలికినవిూఁదట దేవదేవి తనరత్నాభరణములను గస్తూరితిలకమును దీసి తులసిపూసలపేరులను దిరుమణినామమును వేసి సానివేషముం బాసి, దాసరిసానియై తిన్నఁగా విప్రనారాయణుఁడున్న యారామమునకుఁ బోయి యాతనికి నమస్కారముచేసి, హేయభాజనమయిన వేశ్యావృత్తిపై విరక్తిపొడమినట్లు నటించి, వేశ్యావృత్తిని నిందించుచు దియ్యనిమాటలు చెప్పి యాతనిచెంతఁ జేరి పరిచర్యచేయుచు దాస్యమిషమున మెల్లమెల్లఁగా నాతనియుల్లము కలంపఁజొచ్చెను. ఇట్లు కొంతకాలము దాసురాలిపొత్తు గలుగునప్పటికి విప్రనారాయణుని వజ్రకఠినమైనహృదయము దినదినక్రమమునఁ గరఁగి నీటికంటెను బలచనై దేవదేవి మనస్సుతో నైక్యమయ్యెను అంతట గురువే దాసురాలికి దాసుఁడయి పరిచర్యచేయ నపేక్షించి వేఁడుకొనఁగా మొట్టమొదట నాటకపరివారాంగన నీతులఁజెప్పి యాతనిచేత బ్రతిమాలించుకొని భాగవతకైంకర్యము నంగీకరించి తుద కాతని నింటిబంటును జేసి తనయింటికే కొనిపోయి పందెము గెలిచెను.

ఇట్లా వైష్ణవవటువు విటుని జేసి తెచ్చి యిల్లు చేర్చినతరువాత వేశ్యమాత లిగులుకొని కూతునకు బుద్ధిచెప్ప మొదలుపెట్టెను. తాను బట్టినప్రతిజ్ఞ నెరవేరినందున కూతురును దల్లిమాటలకు సంతోషించి కొలియల్లుని నిల్లు వెడలింప దల్లిం బురికొల్పిన నాపన్నంగైకొని వేశ్యమాత నూతనజామాతను జేరి కసరి సాగనంపఁగ నాభాగవతోత్తముఁడు వేశ్యాగృహమువిడిచి తనకుటీరముచేరి తనహృదయేశ్వరినితలఁచి చింతిల్లుచు బ్రియురాలి గుణసంపత్తిని బ్రశంసించి యాడియాసపడుచు భూలోకమున వేశ్యలకుఁ దల్లులను సృష్టించినందుకు బ్రహ్మదేవుని నిందించుచు బరితపింపఁ జొచ్చెను.

వైజయంతీ విలాసము

అను

విప్రనారాయణ చరిత్రము

ప్ర థ మా శ్వా స ము.

అ వ తా రి క.

ఉ. శ్రీవసుధానుతాంఘ్రి వివరింప శిరీషదళోపమాన మీ
ష్మావరుకెల్ని పర్గ గుణకర్కశ మశ్మము మెట్టఁ బల్కె నె
ట్లీవసుధామరుం డనుచు నింతులు పల్కఁగ నంటఁ గొంచులో
కావను డైన పెండ్లికొడు కప్పుడభీప్సితముల్ ఘటించుతన్. 1

చ. జను లరు దంద బాహువుల చాపలతన్ దరియంగఁ జూచి లో
నినుపఁగఁ గూర్మిసీదలను సెప్పి రహిన్ స్వరి విప్ప నయ్యెడన్
గనుఁగొనువారికి స్ఫలిగెఁగన్నులపండు వటంచు నెచ్చెలుల్
వనుపులువల్కఁ గన్గొనల నవ్వు ధరామతి మమ్ముఁ బ్రోవుతన్. 2

చ. మిహిరతనూనపాద్యుతుల మించి పమంచనుదారశక్తిచే
బహిరబహిస్తమస్తతులఁ బాపుచు శేషశయానుకార్యని
ర్వాహణసమర్థమై యతిపరంపర జెంపెసలారుచున్మహో
మహామనుదర్శనం బెపుడు మత్కృతిఁ గూర్చుఁ బ్రసన్న భావమున్. 3

క. అమరఁగ శేషుడు శేష, త్వము తగ శేషిత్వ మర్థవంతం బగు ద
త్క్రమలాత్మున కట్టిసమా, ప్రముఖుండు వరీఁపరంపరల్ గృపసేయున్. 4

శా. దాసుం డై సఖుఁ డై తురంగ మయి చిత్రచ్ఛత్ర మై మేలుక
ట్టై సింహాసన మై సుమవ్యజన మై యంకోత్తమం బై రవా

ల్లాసిం జేరి భజింతు వేదమయుఁ గళ్యాణప్రదు స్త్రీరమా
ద్రాపీమంతీపతిమనోహరు గరుత్మంతున్ బ్రశంసించెదన్. 5

ఉ. శ్రీరలతో స్థిరించి యరవిందభవాండధరాధరావళు
ల్బ్రోత్రకతి వన్నటించుటకు శిక్ష యొనర్పఁగ మూర్తిధారుఁడై
మిత్రశశాంకలోచనుఁడు మెచ్చఁ బరాంకుశవృత్తిఁ దెందుమా
మూర్తిపతీశుచేఁ గవిత చొప్పడుఁ గాత నిరంతరాయమై. 6

ఉ. మంజులకోష్ఠబింబరుచిమద్రదదాడిమబీజపఙ్క్తి శో
భ్యం జవిఁ జూచి పల్కు చిలుక న్బ్రతియున్ జిలుకం జతుర్ముఖీ
పంజరపాలికి న్సుమహాప్రౌఢవినోద ఘటించుఁ గావుతన్
గంజముఖుండు మత్కృతిముఖంబున విశ్వజన ప్రమోదమున్. 7

శా. వీణాపుత్రికలస్వనంబులు ముదావిర్భావముం జేయఁగాఁ
బ్రాణంబు న్వలె జొమ్ము డించి మధురప్రాయానులాపంబులం
బాణిం గూర్చుచు సారసారెకుచుతుల్యాటింపఁ బల్కించువ
వాణీదేవి ఘటించు మద్విమలజిహ్వారంగ మధ్యంబునన్. 8

ఉ. మాటికి విఘ్నశంకముఖమండలిఁ జక్రమణంబుఁ జూపుచో
జేటికి గారి మిక్కిలి చలింపఁగ దన్మృగడింభము స్ఫటా
జూటతలంబున న్బొలుచుసోముని జూపి ముదాంకుఁడఁ బిల్చుచు
న్నాటికి వేడ్క చేయుగిరికుండు కృప న్మముఁ బ్రోవఁ గావుతన్. 9

ఉ. ఏదమువిచ్ఛిభామను లహీనశయానుఁ బ్రపత్తినాసవా
స్వాదము చేయుచున్ మలయశైలమరుత్తులు లేఁటికేతి స
శ్రీదయితంబుగా పహాచరిష్ణువుఁ జేయుదు రట్టియాదిమ
ద్వాదశసూరివర్యులపదంబులు మానసవీథిఁ గొల్చెదన్ 10

క. వందారుదాసజనతా, మందారు శ్వేదశాస్త్రమహితప్రజ్ఞా
బృందారకగురు మగురుఁ, గందాశిష్యులగురు జగద్ధితుఁ గొల్తున్. 11

క. జాతులవార్తల మపమల, రీతులఁ బదగుంభనల ధరిత్రీతలవి
ఖ్యాతిగఁ గృతు లొనరించుపు, రాతనసూతివకవిశ్వార్చ్యుఁ గొలుతున్. 12

క. గణశుద్ధియు గుణశుద్ధియు, గణుతింపఁగ లేనివారు కవిత లటంచు
న్గణములఁ దెలుపుకొనంగా, గుణదోషము లెంచ జేల కుకవులయందున్. 13

వ. అని ప్రధానదేవతానమస్కారంబును గురుజనపురస్కారంబును సుకవివందనంబును కుకవినిందనంబునుం గావించి మదీయవచోవిశేషంబుల రఘువంశవల్లభునిం బొగడం దలంచినవాఁడనై తదీయదాస్య విహితప్రచారంబును మదీయ వంశప్రకారంబును వర్ణించెద. 14

కవివంశానుక్రమణిక.

మ. ఇల శ్రీరాముని కీర్తిమూర్తి వనిలో విస్తాపిచే రాకపో
కలఁ బ్రేమ న్ఘటియించెఁ జ్యోతములై కన్పట్టు బ్రామిన్కు లా
మలకంబు ల్బలెఁ గేలఁ గైకొనియె జేమానీంద్రుఁ డావిస్తులో
జ్జ్వలదుల్లోక మహాప్రమాణుఁడు భరద్వాజుండు తాఁ జెంపగున్. 15

వ. ఆ ఋషిమిత్ర పవిత్రగోత్రంబున. 16

క. శ్రీరంగహిమకరదంతిర, ధారంగకీర్తి యగుచుఁ బొగడఁత కెక్కెన్
సారంగధరుఁడు నిర్జిత, సారంగధరుండు కీర్తి సర్వజ్ఞుఁ డిలన్. 17

క. సారంగధరుఁడు వెలయుఁగ, సారంగుని వా రటంచు పచివాగ్రణులై
పేరుం జెంపును గాంచి రు, దారత వయ్యభవ లవఁగఁ దద్వంశభవుల్. 18

శా. ఆసారంగధరుండు గంగ మనఃభార్యారత్నము న్బెండ్లియై
వాసిన్వ్యాస్నొయు రా మెలంగి కనియె న్వంశావను న్బావను
న్సూపప్రమార్గణ కావతంసవిరతాభ్యుస్థితి నా నాకళా
దీసంధానను రేంద్రమంత్రి గిరిమంత్రి న్మంత్రిమందారమున్. 19

క. గిరిమంత్రిమౌళిచంద్రము, తరుణీమణియందుఁ గనియె దానకళాభా
స్కరతనయుని ధరఁ దమ్మన, ధరధైర్యు వనూవశౌర్యుఁ దత గాంభీర్యున్. 20

మ. అనఘుం డాగిరిదండనాయకునికిఁ దిమ్మామాత్యుసద్దానసం
జనితో దారయశోవిలాసములు నిచ్చల్ గేరు మందాకినీ
ఘనసారామృతహారహీరసురరాడ్గంధద్విపగంధేభ దం
దనమందారసుధాంశుబింబములయందంబుల్ వినిందించుచున్. 21

ఉ. తిమ్మనమంత్రిఁ బ్రోచుటకు ధారుణి బంధులు బంధుపారిజా
తిమ్మన రామభక్తి గని యుత్సవులెల్లను మీని దోర చి
త్తిమ్మనఁ జూపులం దనిపి ధార్మికు లెంతని చెంతమంచి న్ప్రొ
త్తిమ్మన నాగిరిప్రభుని తిమ్మన మించె మదంచితస్థితిన్. 23

ఆ. తమ్మమంత్రి గాంచెఁ దిమ్మాయియందు నం, దనుల శౌర్యసింహు నారసింహుఁ
జగునబుద్ధిచంద్రు నక్కశాగణచంద్రు, గిరిచమూపశేంద్రుఁ గీర్తిసాంద్రు. 23

వ. అక్కుమారరత్నంబులయందు. 24

క. సారంగు తమ్మమంత్రిసు, మారుఁడు నరసింహమంత్రి మహి రహిఁ కెక్కెన్
ధారాళదానశమదము, సౌరుసు గాంభీర్యధైర్యపటుశౌర్యములన్. 25

సీ. ఏమంత్రిదాతృత్వ మినతనూభవకల్ప, భూజాతమేఘుల కోజఁబంతి
యేమంత్రిమతిలీల యుదధవర్తిసుణ్ముఖ, సురధీశగురుమనీషులకు సాటి
యేమంత్రిసత్కీర్తి హిమశైలకైలాస, సర్వతేంద్రులకు సౌభాగ్యధాత్రి
యేమంత్రివిక్రమం బింద్రనందనభీమ, చర్యలకును నతిస్మారకంబు
సరఁగ నేమంత్రితేజంబు పవనమిత్ర, భానుభవఘోలలోచన ప్రభల నుద్ది
యతఁడు బుధబంధులోకసన్నుతికిఁ దగఁడె, మంత్రికులమౌళి నరసింహమంత్రిమౌళి.

క. సారమతి యానృసింహుఁడు, వారాశిగభీరుఁ డతులవైభవమున గౌ
రీరమణి నీశుఁడుం బలె, నారూఢాన్వయ వరించె నక్కమసాధ్విన్. 27

సీ. అక్రాంతికాంతి దాంత్యాదులవర్తనముల, నలయరుంధతిసాటి యక్కమాంబ
కళ్యాణరూపసౌశీల్యలక్షణముల, నవనిపుత్రికి పోల్కి యక్కమాంబ
ప్రణుతపాతివ్రత్యగుణవైభవంబుల, ననసూయకు పెన్నద్ది యక్కమాంబ
యతిథిసంతర్పణప్రతిభావంబుల, నన్నపూర్ణకు జోక యక్కమాంబ
యనఁగ లక్ష్మీకటాక్షవీక్షావలబ్ధ, సకలసంపత్సమృద్ధిచే జగతి యందుఁ
బొగడఁ దగు నమ్మదాదికపుత్రిజనని, హరికృపాలంబ వరిసమ్మ యక్కమాంబ. 28

వ. అనఘుఁడు తిన్న నృసింహవిభుఁ డాసతి యక్కమయందుఁ గాంచెనుం
దనుపమవర్తనుం దగునవంతిన మంత్రిశిఖావతంసమున్
ఘనుఁ దగు వేంకటాద్రి గణకప్రభుసన్నుతు నానసోదరుల్
చనుపున రామదక్షిణభుజంబులు వోలె సహాయులై తగన్. 29

చ. ఇనసమతేజ తౌనృపుల నెల్ల మహమ్మదుశాహి యేలు నీ
రొనుబడి వాల్దుర్గముల నేలినయేలిక గోలకొండఁ ద
ద్ఘనగిరిప్రవీణ గరణీకం బొనరించెనుఁ దమ్మమంత్రి యా
జనపతి రమ్మ సొమ్మనఁ బ్రబల్ జయకెట్టు గృహస్థు తౌనవన్. 30

వ. అట్టి వంశంబున మహోన్నతుండవై వివిధభోగంబు లనుభవించుచునుండ నొక్క
నాఁడు. 31

సీ. రవికోటిరుచిఁబెంపు రవణింపుమణి, కిరీటంబువాఁడు సులలాటంబువాఁడు
ప్రతి లేక తనరారు భాసిల్లుపేరి, కేరికోటివాఁడు సువర్ణపాటివాఁడు
కరుణారసము మించు కమలాలి వర్షించు, చూపువాఁ డెన లేనిరూపువాఁడు
పలువన్నె యలమించు దులకించుడా, మూపువింటివాఁ దర్ధంబువంటివాఁడు
నగుమొగంబున నెలవంక నలిక మైన, తిరుమణి ధరించువాఁ డొక్కదివ్యపురుషుఁ
డెదుట నిలుచుండి నా పేర నీవు నీయు, కావ్య మంకిత మొనరింపు భవ్యచరణి.

క. అని పక్కనంతలో మే, ల్కని పలుదిక్కులును గలయఁ గన్గొని స్వప్నం
బునఁ గులదైవము రఘుపతి, నను ధన్యునిఁ జేయ వచ్చినాఁ డని తెలిసిన్. 33

వ. అహో మత్పురాకృతసుకృతపరిపాకం బతిమధురమధురసాస్వాదనంబున వెగటుపడు నతండు కట్వామ్లాదికంబు రుచిగొను చందంబునఁ బురాతన ప్రాచేతసముఖ్య మహాకవి వచస్సుధారసంబులు గ్రోలు వీనుల శ్రీరామచంద్రుండు మదీయాల్పసార వాక్యంబులానుటకు మతిస్పృహించెఁ గృతార్థుండనైతి మత్సంకల్పంబు సఫలంబయ్యెనని కృతనిశ్చయుండనై యమ్మహానుభావునకు. 34

షష్ఠ్యంతములు.

క. సుభగనిజపాదుకాఖ్య, ప్రభులంబన భూరిరాజ్యపదభరతునకున్
సభయశరణాగతామర, శుభదతునకు నతులపద్మశోభితునకున్. 35

క. ధీరత్రికటకరటిఘ, టాకట నిర్భేదచాపటంకారునకున్
భూకాంతాపితృభ్రా, జ్జ్యాకిణకర్కశభుజావిటంకారునకున్. 36

క. ఖలతాటకావిపాటన, బలదర్పితసన్మహర్షి భావితరక్షః
కులహింసాహేతునకును, జలనిధివైకుంఠతులితసాకేతునకున్. 37

క. రక్షోగణవిక్షోభణ, దక్షోద్భట బాణధాళధళ్యాహతదృ
గ్వీక్షదివాంధవిపక్షున, కక్షీణమహోనుదత్సహస్రాక్షునకున్. 38

క. శ్రీగుహిళామాత్ర్యంతర, భూమినుతారోగరోగ్యభువనాద్భుతకే
ళామంగళాంగజితను, స్త్రామమణిస్తోమునకును రఘురామునకున్. 39

వ. సమర్పణంబుగా నభ్యుదయ పరంపరాభివృద్ధిగా నభిమతార్థసిద్ధిగా నారచియింపం బూనిన వైజయంతీ విలాసంబునకుం గథాక్రమం బెట్టి దనిన. 40

శ్రీరంగపురవర్ణనము.

సీ. నిలిచె నీరాజధానిఁ బరమానందహాసము, పజ్జపూల నవంతకయువమూర్తి
నెంచె నీకటకంబునందు పంతతిసర్వ, పరిపూర్తితోడఁ బ్రిహాద్వరధూతి
పుట్టి కేపట్టణంబునఁ దృణాద్రుములతా, మూర్తులై తన్నిత్యము క్తవరులు
ప్రవహించె నేపేటఁ బరిఖావిభూతి, నవ్విరజాప్రపంతి కావేరి పేర
వేదశృంగంబు నోంకారవిగ్రహంబు, నైనశ్రీరంగదివ్యవిమానరాజ
మెచట నివసించె నిల దాని నెన్నఁదరమె, పుణ్యనిజరంబు శ్రీరంగపురవరంబు. 41

సీ. అసించు నెపుడు వశ్యాపక్తి వమ్మహా, నటుడు నేవగరిఁ గోలంగి యుగుట
వాంఛించు వాగ్వధూవరుఁ దతిప్రేమ, నేపట్టణంబున మూగ బాముఁదనము
కాంక్షించు నింద్రుఁ డుత్కంఠతో, నేరాజధానిలోపల నుపాదానపరత
కామించు దేవర్షిగణము లేపెనఁబ్రోల, శ్వపచపక్షిమృగాదిజంతువృత్తి
విరజ కావేరియై పుట్టి పసిభ గాఁగఁ, బరమపదవల్లభుఁడు రంగభర్త పేర
నాయకుఁడు గాఁగ వైకుంఠనగరి తాన, యైన శ్రీరంగపురము శక్యంబె పొగడ. 42

చ. రమణ తెలంగునన్న గరిరంబిగమానశిఖాంతరత్నకుం
భములు నిజద్యుతిం బొదువఁ బ్రత్యహముక్ జను హేళిమావిడెం
దమున సదా భజించు వమదార్చ్బర మాపతియే తదీశర
త్నముగ నవంతిరత్నతి వృధా యనుచుం దదుపాస్తఁ జేయఁడై. 43

ఉ. ఏతతేఁ జంద్రపుష్కరిణి నీటిలు వెట్టెదు నేల్పఁలా లంధ
స్నాతృజవాఘముల్ చనెదుతందముఁ దజ్జలజాతభృంగసం
ఘాతము లప్పరం బెగయు కైవడియుక్ వివరింప నొక్కఁటి
కై తెలియంగ రాని నొకయప్పటికిన్ బకించు రఘుంకృతిన్. 44

తే. పారిపారికఁ బొరికర్పూరగంధు, లాడు కావేరినీటఁ దెం పైనపైన
పంటధాన్యంబు లప్పటఁ బండు గావఁ, బుడమిలో వద్దు కర్పూరభోగులయ్యె. 45

వ. అందు. 46

సీ. అలికాది కాంగంబు లమరత శ్రీమార్గ, ధవళోర్ధ్వపుండ్రబాంధవము నెరప
వదనాంబుజములు దివ్యప్రబంధామృ, సంధానవాసనతోడ నటుఁ నేయఁ
గంఠదేశంబులు కమలాక్షతులసికా, మాలికా సౌహార్దలీల నడప
భాహుమూలములు శంఖచక్రాదర్శన, పాంచజన్యలాంఛనమైత్రి సంఘటింప

నాళపంజరఖేచరమోద్ధిమజ్జ, దఖిలచేతనసంరక్షణావతీర్ణ
విష్ణుపర్యాయమూర్తులై వీట నుండ్రు, భాగవతు లాత్మవిద్యానురాగవతులు. 47

సీ. రమణీయతేజోవిరాజులు రాజులు, పటుపరాక్రమసముద్భటులు భటులు
నిజబలాధరితదిగ్గజములు గజములు, హరిణవేగజితార్క హరులు హరులు
వివిధక్రతుప్రీతవిబుధులు విబుధులు, కవితాభినుతిమరుత్కవులు కవులు
రతిరాజకంఠహారమణులు రమణులు, పరధర్మవర్తకుల్ వర్తకులును
గలిగి కైవల్యఫలదాయకక్షితీంద్ర, భూమిరుహవల్లి యైనయప్పురమతల్లి
విలయమున నశ్వరముగాక వెలయ నరసి, శాశ్వతంబుగ నేలు నధీశ్వరుండు. 48

సీ. విలయాపన్న వ్యగ్రోధదళశాయి శాంబరీ, బాలకుండు త్రిలోకపాలకుండు
కమలాకపోలకుంకుమపత్రరచనా, విచక్షణుండు గజేంద్రరక్షణుండు
వివిధషోడశసహస్రవిలాసినీ మనో, రంజనుండు నిశాటభంజనుండు
సనకాది సంయమీశ్వరలోచన చకోర, చంద్రముండు సుధాబ్ధి మందిరుండు
ధరణినీరాజపంక్తియా చరణకలిత, నముచిసూదన శతమఖ ప్రముఖ దివిజ
రాజకోటీర కోటీవిరాజితాబ్జ, రత్నసీరాజితవిభుండు రంగవిభుఁడు. 49

తే. ఆమహాదేవు కరుణాకటాక్షవీక్ష, ణప్రభావంబువలన నిజప్రజలను
దురితరోగాపమృత్యువుల్ దొలఁగి చెలఁగు, పుణ్యగమతల్లి శ్రీరంగపురమతల్లి. 50

మ. వియదధ్వన్యమత ప్రధూతమహిమా విఖ్యాతరై తత్పురో
ధియపార్శ్వంబుల నక్షయత్నపరిఖా భావంబునం బోల్చు న
క్షయపుణ్యాకరవారి వారనిధికిన్ గారాపుదేవేరి నా
గ్దయితాద్రీంద్ర కుమారికుంభ భవపాత్రస్నాని కావేరి నాఁ. 51

నారాయణుండను వైష్ణవుని చరిత్ర.

క. ఆపరిదగ్రణికడఁ జెం, పై సప్తకలోర్ధ్వ శిఖరరామరనివహా
వాసంబు నుండఁగుడి యున, భూసురపుర మొకటి వెలయు భూసురపురమై. 52

గీ. ఇందిరాసఖుఁ డను పేర నందు నుండు, నాదినారాయణుండు లోకైకభర్త
ఘోరకలికాలకలుషాంధకారతతులు, పారయకుండ కృపాదృష్టి పరఁగఁజేసి. 53

శా. పారంపర్యసమాగతాద్యయమను బ్రహ్మజ్ఞ లామ్నాయమా
ర్గారూఢస్ఫుట శేముషీకు లరిషడ్వర్గోద్ధితాతంకధ

స్కారస్వాంతులు నిత్యభాగవత కైంకర్యాపరతన్ వర
శ్రీరామానుజమూర్త్యుపస్థరముఖుల్ శ్రీవైష్ణవాగ్రేసరుల్. 54

వ. అందు. 55

సీ. వేదవేదాంగాది విద్యాప్రవీణుండు, పరతత్త్వ విజ్ఞాన పారగుండు
నిత్యభాగవతార్చ నాసక్తస్వాంతుఁ, డఖిలజీవద యా పరైకబుద్ధి
యతులితైకాదశీవ్రత నిత్యశీలుండు, ద్వాదశీ పారణోత్సవ విధాయి
యగణితక్షమదమాది గుణసంపన్నుండు, త్రిభువనస్తుత్య విప్రేంద్రయుతుఁడు
వంశపారంపరీలబ్ధ వైష్ణవాంక
పంచసంస్కార విభవ విభ్రాజమానుఁ
డాత్మసన్నిహి తాదినారాయణాంఘ్రి
యుండు నారాయణాహ్వయుం డొకగృహపతి 56

శా. ఆనారాయణు ధర్మపత్ని పతిసేవాలోల సంశీలతా
మానప్రోద్యద గణ్యపుణ్య యసమానోదార శృంగార లీ
లానిష్పారిత విశ్వలోక మహిళాలావణ్య విప్రాన్వయ
శ్రీసీరాకరలక్ష్మి యొప్పుఁ దగు లక్ష్మీనామ ధేయంబునన్. 57

క. శ్రీరమ్యత నాలక్ష్మియు, నారాయణు లిందు మనుజనారీపురుషా
కారము దాల్చినలక్ష్మియు, నారాయణు లని జగజ్జనంబులు వొగడన్. 58

వ. ఇట్లా దంపతులు కులశీల జనస్తుత్య నిత్యానుకూల దాంపత్యంబులం బ్రవర్తించు
చుండ నొక్కనాఁడు. 59

సీ. మహనీయనళినాక్ష మాలికావలయంబు, కురుబోడితలఁ జుట్టుకొన వమర్చి
శ్రవణాక్షిఖురశృంగ సహితమై కప్పారు, సారంగచర్మ మంసమునఁ బూని
పృథులసాలగ్రామ పేటీసహిత మైనకర, కపాల భిక్షభాగమునఁ దాల్చి
కాషాయ కౌపీన కలితమున్నూరు దండ, కుండికల్ చేకోయిఁ గుదురుకొల్పి
యడుగడుగునకు నారాయణా యటంచు
నరుగుదెంచెఁ దదీయ గేహంబునకును
మాధుకరవృత్తి తనుయాత్ర మహిఁ జరించు
యతివరుం డొక్కరుండు మధ్యాహ్నవేళ. 60

గీ. వచ్చిన యతీంద్రునకును దద్గృహపతి, భిక్ష తెచ్చిన నతఁ డామ్రగాక్షిఁ జూచి
రొండు నపత్యభిక్ష సేనంద నముచు, నొల్లక వనంగ నతని కయ్యువిద యనియె. 61

వ. మహాత్మా వైష్ణవగృహంబున దేవపూజానంతరంబున నతిథిభాగంబు విభజించి నాయుంచిన శ్రీవిష్ణుప్రసాదంబుఁ బ్రాకృతాన్నంబునుం బోలె నుల్లంఘింపం దగునే మీ రెట్టి ధర్మంబునుం గలదే యేతద్వర్గంబు చిత్తంబునకుఁ దెచ్చుకొం దనిన నతండది యట్ల కానిచ్చియుండి నెమ్మది సమ్మతిలి యమ్మానుకరంబుఁ గైకొని చనిరేమనంత నక్కాంతారత్నంబును యతిహార్యంబు మనంబునకు ఘనంబైన ఖేదంబు నాపాదింపఁ జింతాక్రాంతయైయున్న సమయంబునఁ దదీయభర్త గనుదెంచి తన్మనో వైకల్యంబు గాంచి యిది యేమికారణంబనిన నయ్యతివ యయ్యతివాక్యం బెఱిం గించి పతి కిట్లనియె.

శా. కోద్రా యూకుల మంచు నెంచఁ దగుశోభస్తుత్య వంశంబునన్
బొద్రత్నంబునఁ దేజరిల్లు జననంబుం బొందినన్ వేల్పురా
గిద్రా పోష్యజనాలి కీమె యనువర్కీర్తిం బ్రదీపించినం
గోద్రాలైనవఘాటిజన్మ మది పేర్కొ నిష్ఫలం బిమ్మహిన్. 63

గీ. దానధర్మము లెన్ని చందములనైనఁ, దగ నొనర్చినఁ గల్గునే సుగతి జగతి
పారలౌకిక వైదికాచారనియమ, కలన గలప్రత్తి తిలకంబువలనఁ గాక. 64

గీ. దేహి యని చేయి చాఁచిన దేహి కిడను, మనకు భోగింపఁ దగినజీవన మొసంగి
నందనానంద మీఁ డారె నిందిరాధి, పతికి నపచార మేమి చేసితిమొ కాని. 65

వ. అనిన పతికిఁ జతి యిట్లనియె. 66

క. కారణము లేక చెందవు, ధారుణి నాపదలు సంపదలు నిందులకై
యూరట పడి సర్వేశ్వరు, దూఱుట గోరుటయేఁ దగదు తోయజనయనా. 67

వ. అని నిజకాంత నూఱడించె నారాత్రి వేకువ నయ్యింతి యొక స్వప్నంబున. 68

ఉ. వల్లవివేను నిల్వ్వతిరునామము సద్మనిపట్టు నాభిపైఁ
దెల్లనితమ్మిరేయుం గలుగు దేవుఁడు కుంకుమవన్నెపుల్గురా
జొల్లని నెక్కి వల్వఁ దెలుపుం గలపువ్వులదండ దివ్వ యు
త్ఫుల్లనిజాంజలిం జిగురుఁబోఁడి కొసంగెను సత్కృపామతిన్. 69

మ. కరుణావారిధి కొంకి దివ్యకుసుమగంధోల్లసన్మాల్య మా
దరణం బొప్ప నొసంగ నప్పుడె యుపోతి దైవ్యజయంత్యంకవి
స్ఫురణన్ గర్భముదాల్చి పొల్చెఁగడు నప్పుబోఁడి భావ్యద్యుతిన్
హరిణాంకప్రతిపత్కళావహనభోభాంతప్రతీచీదిశన్. 70

వ. ఇట్లు గర్భంబు దాల్చి నవమాసంబులు పరిపూర్ణం బైనయనంతరంబ. 71

విప్రనారాయణుని జననము.

క. మాసంబులలోపల నే. మాసము దా ననియె మున్ను మధుసూదనుఁ డ
మ్మాసమున నింద్రదారర, మాసమున యప్పుష్యావతి సుమారుం గనియెన్. 72

వ. ఇట్లు జన్మించిన యక్కుమారరత్నంబునకు గ్రమంబున జాతకర్మ నామకరణాది
సంస్కారంబు లొనగూర్చి విప్రనారాయణాభిధానం బేసి యర్హకాలంబున నుప
నీతుం గావించిన యనంతరంబున. 73

గీ. వేదవేదాంగశాస్త్రాదివిద్య లెల్ల, గురుముఖంబునఁ జదివి తత్పరత నతఁడు
విష్ణుభక్తులఁ గన్న సేవించుఁ బుడమి, వారిఁగ నీపాదరేణువ నే నటంచు. 74

గీ. భక్తులకుఁ దొండ రఘ్రిశబ్దమున కడియు
రేణువునకుఁ బొడి యని యారీతి ద్రవిడ
భాషఁ బరఁగుటఁ జేసి తద్భావజనము
లతనిఁ దొండరడిప్పొడియండ్రు భువిని. 75

సీ. సాత్వికత్వము పురుషత వహించినరీతి, వినయంబు మూర్తిభవించినట్లు
కరుణ మనుష్యవిగ్రహము దాల్చినపోల్కి, జ్ఞానంబు సాకార మైనపగిది
సత్యంబు పురుషవేషము ధరించినలీల, తాల్మి శరీరవంతమగు భాతి
శాంతంబు మానవ జన్మ మెత్తినజాడ, హరిభక్తి తను వొందినట్టిపరణి
సకలకళ్యాణగుణరత్నజలధి యగుచు, వెలయు శ్రీవైష్ణవాచారవిమలబుద్ధి
భగవదష్టాక్షరీమంత్రపరమజపప, రాయణుం డైన విప్రనారాయణుండు. 76

క. వనమాలికాంశమున నం, జనితుం డగువాఁ డనావశమున నతనికిన్
వనమాలిక లంబుజలో, చనునకు నర్పించుబుద్ధి జనియించుటయున్. 77

సీ. ధరాతనిర్మాల్యచాతురి గల్గఁ గల్గాడి, నెయ్యాది విష్ణుఁ దలావ కొనఁగు
నతఁడు పెద్దాని నిజాత్మ సంధివుఁడైన, మనువు ప్రార్థింప సమ్మతి నొసంగె
మనువు విష్వక్సేనుఁడిన జేబియొసఁగెను, దర్పించె నాతఁ డెద్యాది యయోధ్య
విష్వక్సెనిమ్మట పెద్ది దాఁబూజించి, జానకీపతి విభీషణున కిచ్చె
నతఁడు గొనిపోవఁ జంద్రచోళాధిపతికి, నిచ్చె నరమ్ము దలఁచి వాఁ డెలుచోళ
దేశమందున నిల్పె దేవిద్యధామ, మట్టి శ్రీరంగధామంబునందు మిగుల. 78

గీ. ఆదిభోగీంద్రభోగశయ్యాతలమున, నభయదేవీసమేతుఁడై యున్న దేవ
దేవుఁ గరుణాపయోధి రాజీవనాభుఁ, బ్రేమఁ బూజించు నవపుష్పదామకముల

వ. ఇట్లు పూజించుచుండి. 80

గీ. పరులతోఁటలవిరులచే పరుల కెంతె, పెంపుగా స్వామికే సమర్పించుచున్న
దీనిచేఁగూలి మాత్రంబె కాని పూర్ణ, ఫలము రాదని యొక్కఁడు యోపొందు మెంచి. 81

క. అమహీ శ్రీరంగేశ, స్వామికిఁ బరమట గవేరజాతీరమునన్
భూమకుటంబై తనరెడు, శ్రీమకుటద్వీపమధ్యసీమమునందున్. 82

క. దేవార్చనానిమిత్తము, దా వేళ్లోకతోఁట నీయఁదలఁచి యతండా
తావు గృహస్థులచేతన్, వేవిలి మత్క్షేత్రభూమి విలువకుఁ గొనియెన్. 83

వ. ఇట్లు గైకొని. 84

గీ. అది మఱియు మెత్తగాదున్ని యచ్చుగట్టి, చిత్రసాల్బల్లి యలరుఁ దీవియలయంట్లు
నాటి కాకీమరజము సాంద్రముగఁ జల్లి, పనువ కేతాన నెత్తుఁ గావేరినీరు. 85

క. జాజులు చేమంతులు విర, వాదులు కురువేరు కుందవాసంతికలున్
గేదంగులు కరవీరము, లాదిగఁ బ్రోదిగను జేసె నారామమునన్. 86

గీ. చుట్టుపంచాగి పెట్టించికట్టె నందుఁ, జపుకముగ మూఁడు చేతుల చవికెయొకటి
జేమముఁ గలెంచె దక్షిణోభూమిఁ బరము, పావనంబైనయొక తులసీవనంబు. 87

వ. ఇవ్విధంబునఁ బుష్పవాటి నాటించుచు నతండు. 88

శా. స్వాధ్యాయంబు బఠించు సాంగకముగా సంధ్యాద్యనుష్ఠానముల్
విన్యక్తక్రియ నాచరించుఁ దతితో బ్రేల్వప్రభూతాత్ముఁడై
మక్త్యేరంగశయానమూర్తి కిడు సమ్యగ్భక్తిఁ దోమాలికల్
మధ్యాహ్నంబునఁ గుడిచి భిక్షఁ దనుపు న్మాధూకర ప్రక్రియన్. 89

క. ఈరీతిని కైంకర్యము తను, ధారకముగ నతఁ డనారతము జేకత మ
య్యారామముఁ బోషించును, ధారిసమత్సరత శిశువుఁ బోషించుగతిన్. 90

క. శ్రీధరసేవారతుఁ డగు, నాధరణీసురునితోఁట నలరించుటకై
సాధుగతి వచ్చెనో యన, మాధవుఁ డేతెంచె వసరమాధవుఁ డంతన్. 91

వసంతఋతు వర్ణనము.

సీ. మదనప్రతాపాగ్నిమంటలు వోలె, లేమావులఁ జిగురుజొంపములు వొలిచె
వసమాయుధునకీర్తి రూపఁగుకై వడి, మల్లికాకుంజములను పెంగ్గలు దనర్చె

స్మరగజార్ణ చామరములై పున్నాగములఁ, బ్రసూనగుచ్ఛములు ఘటిల్లె
జలజాస్త్రుల కేతువులు నాఁగ సంపెంగ, గమి మరుద్గతి పరాగములు చెరిఁచెఁ
గుసుమబాణాసన మహారాఘుమ్యమాణ, కామాళికంఠ పలుమాదక్కుల దెలుంగు
దాల్చె నామని యన మహాధ్వని జెలఁగ్చెఁ, గీరకలకంఠ షట్పదభృంగకులంబు. 92

సీ. అంగజాయుత్తాంతరంగ జాయా కాంతి, నూఁగ వాయవ్య కింశుకలతికలు
జరమతింగ జపరిస్ఫుర దుపహ్వరగిరి, స్త్రైణ సంచార నిర్భరతికములు
స్మరజమిాకస్విన్న వరసవాహోత్పన్న, ధారిగర్భాంధ శ్వరాయతికములు
పథికమర్దన మహారథిక మన్మథసహా, యోగమీర విహార చారుతికములు
హారిగతి సంచరించెఁ గాకేరకాప్ర, తీరసారస కమల కల్హారకుముద
సార సౌరభ్య సంభార భారవహన, మారపరిచార మధుమాస మారుతములు. 93

వ. అప్పుడు వనాభిరామంబులు, వర్ధితయామంబులు, వాచాలసుకపిక స్తోమంబులు, వలమానభృంగంబులు, వాహ్యాళివిహారద వంగంబులు, వర్ధిష్ణు మలయపవమానంబులు, వర్జితజాతి ప్రసూనాలంబులు, వాసితకీలాంధంబులు, వల్గత్పరాగ ధూసరంబులు నైన యహస్సరంబులయందు. 94

క. దివములు రేలను నధికో, త్సవమున నవైష్ణవావతంసము వికస
న్నవమాలికాది సుమములు, నవమాలిక లిందిరాధి నాథున కొసఁగున్. 95

గీ. పాటలాదిసుగంధ పుష్పప్రకరము, లామని సృజించె శ్రీరంగధామమునను
హేమపుష్పంబు లలరింపు సేవటంచు, వచ్చెరో యన వేసవి వచ్చె నంత. 96

గ్రీష్మర్తు వర్ణనము.

సీ. చండభానుఁడు కర్కసము చేసి మున్నుదా, మహి కిచ్ఛవప్పులు మనలఁ గొనిరొ
వారిపూర్ణము లైన వసుధారకలశముల్, శివలింగమూర్తుల శిరము లెక్క
నృపమందిరములఁ బానీయకుంభంబులు, చెప నట్టిఁ గట్టుక బ్రేలఁ దోడఁగ
భువి చెల్లజనులదప్పులు మాన్పఁగ్రంబుఁ, దాఁ దప్పి గొని నీళ్ళు ద్రావఁ జొచ్చె
హారుఁడు కైలాసవసుధరశృంగాగ్రవసతి, విడిచి వటమూలతలమున విశ్రమించె
వతరనిజదీర్ఘతా తనూకృత నిశాప్ర, చారము లగునట్టి గ్రీష్మ వాసరములందు. 97

మ. నవధూళీప్రవితా వధూవనిత నానావిక్రమై ఛామత్రై
ధినధూతాతతవారిపూర మగునబ్బుల్ వేసవి న్వ్యాపవీ
యువధూ సౌధ శిఖావళావళుల నాట్యంబాడఁ జేయున్ దివిజ
దవధూమధ్వజ దహ్యమాన గహనోద్యధ్భీమ ధూమ చ్ఛటల్. 98

ఉ. వేసఁగి పెట్టఁ గ్రాఁగి పృథివీతల మంతయు వేఁడిమి గలం
గై కనులేనఁ బ్రాణినివహంబులు లాఘలు వోలెఁ బ్రేలఁగా
నాపమయుంబునన్ శరణమై యొకకొండఁగఁ బ్రోచె ధాత్రిపై
వాసవపాలికించి దవశాబ్జముఖీ కుచసంధి శైత్యముల్. 99

వ. తత్కాలంబున. 100

క. శ్రీరంగవిభుని సేవకు, సౌరాంగన లవనిఁ బన్యాపకు లైరో నా
మారాంగబలము లై తగు, వారాంగన లుండ్రు రంగవసతి నసంఖ్యల్. 101

దేవదేవి యనువారాంగన వృత్తాంతము.

సీ. వలరాజు శృంగారవనములోఁ గ్రొమ్మావి, కందర్పు మాతులమందు క్రోవి
చిత్తజన్మునిఁ డు విటశ్రేణి కిచ్చిన యీవి, మదనసామ్రాజ్య సంపదలదీవి
కమలాతనూజ రాగరసంబువదబావి, జలజాస్త్రి టెక్కెంపు సన్న కావి
పుష్పకేతనువల పులయేటివదువీవి, శంబరారాతియార్జవపు కీవి
దాని సౌందర్యమున కీవిధాతసృష్టి, సరి సమం బీడు జోడన్న సరులు గలర
వచ్చువిల్కానితో నల్గి వచ్చి రంగ, ధామపతి నున్న రతిదేవి దేవదేవి. 102

గీ. అగుచు హిమశైల సేతు మధ్యమునఁ గల్గు, ధాత్రిజను లెల్ల వినుతింపఁ బాత్రమయ్యె
విటమృగాఖేట పర్యటద్విషమబాణ, మత్తమాయాకురంగి యమ్మోహనాంగి.

గీ. అతరుణియక్క బహునృత్యగీతవాద్య, కళలపెన్నిక్క వలరాజు కంచుఢక్క
ధరణిఁ బ్రతిదాని సౌందర్యమునకు, మహితశృంగారరసవేణి మధురవాణి. 104

గీ. అక్కి వయ్యక్కయును జెలియలును వృత్తి, గీతవాద్యనిరూఢిఁ బ్రఖ్యాతి మైన
మేళ మొనరించుకొని ప్రౌఢి మెళసి చోళ, విభుని నిచులాధిపతిఁ గాంచు వేడ్కవరిగి,

గీ. కాంచి రయ్యింతులంభోధి కాంచిరమణి, కొప్పుమాణిక్య మనఁ బోల్కి కొప్పుదాని
దంభదైతేయ కుంభిమర్దనక పర్ద, మండలీఖండ విధుసుధామధుర మధుర. 106

సీ. వేదశాస్త్ర పురాణ విహితనానా కళా, శ్రేణి పారాయణ శ్రోణి నరము
ప్రథనదుర్జయ రిపున్మథ నవిక్రుతశౌర్య, సావ్య సామవ్య రాజన్య వరము
వాణిజ్యకృషిపశుత్రాణనిర్మలధర్మ, జీవికాధనికోరుఘావిసరము
జన్మప్రభృత్యగ్రజన్మశుశ్రూషాతి, విపులవిజ్ఞానశూద్రప్రకరము
నిరతసేవాగతాష్టదిగ్ధరణిపాల, తతనివాసార్థధర్మనిర్మితవదీన
జీవమణిసౌధయూథకోభావిరాజ, మానశాఖానగర మప్పురానగరము. 107

గీ. అట్టిమధురానగరముఁ దొయ్యలులు చేరి, పెనుఁ బ్రవేశం బొనర్చి యుపేక్ష్యవాటి
గోత్రశాలల విడిదిగాఁ గొని వసించి, రంత నరుదెంచెఁ దుమ బళ్ళిమాద్రిఁ దలఁచె.

ఉ. రాగము నిండె జంతిఁ దిమిరంబులు పర్వె సవంతరంబు తా
రాగణ ముల్లసిల్లె నుడురాజోదయా దరువాతఁ జంద్రికా
భోగము పొఁగెఁ బిమ్మట బుధుప్రలుదీతోఁ జకోరపఙ్క్తికి
జాగరణం బొనర్చెఁ బటుసాంద్రమధూళికలై కుముద్వతుల్. 109

క. ఈవిధమున నయ్యాత్రను, శ్రీవైభవ మొప్ప మిగుల దృష్టించుదు వి
ద్రావకత శయ్యకుంజను, దైవడి కేరాలా గ్రుంతుగట్టున కరిగెన్. 110

ఉ. అవేంటలఁ దూర్పు తెల్ల నగునంతనె కుక్కుటము కోఁచెఁ దారకల్
చాయలఁ జీలగించ లయి జాతోఁ బదగుంధగోటి కొక్కురో
కో యని మ్రోసె వైద్దమువనీ స్ఫురితియై శశి తోఁచె పంజకెం
పాయితమయ్యెఁ బ్రాచిమదయాచల మెక్కెఁ బయోజబంధుఁడున్. 111

వ. అంతట మున్ను మేల్కాంచి సముచితకృత్యంబులు దీర్చి. 112

సీ. ముఖముజ్జన మొనర్చి నఖరేఖ రేఖగాఁ, గమ్మకస్తూరినామమ్ము దీర్చి
నునుపుగాఁ దల దువ్వి వనలదండలు దాల్చి, పాలు పైఁగోరకొప్పులు ఘటించి
సొమ్ములు నెమ్మిన నెమ్మిగా విడి వింతయుం, రంబుగాఁ దావిగంధ మలఁది
పావడరంగు పైపైవన్నియుల గుల్కువల్, పెంపు మడుఁగువల్వలు ధరించి
కప్పురపుఁదావి చిలుకుబాగాలొసంగి, యుపపక్తైలు తెలవాకునుపు లొసఁగ
వందియులు మ్రోయ వాస్తాని కరుగుదెంచి, రింతు లంకంతు పట్టంపుదంతు లవఁగ.

క. భూరమణుఁడు కొలు విచ్చి హా, జారమ్మున నుందునట్టిసమయము మెఱఁగి యొ
య్యారంబున నభినవశ్యం, గారంబులు మెఱయఁ జని ప్రగల్భత మీఱన్. 114

దేవదేవి మధురవాణీసహితయయి రాజసభ కేగుట.

మ. విధుబింబాస్యలు గాంచి రున్నతతలద్వీచీసముద్యద్విలా
సధురాంచల్లవరోజ్జ్వలపారమదిరాసర్వర్ధరిక్షీరనీ
రధునీలానువిరత్న రత్నరశనారాజత్కటిస్ఫారవి
శ్వధురారత్నణదక్షిణభుజవ్యాశేంద్రుఁ బోశేంద్రునిన్. 115

వ. కనిననంతనను యువికస్వర పికస్వరమాధురీరమాధురీణ విరాఘూట చాటువాగ్వైఖ
రీసుధాసారంబునం దత్సభాగారంబునదై వారఁగైవారంబు గావించి తదీయనిర్దే
శంబునను చిత్రప్రదేశంబున నాసీనలై. 116

ఉ. పవనవిధూతసైకొని భుజంబున నొండొక కాయమున్ నిజాం
కపదలి నొక్క కాయముఁ దగం బొసఁగించిన రెంటిసందున
గువలయపత్ర నేత్ర కుచసంభ్రమ మొల్చు ధృతోత్తరీయమై
గవిసెనతోడి కాయగ మకంబునఁ దత్స్వధృతోజ్జ్వలాకృతిన్. 117

సీ. శ్రవణసంపుమదంబు సంధించి మునివ్రేల, మృదురీతిఁ జైతిఁగ మెఱుఁగు సేయుఁ
శ్రుతులు విజ్ఞోద్దైవస్తో ద్రంతి బిగవుగాఁ, బీడించి గిటగిట బిరుద ద్రిప్పు
గోట నానంబుగాఁ బాటలోపలఁ జేర్చి, చిట్రివేలఁ దాళసంఘటన వదుపుఁ
బరఁగించు నప్పటప్పటికిని గద్దపై, గొంటసంబైన ప్రేఁగంటిమూపు
బొసఁగ నిజహస్తములను నింపొలయఁ జిత్రి, భంగి వినుపించు గీతప్రబంధతతులు
చేతనాచేతనములు సంప్రీతిఁ గరఁగఁ, జంచలేక్షణ వీణెవాయించునపుడు, 118

క. ఏణాయతలోచన స, త్ప్రాణాయితచిత్రగాత్రపాంచాలికరై.
వాణియు యీరూపోయన, వీణియు వాయించె నొగిఁ బ్రవీణత మెఱయన్, 119

వ. అంత నమ్మహీకాంతుం డెంతయు సంతసిల్లి యయ్యింతుల కడుఁగరలొసంగి విదు
దుల కనిపిన జేవదేవింజూపి మధురవాణి మహీజాని కిట్లనియె. 120

ఉ. బాలిక రంగశాయిగుడిపాత్ర నృపాలవరేణ్య నీవుమా
పాలికి రంగశాయివి కృపామతి నాపతి యిమ్మహాపువం
గేలికి నాట కన్న నృపకేసరి యట్లెరెుసంగ భూమిభృ
న్మాళికిఁ గేలు మోడ్చి చని మాపటికొల్వవ నావిలాసినుల్. 121

వ. నర్తనపన్నాహంబునఁ దదనుకూలం బైనవేషంబులతోఁ జనుదెంచి నృపాలునిం
గాంచి నిజోచితస్థానంబున నిలిచిన. 122

చ. అరుదుగ వాద్య విద్య నిరుదందినవాయిదకారులత్తఱిం
గరములు రెండు నొక్కపరిగా మురజంబులు మట్టి దిమ్మప
న్మోరయఁగఁ జేసి కాంస్యరవము ల్చెలఁగ న్నయతావధానులై
పరి వినిపించి రుత్తగతి జంపెధ్రువాద్యటముఖ్య తాళముల్. 123

వ. అంత.

క. రంజిత పదమంజీరక, శింజితము చెలంగ రంగసీమ నిలిచి పు
ష్పాంజలియు వసుమతీపతి, కంజలియు నొసర్చి యభినయ లభినుతి సేయన్. 125

క. లోలసమీరకిశోరక, లాలసవిస్ఫూర్తి క్రియాచలాచల గీప
జ్వాలిక పోలిక నిలిచెన్, బాలిక నృత్యాదిఁ దత్సభాగారమునన్. 126

వ. ఇట్లు నిలిచి. 127

మహాస్రగ్ధర. కవటింపక మున్మురం బైకవణి
మలహారుల్ ధాకితాడంబరమ్మా
ర్తి విజృంభింపంగ రంగోర్వీని విరుసు
పచారించి యబ్బాటు గాయల్
మావుదవ్వా పాత్రరాయా యాహాహా, ఋర్ ఋర్ యనుచుం బెల్లెల్వంపన్
రవలి నృత్తింపెం గాంధర్వరవము, రజముఖారావ భావానువృత్తిన్. 128

సీ. నాగస్వరంబు గానము భుజంగియుం బోలె, గీత సంగమున సంగీకరించి
మాస్తవిన్యాస ప్రకాస్త విభ్రమముల నయా, మొంపు వర్ధాభినయముం జూపి
వివిధ వీక్షణ విలాస విచిత్రవటవలం, బాటించి భావంబు జేటపఱచి
చరణమాధుర ఝణం ఝణని నాదంబులం, దాళమానము దీపితంబు చేసి
లాస్య మొనరించె నక్కడ లాస్యయువుడు, కోపు కోపున దొరలెల్ల కోవు లొసఁగ
నాయకుఁడు మెచ్చి ఋళి బాపురే యటంచుఁ, గట్నములు పైఁడికోరబాగాలు వంప.

వ. అంత. 130

సీ. సర్వహస్తం బర్ధచంద్రాభినయముతోఁ, గావంటి కటికటిఁ గదియఁ జేర్చి
కొనగోళ్ళ నదుటఁ గ్రమ్మినలేఁ జెమట మాటి, మాటికిఁ దిగిచి పోవిడచికొనుచుఁ
జముకట్టు విప్పఁ జుట్టును ఘనస్తనకాంతి, దల్లించి యురముపై జెల్లి విరియఁ
గోపఘూర్ణిత మైన కొదము నాగము వోలె, వలఁత నిట్టూర్పు లందంద నిగుడ
వలపవర్తితంబు లైన కటాక్షవీక్ష,ణాంచలంబులు యువధైర్య కంచుకములు
చించి చీకాకు పఱిచి విషంచుఁ జేసె, రామ నర్తనకేళి విరామవేళ. 131

మ. అపు డావేళ వసుంధరాధిపతి నానావర్ణ్య భూషాంబరా
దివదార్ధ ప్రకరంబు త్యాగమహిగా దీనారము ల్వేయు నా
టపదాయుల్ గృపచేసి పంపినఁ బ్రవాహృష్టస్వాంత లై కాంత లా
నృపతిం గేలు మొగిడ్చి వీడుకొని నిర్విఘ్న ప్రయాణంబునన్. 132

గీ. నిజపురము చేర వచ్చి తన్ని కటభూమి, విపులతర మైన రొమ్ము వటవిటపిసీద
నెందవడి కాంత మనువాక నుండి రచట, నదటఁ దమలోన ముచ్చట లాడుకొనుచు.

వ. తరణికులీన లీనవను ధామురనంద వజీవమానతో
దరణ రణప్రచారణమురధామపుః పరిపూరణోదితా

పరిమితపుణ్యా పుణ్యాజనభంజన భంజన బద్ధకంకణా
స్ఫురితభుజాగ్ర జాగ్రదనబోధ సుఖామృత సింధు బాంధవా. 134

క. దివిజ కిరీటి తపదప, ల్లవ సేవానిరత భరత లక్ష్మణ శత్రు
ఘ్న విభీషణ రవినందన, పవన జయువరాణ్ముఖాప్త పరివారజనా 135

మాలినీవృత్తము.

దశరథకులదీపా • తథ్యపథ్యానులాపా
విశదగుణ కలాపా • వేదవేద్యస్వరూపా
అశరణగణగోపా • హవ్య వాహ ప్రతాపా
సశరశరధిచాపా • సాగర్వోత్పన్న కోపా.

గద్య.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర శ్రీరామచంద్ర
కరుణాతరంగిత వైభవ సారంగునృసింహ మంత్రిపుంగవతనూభవ
పరిచితభగవద్భాగవతకైంకర్య విధాన తిమ్మయాభిధాన
ప్రణీతంబైన వైజయంతీవిలాసం
బను మహాప్రబంధంబు నందుఁ
బ్రథమాశ్వాసము.

వైజయంతీ విలాసము

అను

విప్రనారాయణ చరిత్రము

ద్వి తీ యా శ్వా స ము.

క. శ్రీమదయోధ్యాపురవీ, ధీమానవవిగ్రహప్రతీతాశ్రితలో
కామితఫలదాయక భో, శ్రామణధరణీదుహితేంద్ర రఘుకుల చంద్రా ! 1

వ. అవధరింపు మంతఁ బ్రొద్దు దక్క నగుటయు మేళంబు సాగంబనిచి యారామ
లారామలక్ష్మీప్రియాళు లగు ప్రియాళులు ననంధ్య సౌగంధ్యవాసిత సమీరణంబు
లగుసమీరణంబులు ననవరతమధుప్రతతిరక్తిరతకేళీసారంగంబు లగుసారంగంబులును
నవనీతలసురసాలంబు లగురసాలంబులును నతిపృథులఫలాపహసితవనితాళికుచంబు
లగు లికుచంబులును నమృతమయూఖశేఖరస్వీకృత మాలంబు లగుతమాలంబులును
సార్యాకరోద్ధార్యమాణ నవమాలికలగు నవమాలికలును నంగనాజన కర్ణపూరంబులగు
కర్ణపూరంబులును సాత్మీయకుసుమ మాలికావికా సోపమాన మేరువులును నభినవ
ప్రసూన దామవ్యామోహిత యువకులంబులగు వకులంబులును సాదిరైన మేదినీరు
హంబుల భానుమంతుని కిరణంబులకుఁ బ్రవేశంబు లేక త్రైలోక్య చైత్రయాత్రాస
మారంభ విజృంభమాణసౌ నాడంబర శంబరారిసు హృద్యానంబగు నుద్యానంబు
నవలోకించుచుఁ జనిచని. 2

సీ. అనిమిషాధీశునందనవనంబునుఁ బోలె, మందారకల్పద్రుమహిత మగుచు
బాణవైరికుమారుతూణీరమును బోలె, నవపుష్పకాండసనాథ మగుచు
వనజనాభునిసుదర్శనచక్రమును బోలె, దివ్యబృందావనోద్దీప్త మగుచు
గగనగంగాతరంగ ప్రవాహము బోలె, నవిరళామృతఫలోదార మగుచుఁ
బ్రౌఢదివ్యవధూముఖాబ్జమును బోలెఁ, జారుతరకీరమధువాక్ప్రచార మగుచు
నలరు నవ్విప్రనారాయణార్యపుష్ప, వాటి సంకల్పితపటవాసపేటి. 3

వ. కాంచి యందుఁ బ్రవేశించి తన్మధ్యప్రదేశంబున. 4

దేవదేవీమధురవాణులు విప్రనారాయణుం గనుట.

సీ. ప్రతిమాపవనమండిత హైమస్తంభంబు, పెదతెలఁ దూలాడుపిల్లసిగయుఁ
దులసిసెత్తమ్మిపూసలగొప్ప పేరులు విపుల, రంధ్రము లైన బ్రవేలుఁజెవులు
నడుమీధి గలనిల్వునామంబుపట్టెలు, శోభితం బగుతిరుచూర్ణరేఖ
పెన్నాలిశ్రోతాటఁ గీల్కొన్నకౌపీనంబు, వితతంపుగీర్వాణవిశేష్టవులును
గలిగి పద్మాసనస్థుఁ డై కన్ను మోడ్చి, భగవదారాధనైకతత్పరత మన్న
శ్రీమదష్టాక్షరీమంత్ర చింతనాప, రాయణుం డైన విప్రనారాయణుండు. 5

వ. ఇట్లున్న. 6

క. కాంచి యనుస్థానము ముగి, యుంచి యురుగుపట్టివేళ యెదుట నిలిచి యా
చంచలలోచన లతనికిఁ, గించిద్దూరమున నేఁ జే మొగిచి ప్రొక్కుటయున్. 7

క. చందురుఁ గనువరవిందము, చందంబున మోము వంచి సంయమికులచం
ద్రుఁ డనుఁ దారామద్రుమ, బృందమునడు చక్కనపుడు వీక్షం జనుచున్. 8

వ. అప్పు డద్దేవదేవి యగ్రజ కిట్లనియె. 9

ఉ. మ్రొక్కిన నెవ్వరే మునఁడు మోమటు పెట్టుక దక్కఁబోయె నీ
దిక్కును జూడఁడాయె నొకదీవనమాట యు నాడఁ డాయె నీఁ
డెక్కడివైష్ణవుండు మన పేటికి మ్రొక్కితి మమ్మ యక్కడా
నెక్కని వెఱ్ఱిబుద్ధియయి నిద్దుర వోయినవానికాళ్ళకున్. 10

వ. అని యిట్లు నిరాకరించి పలుకున ద్దేవదేవిం గనుంగొని మధురవాణి యిట్లనియె. 11

ఉ. చూచితి నేమి నీవలను చూడక యుండిన నేమి పూజ్యులన్
జూచిన భక్తి మ్రొక్కుటయె శోభన మీతఁడు బ్రాహ్మణుండు ధా
త్రీచరులందు బ్రాహ్మణుఁడు దేవుఁడు దేవుఁడు నీవు మ్రొక్కినన్
జూచెనొ పల్కెనో యటుల సమ్మితఁడు న్నరసీరుహాననా 12

గీ. బ్రహ్మచర్యము ను జపంబు నధ్యయనంబు, హరిదినోపవాస మచ్యుతాంఘ్రి
చింతనముఁ దదీయసేవానురక్తియు, నందతి జగతి వితతిసొమ్ము సుమ్మ. 13

మ. లలనా యీతఁ డశోకవృక్షము దపాలంబు న్నప్రియాశంబు యా
వలియుం బొన్నయు బోట్లుగు న్నాగద క్రోవిన్ గ

దులఁ బోషింపఁడు దోహదంబునకు నింతుల్ వ్యాస్తు రమ్యాంక ని
ర్మల మింతిం తన వద్ద్యాకే యటని వైరాగ్యంబు భావింపఁగన్. 14

వ. అనిన మందస్మిత సుందర వదనారవిందలై యయ్యిందువదన యగ్రజ లిట్లనిరి. 15

చ. ప్రకట జితేంద్రియుల్ ధరఁ బరాశర కౌశికులంతవారు స్త్రీ
లకు వశు లంతకంటె మిగులం దృఢమై మగతన్ బిగ్గఁ గ
ట్టుకొనఁగ నేరఁడెంత శుకుఁడో హనుమంతుఁడో భీష్ముఁడో సనా
యకుఁడో తలంచుకో పరిసీలా యకలోకన సమ్మదంబులన్. 16

క. తలఁపన్ లింతి తారస, మైనందాఁకా నె నూపదాచారి యటం
చే బల్కినదాఁకా నను, బానిజన విదంబనములు మన మెఱుఁగని చే. 17

క. ఇటువంటయ్యలె కాఁరా, చిటుకు మనక యుండ పండితులకట్టి వేశ్యా
ఘటచేటీ విటులై యి, క్కటకంబుఁ దిరుగువారు కంజదళాక్షీ. 18

గీ. కదిసి చూడ ఘోటక బ్రహ్మచర్యంబు, పింగళాజపంబు పిల్లిశీల
మజగరోపవాస మలబకధ్యానంబు, నక్కవినయ మిట్టివయము తెల్ల. 19

సీ. ముగ్ధేందువదనల ముఖవిలాసములకుఁ, జిగురుఁబోఁడుల గాఢాశ్లేషములకు
మహిళాజనంబుల మధుర భాషణలకు, వనితల విన్యాస వాసనలకుఁ
గలకంఠకంఠుల కలికి చూపులకును, శాటలగంధులల పాటకును
మత్తేభయానల మందహాసములకు, మగువలవారెల్ల ముసుపులకును
వంగనల పాదహస్త విన్యాసములకు, వెంటఁ బడువెర్రి మానవవృత్తతతులు
విషయసౌఖ్య స్వరూప వివేకులైన, నరుఁడు వశుఁ డొకటే యేమి యచ్చెరువు జగతి.

క. కిలికించితరసపూరముఁ, జిలికించి కటాక్షవీక్షచే నలినాక్షుల్
తిలకించి చూచినప్పుడు, పులకించక నరులదేహములు లోహములే. 21

శా. శ్రీరంగేశునకున్ సదా యతఁడు పూచేరుల్ సమర్పించు టా
హారార్థం బగుఁ గాని పూని సహజం బౌ దేవతాభక్తిగా
దారామంబునఁ గూలి కవ్వ రిటు సేయం బల్కిరో యీ యప
స్మారభ్రాంతిమదాత్మ శీల మనుచు స్పష్టాగ్రవచో వైభవిన్. 22

వ. అనినఁ జెలియలికి నక్క యిట్లనిరి. 23

శా. నీరేజాయత నేత్ర నిందితము గానీ వాడిన నీచ్చ దుటి
వ్యారంగంబున మన్నలారద యసత్యం బాడఁగా నేర్చునే

స్మరభ్రాంతిమదంబు లే దితని కెంతం ధాత్రిఁ గాఁగా నవ
స్మరభ్రాంతిమదాత్ముఁ డంచుఁ బలికెన్ వ్యత్యస్తవాగ్వైభవా. 34

వ. నావుడు నద్దేవదేవి కనుంగొని. 25

గీ. విజితేంద్రియుండు నిష్కాపరుం డంచు, నప్పు పారిపారిఁ జెప్పె దీవు
దీనిఁ బ్రతిన చెడిపి విటుఁ జేసి తెచ్చితిఁ, గలదె పందె మనినఁ గాంత పలికె. 26

క. నీవే కా విప్రవరిలో, సేవేళ్యాప్రతి యైన నీతని విటునిం
గావింపఁ జాల నేనియు, నా వేశ్యకు నీళ్ళు కట్టియుల్లు నే మోతున్. 27

వ. అనిన దేవదేవి యిట్లనియె. 28

గీ. అప్పు నీకు నేఁ గట్టియలును నీళ్ళు నెంత మోఁదినఁ గాని నా కెగ్గు లేదు
నిన్నుఁ బనిగొనఁగా నాకు నీతి కాదు, వేయు పన్నిద మొకటి గావింపు మనిన. 29

క. నీ వీపన్నవు విటునిం, గావించిన అంకెతినపుగదన విడిచెదన్
గావింప లేక యుండిన, నీవు న్విడిచెదవె యనిన నెలఁతుక యొప్పెన్. 30

క. తరుణీమణు లిరువురు నీ, కరణిం బన్నిదము నడిపి క్రమ్మఱ లీలా
పరిణింబునకుం జేరిరి, తరణియుఁ బశ్చిమపయోధిదరికి జేరెన్. 31

సూర్యాస్తమయవర్ణనము.

క. పెరిగిన చీఁకటి తమఁ గవి, నరిగి యరిగి వరుణునగరు చొచ్చిన దానిన్
బోరిఁగొన వెంబడిఁ దానును, నరిగినక్రియ నిముఁడు గ్రుంకె నపరాంబుధిలోన్.

గీ. ధాత్రి దినరాజు విడిచి పాతాళమునకుఁ, జనుచు వేలంబు వెలుఁగ జేసిన వెలుంగు
చాయ నెఱసంజ యొప్పెఁ దదీయఘూమ, పటలమును బోలెఁ జిమ్మచీఁకటులు మించె.

గీ. అంబరారణ్యమునఁ బ్రవృద్ధంబులైన, ఘోరతిమిరతమాలభూమీరుహముల
దట్టముగ నల్లుకొని పూచినట్టి మొల్ల, విరులు నాఁ బోల్చెఁ దార లయ్యిరులయందు.

గీ. వెత్తి చెంగటఁ గోలవింత్రిబద్ధకు మల్లె, తీవె వారిఁ జేసి భావభవుఁడు
పలుదుపువ్వుబోండ్ల పెఱ్ఱ్రోటుల స్మృత్త, విసలతూపు లేసి మరులు గొలిపె. 35

వ. అసమయంబున. 36

చ. పరువడి జారకామినులపల్కులు జారులకుం దదీయవా
క్స్ఫురణలు జారకాంతలకు సమ్మతి గాఁ గనిపింపుచుం బోరిం

జారి సుధారసమ్ము రాగరసపోషణమై చెస విందు వందునన్
దిరుగుదు రాచకోపులగతిం బురవీధుల శంఖ్రకేళికల్. 37

ఉ. పట్టని శానికేళ నములం గోష్ఠతలంబులు తత్కటీవపుం
దట్టులు పొడుగోదలు నదీపదనంబులు నిష్కుటంబులన్
గట్టిపటీరమున్ లపులగాడిమళంగులు గుర్లపంచలు
పట్టనియిండ్లు జారరతి కార్యసమాదరులైరి సిద్ధికిన్. 38

వ. తత్ప్రదేశములందు. 39

మ. అనుగంధాంగవిలేపనం బవభుపంతారకం బతాంబూలము
ప్రసవాలంకరణం బనుత్రమణితారావం బశయ్యాతలు
బసుఖప్యాప వబంధనైపుణ మసంప్రాప్తాంగసంస్పర్శనం
బసిధారాటమునైవజారరతికృత్యం బుత్రతీ వ్యర్థరలేకా. 40

మ. తపునై యేలినవారినిత్యగృహకృత్యం బంతయుం దీర్చితేఁ
పవతో నిండ్లకు వచ్చువప్పటికిఁ జేకోకఁ జక్కవౌ రెండుమూఁ
డువిధేలంకులు పోకలుంగొని విడేటుక్కోర పైఁ దక్కటి
భవనప్రాంగణసీమఁ ద్రిమ్మరుదు రంభఃకుంభ చేటీవిటుల్. 41

క. అతఁడేఁ బ్రహ్లాదసమ, స్వీతంబైకుశలయింబు విలసిల్లెవవ
ద్యోతసటాపటలుండై, శీతాంశుఁడు పాడిచె నారసింహాంఁడు పోలెన్, 42

గీ. దితిజరక్తారుణప్పసింహదివ్యమూర్తిఁ, బోలి యుప్పారెఁ బొడుపుఁగెంపున విధుండు
తద్వికాలాంకితలదైత్యతనువు వోలె, లాంఛనం బొప్పె నమ్మండలంబునందు. 43

వ. అనిమిషమండలీవిరచితాభ్రధునీసలిలాభిషేచనం
బున విమలాంగుఁడౌ నృహరిపోల్కి సుధాకిరణుం డనంతరం
బుఁ జెలువొందెఁ దత్సలిలపూరము రోదసిఁ దిక్కటిల్లెనో
యన బలితంపువెన్నెల లజాండవిభాగము నిండె నత్తఱిన్, 44

సీ. చెలువ కట్టఁజీర కొంగుల గొంతిఁ గట్టి, యూపగము పైవల్లెవాటుగ వదుర్చి
పనిఁ బూని లేక సిద్ధికనర్బ్యుల నంటం, గమ్మతావుల కదంబమ్ము నలఁది
లీలగా నూరుదోర్మూల భాగమ్ములు, వాసించు గోవజవ్వాదిఁ దుడిచి
తమరాక ప్రియుల కెంతేయు జోల వినరా, విసాళించు కిజ్జుపాగాలు పెట్టి
చుట్టుపువ్వులసిగలు బోకస్తూరిల్లు, పందితారొయిలును కెంపగందములును
గలిగి పవయున్కి లనుకోఁడె కాంద్రఁ గూడి, విటులు విహరింతు రప్పటి వేశ్యవాటి,

వ. మఱియును.

సీ. అలకము ల్గ్రాటి యొాదలపాగ చుట్టి, పై వడ్డకట్టు రుమాలుగడ్డ కట్టి
చెవులకమ్మలకట్లఁ జవుకట్లు చేలిసీలాల, పోఁగులజోడ్కు గీలుకొల్పి
యూరవట్టు కొడిగి మైవడ్డంబు బిగటంబు, వలిపెపుప్పటి వల్లెవాటు వేసి
నిటలభాగమునందు నిడుపోఁగ తీరుగా, మల్లెపూమొగ్గ నామంబు దీర్చి
ద్రవిడపరిచారకులు వోలెఁ దరుణజేక్క, లదపములు పూని రాఁ గొంద ఱన్వేలంది
వెన్నెలం నాగజపుబేఁకవన్నె లలరఁ, గంతు గురుపల్లకీసేవ గాంతు రందు. 47

ఉ. కొందఱు పద్మరాగజగతీకోమలపై కతవేది కావలిన్
గొందఱు చంద్రకాంతమణికుట్టిమ కేళిగృహాంగణంబులన్
గొందఱు మందిరోపవన కల్పితపాలిత వృక్షవాటికా
ళిందముల స్మరోత్సవసుఖ లీలలఁ దేలిరి వారలత్తఱిన్. 48

ఉ. తూరుపు తెల్లవారె శశితో యథిపాశకుఁ జేర వెన్నెల
ల్తారలతోన జాఱెఁ గుముదంబులు నిద్రలఁ గూరె జక్కవల్
గేరెఁ బ్రభాత వాయువునకి స్వని దీపిక దిగంతరంబులం
దారెఁ జకోరసంఘము లుదారతి మీఱెను సాంధ్యరాగముల్. 49

వ. అంత.

సూర్యోదయవర్ణనము.

మహాస్రగ్ధర. ఉదయక్షోణీధరాధిత్యకవ్యాపి, తపితతభుగ్నోద్యద యూథాగ్రహోద్య
త్కదనవిష్టాభవ దత్తార్ఘ్య జలకలిత, పంఘాత పాతత్కత్రా
జ్మదవప్మందేవా దేహక్షరదురు, మసుత క్త ప్రభామండలీకం
దుదయించెన్ భాస్కరుం డత్యుపరి, దృఢసముద్యోత శోభాస్కరుండై 51

వ. అప్పుడు. 52

గీ. విప్రనారాయణార్యుని విటునిఁ జేసి, తెత్తు నని పంతమాడిన దేవదేవి
కనక మణిభూషణ సుగంధ గంధమాల్య, సుపటశృంగార మొనరించి కపటలీల. 53

దేవదేవి విప్రనారాయణునికడ కేగుట.

సీ. నడిముక్కుమీఁద సన్నపు వాఖినామంబు, నడుము మంజిడి కావి నిడుదరేఖ
యులతిపీనుల విచ్చుటాకుల దద్దులు, సిగవేసి ముడిచిన దిన్నితలుముఁ

జనకరోయి నిజేయఁ గట్టిన చుట్టుపర్యోడ, క్రొత్తగోమిన దంత కోరకముల
త్రికముపై జెఁగఁగట్టు దిగఁగట్టుదువ్వల్వ, కేలపైఁ జేరాదు వ్రేలఁగవ్వ
కంఠపార్శ్వంబున ఘగంబు గానిపించు, తులసి తామరపూసల వలుదసరులు
పూని నిక్కంపు దాసరిపానివోలె, విప్రనారాయణా రామవీధిఁ జొచ్చి 54

వ. అదియు మధ్యప్రదేశంబునందు. 55

క. అమ్మగువ గనుంగొనిరొయిక్, నుమ్మనుగఁ బట్టె నామములం జేసె నెల్లం
గ్రమ్మిరొన మట్టిఁ బెట్టిన, గుమ్మడికాయయును బోలెఁ గూర్చున్నతితీక, 56

గీ. విప్రనారాయణుని మంజ్యవిరచనాభ్య
సనపరాయణుఁ జూచి యార్చుటనె పురమి
నుదురు పోఁకఁగ త్రెంక్కి యయ్యేదుట మోద్పుఁ
గేలతో నున్న పెద దాసురాలిఁ జూచి. 57

క. ఎయ్యది కుల మెయ్యది పెల, వెయ్యది నీనామధేయ మిక్కోటికి రా
పెయ్యది ప్రస్తుత మనినం, దొయ్యలి యాబ్రహ్మచారితో నిట్లనియెన్. 58

చ. అకలుష మైనతావకవచః ప్రకరముధామిక కంక లేక హీ
నకులల కెట్టు రాఁ దగు మనంబున నుందఁగఁ దట్టి దేమ కూ
ద్రకులమువాన నందును విరంతను గా నొకరేట దాసిఁగా
నొకముగనాలిఁ గాను దగు లొందెద లేదు కిఁజంతమానిసిన్. 59

సీ. ధర వర్ణముల కెల్ల గురువు బ్రాహ్మణుఁడని, యఖిలశ్రుతులుఁ బల్కు నదియుఁ గాదు
బ్రహ్మనిర్మిత మైనపరమధర్మము, శూద్రజాతికి బ్రాహ్మణచరణసేవ
యట్టిబ్రాహ్మణులందు హరిభక్తులు, త్రిలోకపావను లాహరిభక్తులందు
వైష్ణవు ల్ఘనుల శ్రీవైష్ణవజనులందు, విజితేంద్రియుండు శ్రీవిష్ణుమూర్తి
యిన్నిగుణములు గణుతింప నిపుడు స్వామి, వెదకఁ గలవని మీ తిరువడిఁగ కొల్వ
యింప వచ్చితి నను గటాక్షింపు స్వామి, నాథ యెవ్వరు లేనియనాథ ననిన. 60

గీ. తల్లి దండ్రి యన్న దమ్ము లెవ్వరు లేక, యింటి మింటనుండి యట్టిపడితె
యింత యింత కాల మెందుండితివి విరక్తి, కిని నిమిత్త మేమి గవితె చెప్పుమ. 61

వ. వాడును నయ్యతివ యిట్లనియె. 62

శా. స్వామీ యేమని విన్నవింతు నతికష్టం బైననాజన్మ మీ
భూమి న్నేఁ బడినట్టినాట్లు శుభకంబుల్ సూకరంబుల్ నహా

గా మున్ సద్గతి లేదు మీ రనఁగ సాష్టాంగనాథుండు దో
ర్జో మీ ముందఱఁ జెప్పినన్ దొలఁగు మద్దోషంబు నిశ్శేషమై. 63

వ. ఆకర్ణింపుము. 64

సీ. వెలయు శ్రీపీఠము నిర్మలధర్మమహిమచే, ధాత్రి పత్న్యంతిక క్షేత్ర మనఁగఁ
ప్రవహించె నెందు వేదవతి పేరిట, బ్రహ్మదేవునింతి సరస్వతీస్రవంతి
కావించె నెచట విష్ణుమఖీమహితుఁడై, హారిగుణించి విరించి యధ్వరంబుఁ
జని చూచె నెచ్చోట వరవాగ్ని హుతి, సహోహుతిహవిస్సార మహోదయుండు
కటకమాత్రంబె యది వికంకటజలగ్ర, హాగ్రహాణవిగ్రహోయ త్తహస్తివరద
చిరదయావాల మోక్షలక్ష్మీవిశాల, కటితటీనాభ్న కళ్యాణకాంచి కాంచి. 65

వ. అందు. 66

సీ. కలహంస కర్పూరకలిక పద్మావతి, మందారవల్లరి మధురవాణి
సౌందర్యలహరి పుష్పసుగంధి చిత్రాంగి, కాంచనమాలిక కనకరేఖ
రాజమోహిని కుమారసరస్వతి సుశీల, జనవాభిరామ మన్మథకళారి
మంజుభాషిణి భానుమతి రమాతిలకంబు, కామమంజరి చంద్రకళ యనంగ
భూమిసలిలాగ్ని పవనార్కసోమకామ, విధిసుధారసమునితటిద్విబుధమర్త్య
జనిత మగువచ్చరసలంబునను జనించి, వారసతు లుండ్రు సారశృంగారవతులు. 67

గీ. అందు నొకవారపతిపుత్రినై జనించి, వృద్ధిఁ బొందితి దేవదేవి యను పేర
నభ్యసించితి బాల్యంబునందు నృత్య, వాద్యసంగీతసాహిత్యవిద్య లెల్ల. 68

మ. ఎలమిన్ శైశవయౌవనాంతరవయోహేలావిలాసంబు నై
వలమున్ గన్గొని కోర్కెపుట్టి లిచ్చినకుళోదంచన్మహార్తంబునన్
జెలిమిన్ భూసురవృద్ధబాంధవజనాశీర్వాదపూర్వంబుగాఁ
దలిమం బెక్కఁగఁ జేసెఁ దల్లి నను సద్యశ్శోభమ తల్లిరొ. 69

క. క్రొన్ననవిల్తుఁడు నాకను, సన్నుల న త్రిల్లు సురతసామ్రాజ్యగతిన్
కన్నెచికంబుల వలపుల, మన్నెతికం బెట్టఁగి విటుల మహిఁ జనిగొంటిన్. 70

ఉ. పంకజనాభు హస్తిగిరిభర్త భజింపఁగ వచ్చి నాకు నా
తంకణకోంకణాద్రవిళదేశనృపాలకు లంటుకాండ్రు నై
కంకణముద్రికాళి కయిగానుక లిచ్చి వసింతు రింట నా
యంకణభూమిఁ బల్లకులు వందలముల్ పడిగాపు లుండఁగన్. 71

ఉ. కెల్లన కొండొకళ్ళు తమకే తమకే పిలుమందురు వైపయిన్
గొల్లలు పాడిపైరములు కోకలు రూకలు ముందుముందుగా
వెల్లగ నిచ్చి వచ్చి తలవాకిలిఁ గాయుదు రేతిరిం బగల్
గుల్లవయస్సు ముల్లరపుఁగోడెలు వైరికి రాట్ల మారకుల్. 72

గీ. వైష్ణవోత్తమ మీవంటివారి కెరుకట, యాత్మసంస్తుతి నీతి గాదైన వినుము
పాటిదినములయందు మన్మందిరమున, సంతతంబును గనకవర్షంబు గురియు. 73

గీ. అట్టిగడన విడిచి యావని భిక్షావృత్తి, కేల తిరిగ దంటి వేని వినుము
వలువ వచ్చినఁ గలుగుకులములలో నెల్లఁ, గాకులంబు లంజకాకులంబు. 74

సీ. అర్థప్రమోహనాయత్తంబు చిత్తంబు, బహుమృషాభాషణాఢ్యంబు రసన
యాజన్మపక్వతోహారములు కరములు, ప్రచురహేయాశనభక్ష కుక్షి
సంతతావ్యయప్రచార మాచారంబు, మతికంబు మాయాలమునవు తనువు
సకలవక్త్రోచ్ఛిష్టపదనంబు వదనంబు, విటతతిపతర్కాభివృద్ధి బుద్ధి
యంగజవ్యాధిఁ గడుపుబ్బినట్టి విటుల, యాత్మజలపూరములు తెట్టు వల్లపట్టు
హేయభాజన మెన్నిటు నెన్ని చూడ, వేశ్యజన్మంబు జన్మమే విప్రవర్య! 75

చ. ఎటు గణుతింప రోజనము! లేఁబదికోటులు భూమి దీనిలో
నటు తుహినాచలేంద్రమున కవ్వలి వన్నియు దేవభూమకే
యిటు హిమసేతుమధ్యమున నెందులఁ దాఁ బరికించి చూచినన్
విటులకు పత్యకోచములు వేశ్యకు నీమము లేదొకింతయున్. 76

ఉ. ఒక్కనిఁ బిల్వ నంపి మఱియొక్కని చేతఁ బసిండి పట్టి వే
ఱొక్కనియింటికేఁగుచు మఱొక్కని నావడుచక్కి నొక్కచోఁ
బొక్కిలి దాఁపఁ గూడ భ్రమఁ బొంది విటుల్ దెలియంగ లేరు గా
నెక్కడిసత్య మెందవల నెక్కడి నేమము వారకాంతకున్. 77

గీ. మమత మూఁడవిటులు మాన రింతియె కాక, వెలపాలంతి కెందు వలపు గలదె
లజ్జ గలిగ జేని తజ్జాతివలపును, జాతివలపు నొక్కరీతి దలఁప. 78

ఉ. మేఁతలు మాంసముం జముదు మెత్తనియన్నము గట్టి పెర్వునన్
బూఁతలు గంధముల్ కపురముల్ మృగనాభియుఁ గాక వేశ్యకున్
మేఁతలు పూఁత లన్నవి గణింపఁగ మందులె తారు మందు లై
చేఁతలు కూచిమారములు సేయుదు రింతియ కాక మర్త్యుటుల్. 79

క. సర్వోపకారకరణజన, హృద్యకుభాకారవిభవ మెన్నఁగ నేలా ?
ప్రద్యుమ్నుఁ డైనవాఁడే, ప్రద్యుమ్నుఁడు జగతి వారభామల కెందున్. 80

చ. కలనిలువర్థ మిచ్చినను దామ కులస్థులు కానిహీనులన్
బిలువ మటన్న నేమములు భేషజముల్ వెలయాండ్రు వీల్తురే
కులజాల నైన మున్ను తమకుం బ్రకృతంబుగ నిచ్చునట్టిరో
వెల కధికంబు నొక్కఁడురివీసము కానుక శేతి కిచ్చినన్. 81

క. ఆపల్కు లాలకించిరఁ, దీపాల్కుచుఁ గుదియుఁ గమ్మ దేనియసోనల్
లోపలఁ బరికించన నీ, లోపలసద్భృశములు వారయోషాతతికిన్. 83

గీ. అవల రోవట్టి రెయింతరే రైన నిద్ర, గూఁడుఁ దోసిదు పోకాదు గోలుసుకోఅను
వాఁ డవశ్యంబుఁ బిలిపించు ననుపువిటులఁ, దల్లి యల్లుండ్ర పెదబూది ధనపిశాచి.

సీ. మునుపు జంగాలఁ జేసినభుజంగులఁ గన్నీ, గర్జించి కునుకి మై కలువ వచ్చుఁ
బెట్టోకించుకతీసికి ట్టిన కొట్టుచే, దట్టించు విటునిఁ గందర్పు నైనఁ
బానదక్షిణ ముట్టి జేసిఁ దజ్జామాతఁ, బ్రణుతించు విటశిఖామణి యటంచు
ధనవంతుఁడైన మైత్రినివాఁడు చేరునా, పుత్రిక కొప్పించుఁ బోటివిటులఁ
బయిపిమాలించుఁ దనపిన్నవయసునాఁటి, పదఁ పునుద్దులు దలపెట్టి పాఁతకోలి
నోరు విడివడ్డఁ బచ్చిబూతే ర్లచించు, వివిధమాయామయోపేత వేశ్యమాత. 84

శా. ఏవేశ్యామ్మతి యే ముహూర్తమున మాయిల్ చొచ్చినాఁడో మనో
భావజ్ఞం డయి సర్వము న్నడుపు నాబంగారు కాళ్ళయ్య జే
జే వెయ్యేడుఁలు రాజ్యమేలు మనుచున్ జేమోడ్చు నీరీతి మా
యా వాదంబులచే ధనం బొలుచు వేశ్యామాత జామాతలన్. 85

ఉ. ఈ విట రమ్మ పొమ్మనుటయే గుణుతింతియ కాక మాకు నీ
యావు లిదేమి గుట్టు విడెమే పదిలచ్చలు వద్దటంటిమా
దేవర చిత్తవృత్తి యొకతీరయి యుండు నిదేమటంచు మి
థ్యావినయోక్తుల న్విటులయర్థము లొల్తురు వారకామినుల్. 86

గీ. అనఘ వేశ్యావిదంబవర్తనము లెన్న, నిసుకపాతఁ యీజోలి యేల త్రివ్వ
నప్పుడుపుఁగూటిపై వసహ్యత జనించి, వామనము కోసినట్టిచందంబు వినుము. 87

క. ఆరోహిణి నవరోహిణి, నే రతి రవ దుల్లి విలువ హెచ్చులుగా బం
గారములనుఁ దారములు న, పారములుగ నే గడించు పర్యాయమునన్. 88

మ. ఒకరేయేకాదశీవాసరంబున సముద్రై యున్నట్టికోవెట్టునే
దుకకాం ద్రీవ్యరు రాయిఁ బల్లపుఁ దోకంధుర్ లేక లోఁ గ్రాఁగి క
య్యాకడ వ్నిల్వ సహింప క శ్వేదల్ యాతాయాతరీతి న్మనో
వికలత్వంబున వాదవాదల విటాక్ష్వేపంబుఁ గావించుచున్. 89

ఉ. అనిస చేళ విష్ణుభవనాంగణమంటప వేదిక న్స్వభా
సీవత మండి జాగరము సేయుచుధీజను లర్థదీప్తిగా
భూమతిలీల భాగవతమంబ బతియింపఁగ వందుఁ దింగళా
ఖ్యాటవము వింటి నంటివయుఘూవలి యూవలి కేగ వీమలన్. 90

క. అది విని వేశ్యాభవమిం, ట్టి దకా యని విరతి పుట్టె డెందంబున చె
ట్టిద మగువర్థార్జనక, ప్టదురాశాపాశములు దటాలున నూడెన్. 91

క. ఆవేశ్య నాకు గురువుగ, నే వేశ్యాత్యంబు మాని యేకాకినిమై
శ్రీవేంకటపురుషోత్తమ, దేవాయత నాదిదివ్యదేశములందున్. 92

సీ. ప్రద్యుమ్న జనకధర్మస్థాపకత్వమె, సతతంబు నిజకులాచారముగను
పద్మనాథద్వయోపరిదివ్యనామమే, యనిశంబు జిహ్వ కభ్యాసముగను
జలరుహాంబక చిహ్నములె సంతతంబును, బాహుమూలముల కాభరణములుగ
భగవద్విలాసవైభవమె యశ్రాంతంబు, సంతరంగంబున కాస్థగాఁగ
నవిరళభుజంగశయన సేవానురక్తి, చిత్తమున హాటకాంబరచింతనంబె
కాని తక్కినవాని దగ్గఱఁగఁ బోక, భాగవతముద్ర నొంటి విప్పాట నుండి. 93

మ. అకలంకస్థితి నాఁటనుండియును శూద్రాన్నంబు వర్జించి మా
ధుకరప్రక్రియ బ్రాహ్మణాన్నమె భుజింతున్ లేనిచో సజ్జన
ప్రకరాగారములందుఁ జేయుదు స్వయంపాకంబు శ్రీరంగశా
యికృప న్వాళ్ళె దినంబు లీకరణి స్వామీ నేఁటిపర్యంతమున్. 94

గీ. వారసతు లైన యూసీమ వారివలెనె, మోడిమానిసి యైన నేనేఁడు లేదు
జిహ్వ సాల్గవ్వరాలు నేర్చిన తాన, పదుపుఁగూటికి మనసు గొల్పక యుంటైతి. 95

క. అని వనిత యివ్విధంబునఁ, దనకులశీలములఁ దెల్ప దానిని వేశ్యం
గనఁగా నెఱిఁగి మనంబున, ననుమానము వొదమి వైష్ణవాగ్రణి యనియెన్. 96

క. ఇమ్ముల వేశ్యాసహవా, సమ్ములు శ్రీవైష్ణవులకుఁ జందం బగునే
యమ్మా వల నే మందురొ, కొమ్మా యీలోకు లెంచుకొమ్మా దీనిన్. 97

ఉ. కాకులు రావిపండ్లు దినఁ జేర శిలామయదేవమందిరా
నీకములందు రావులు జనించును సజ్జన చిత్తవృత్తి య
వ్యాకులలీల లాతినుడివంటిది లోకములోన వేశ్యలుం
గాకులవంటివార లటుగానఁ బ్రమాదము చేర నిచ్చినన్. 98

వ. అనిన నవ్వేదవేదికి దేవదేవి యిట్లనియె, 99

ఉ. ఎండతికైనఁ గొంగు పఱచెండతికైనను బాస దప్పినై
యెందఱు కోఁతసేఁత లపు డేగతిఁ జేసిన నిర్వహించుచున్
డెందము లాయిగాఁ గొని గడించినకష్టపులంకె కూడు నా
కిందఁ గోసి నచ్చితిని సహించుచునె ట్రక్కనకూడుఁ గ్రమ్మఱన్. 100

క. భోగేచ్ఛ నాకుఁ గల్గిన, నీగతిఁ జరియింప నేటికింటనె యున్న
న్నాగడె మున్నిటివిటసం, భోగము గంతలకుఁ దగినబొంతలు లేవే. 101

క. సామునను చూచి విఱిగిన, దీమెయి నీమనను చూడకే విఱిగిన దిం
దేమిటికి శంక పడిథా, శ్రీమండలిఁ బాలు విఱిగి తిరుగ నతుకునే. 102

క. వినవే సామెత మును తన, మనను పదిల మైన లంజెమందిరమున నై
నను గాపుర ముండఁగ నగు, ననఁగను నిట్లాడనీకు నగునె మహాత్మా. 103

వ. అని యిట్లొప్పవదం జెప్పిన నప్పలుకులు విని యాతండు తన మనంబున. 104

గీ. రూపమునఁ గుంటి గాదు కురూపి గాదు, వారపతి యై గడించు నీవయసునందు
దేశమున భిక్షమెత్తుకో దీని కేల, మనను గట్టివిరక్తిఁ బొందినది గాక. 105

విప్రనారాయణుఁడు దేవదేవిదాస్యం బంగీకరించుట.

గీ. దాస్యవృత్తికి నిటువంటిదానిఁ జేర్చు, కొనఁ గొదువ లేదు వలదు పొమ్మనఁగ నేల
యిది యభ్యాసలాభమై యొకవెం కోఁట, పనికిఁ జేదోడు వాదోడు పాటుపడును

క. బరవసముతోడఁ బనికో, ర్కురుఁడను బోరలంగ నిచ్చె గలిగి సహాయం
బిరువురము నైన రంగే, శ్వరు కైంకర్యంబు నిర్విచారత సాగున్. 107

వ. అని తలంచి యమ్మెల్లఁత కిట్లనియె. 108

గీ. పెల్లఁత సుకుమార మైనది నీదుమేను, తోఁటపని సేయనెడఁ బ్రయాపాటు మాధు
కరము మాతోడిలంకె నీకరణి నుండ, నోపుదే యున్న నతని కయ్యుదిద యనిరొ.

గీ. అనఘ జాత్యభిమాన దేహాభిమాన, లేశములు దాసురాలికి లేవు మాకు
కరము వలవాటె మీవంటి ఘనుల బిడ్డు, పనులు సేయుటకంటె శుభంబు గలదె.

సీ. వ్రాతెక్క నేరను గాని పువ్వులు గోయ, దండలు గట్ట వింతలుగ నేర్తు
నేత మైత్రిగ నేర నింతయు గాని, చేఁ గట్టిగా నీర్మశ్శ్యఁ గట్ట నేర్తు
ధరణి గుద్దలి పట్టి త్రవ్వ నొక్కింటి నేరఁ గాని, చేమశ్శృమ్మఁ గట్ట నేర్తు
బరవసంబునఁ జేవిపని నేరఁ గాని, చే నింటిలోపలిపను లెల్ల నేర్తు
బుద్ధి మతిఁ జెప్పి పాపములు దిద్దుకొనిన, నేపనికినైన దాసురాలోపఁ గలదు
అర్థి మాఱటరంగేశుఁడైన నిన్నుఁ, గూర్చి వచ్చితిఁ గరుణ నీడేర్చు నన్ను. 111

సీ. నిర్వాణరాజధానికి నేగువారికిఁ, జక్కనిత్రోవ యాచార్యసేవ
విరజానదీపము త్రరణంబునకు, మనోజవ మైననావ యాచార్యసేవ
త్రిజగజ్జనులకు పతిపతిజ్ఞాయమై, బాగిఁ బ్రావ యాచార్యసేవ
అజ్ఞానహతుల విజ్ఞానవంతులఁ జేయు, సంజీవినీవ యాచార్యసేవ
యాశ్రయించినవారల శక్తి నిచ్చు, విష్ణుసాలోక్యసారూప్యవివిధదివ్య
భోగసామ్రాజ్యవైభవాభోగమహిమ, శాశ్వతంబైనదేవ యాచార్యసేవ. 112

గీ. అనిశ మాచార్యసేవ గల్గినజనులకు, దేవభూదేవతీర్థసంసేవ లేల
అనిశ మాచార్యసేవ గల్గినజనులకు, దేవభూదేవతీర్థసంసేవ లేల. 113

గీ. అనుచు శ్రీవైష్ణవకథారహస్యధర్మ, మార్య తెన్నుటఁ జేసి యాచార్యబుద్ధి
మిమ్ము సేవింప వచ్చితి నెమ్మి వెరవుఁ, గలిపి పనిఁగొను మెద నలుమలు లేక.

క. తిరుకట్టిసేవఁ జేసెదఁ, దిరుమాలిక పలికి పూసి తీర్చెద ముగ్గుల్
తిరుమజ్జనంబుఁ దీర్చెదఁ, దిరుపుట్టము లుతికి వేగఁ దెచ్చెద దినముస్. 115

క. అన విని యతిఁ దద్వనితన్, గని యప్పులుకులకు వలరి కామిని రంగే
శునికైంకర్యము చేకొని, మన మిరవుగఁ జేయుదము సముచితభక్తిన్. 116

గీ. అని తదీయదాస్య మంగీకరించె వ, ద్దాసరత్న్య యచట వాసరోజ
లోచనయును బ్రాసిలోఁ జేవ చొచ్చిన, గతిఁ బ్రవేశ మంది ప్రతిదినంబు. 117

వ. ఇట్లు పచరించుచు నతనికి నయ్యతివ యిట్లనియెం. 118

క. ధరలో మాఱటరంగే, శ్వరుఁడవు దాసులకు నీవ సంతతము నే
వరకైంకర్యము మన్మథ, గురుకైంకర్యంబు దీనఁ గొదవరు వాకున్. 119

సీ. అరుణోదయంబున కట మున్న మేల్కాంచి, నదికేగి యాచమనంబుఁ దీర్చి
మజ్జనం బాడి నామముఁ బాదుకొని, యాత్మవస్త్రంబు నతనికోపతియు నుతికి

తిరుమజ్జనముఁ జేసి తిరుమాల్గఁ గనఁబూడ్చి, యలికి ముగ్గులు వెట్టి యకలఁడు మేలు
కని వచ్చునపుడు గన్గొని వందన మొనర్చి, యాదరణీయకృత్యంబు లడిగి
యతఁ డనుష్ఠాన మొనరించి యరుగుదెంచు, వేళ కారామవాటిఁ గ్రొవ్విరులు గోసి
సరులు దండలు గావించి సజ్జనించి, యతనిముందఱ నుంచు నిట్లగుచు నుండు. 120

గీ. మెలపుతోఁ జెట్లపాదులఁ గలుపు దీయు, నెమ్మి దోహదపూపధూపమ్ము లిడును
పండ్రప్రాద్దినఁ గనఁబూడ్చు మందిరమునఁ, దిరువళికను గొట్టు వెరవు రాతిరులు దాఁచు

గీ. ధాన్యముష్టి గులా మెత్తి దానవిత్య, మేకతంబునఁ దాప్వయింపాక మాద
రించి పాపాటు సేయుదునంచు వతని, మెలఁగి తనయింటికేగి యున్నములు భుజించు

గీ. చెలఁగు మాసినపుడు మఱఁగువ మూనాళ్ళు, రొయిగి యుండి నాలవదివసమున
నొరులు పోయుతీర్థ మొంగినాడి పిదపఁ దాఁ, దీర్థమాడుఁ బుణ్యతీర్థములను. 123

వ. అంత. 124

గీ. తోయజానన యన్న పానీయములను, నాసపడ కిట్లు వెలలేనిదాని యగుచు
నునిచి పను లెల్లఁ జేయఁ గన్గొని కృపాప, రాయణుం డైనవిప్రనారాయణుండు.

సీ. ఏఁ బ్రసాపడి తోఁట కేతెంచునందాకఁ, బని సేయుఁ దాఁ బ్రసాపదను బోదు
సేఁ జేతఁ బని వట్టిరేఁ జూచి ముందుగాఁ దా వందుకొను నొడల్ దాఁచుకొనదు
నే మేల్కొనకమున్న దా మేలుకొని, దేహశుద్ధిరొయి తిరుమార్గశుద్ధి చేయు
నేనిద్రఁ బోవుదాఁకా నిద్రఁ బోవదేపనిఁ, జెప్పనీ యనిపాయనుండు
విరతిమై నింట నేపుర విడిచి వచ్చి, తోఁటపనిపాటు కొదిగి నాతోఁ బ్రయాస
పడుచు నున్నది పరదేశిపడుచు దీని, సాఁకకున్న నుపేక్షాపచార మెందవు 126

వ. అని తలంచి యాద్దేవదేవిం గనుంగొని. 127

చ. లలనరో రొయిందు నీవిఁకఁ గులానుసకున్ జనవద్దు మాకు ని
చ్చలు పెరుమాళ్ళకోవెలఁ బ్రసాదముకట్టడి సాగి వచ్చు నా
తళియప్రసాద మీవు పతతంబుఁ బ్రసాపదు మన్న బ్రెంక్కియ
మ్మెలఁతుక స్వామిచిత్త మని మేకొనియెఁ ముదితాంతరంగయై.

వ. అంత విప్రనారాయణుండు. 129

గీ. తనకుఁ గోవెలపడిప్రసాదము నిరంత, రంబుగా సాఁగి వచ్చుశ్రీరంగవిభుని
పళ్లెరంబు ప్రసాదంబు ప్రతిదినంబు, ప్రొద్దు ప్రొద్దున నేఁపుమాపులును దెచ్చి. 130

క. కూరలు నన్నముఁ దిరుప, న్నారముఁ బచ్చళ్ళుఁ దిరుగఁ గామధుమధురా
హారములు సవ్యఘూర్ణికి, నేరుచి ముప్పూటలును బ్రసాదముఁ బెట్టునిన్. 131

గీ. తాను మాధుకరము మానక యొప్పటి, యట్ల వైష్ణవాలయముల కరిగి
రంగనాథుఁ దిరువరంగంబె గోవెల, యనుచు భిక్ష మెత్తుకొని భుజించు. 132

ఉ. ముద్రియ యున్ సదా యతని మ్రోలఁ బఠించిన దన్ గెలంకులన్
బ్రొద్దొక బాయక త్రిలుచుఁ బూవిలుకాని ప్రయోగభూతమై
యొద్దిక యుం బ్రవేశమున కెందుక దేనియు నందు లేమిఁ దె
లొద్దిక రంధ్ర మారయుచు నుండెఁ దదేకపరాయణస్థితిన్ 133

సీ. మూఁపుపైఁ గురులు గ్రొమ్ముడి వేయు నొకవేళ, నొకవేళ. జెంపకొప్పారగ దిద్దు
జిలినాభి దోఁప నీవి సడల్చు నొకవేళ, నొకవేళఁ గంచుకంబూడ్చి తొడుగుఁ
దొక తొక నాడు ముద్దులమాట నొకవేళ. నొకవేళఁ బ్రౌఢోక్తులాడ నెరపు
పలిపింబుఁ గట్టుఁ బావడ లేక యొకవేళ, నొకవేళ: బయ్యెద నోర చేయుఁ
గదసి పీనుల సోక్కు: జొక్కుముగఁ బల్కు, నొయ్య నొయ్యన సంగీత మొక్కవేళ
సకియ యస్ఖలిత బ్రహ్మచారి యైన, వైష్ణవోత్తము మ్రోల లావణ్యలీల. 134

వ. ఇవ్విధంబున. 135

క. వటుమానసమున్ క్షేత్రముఁ, గుటిలాలక చేష్టితముల గుద్దలిఁ గొని యి
ట్టటు పాదుచేసి మోహపు, వదబీజము మరుఁడు నాటి వర్ధిలఁ జేసెన్. 136

క. ఐహిక సౌఖ్యంబుల ని, ర్మోహుం దగువటుని కత్తరుని సద్భావ్య
స్నేహం బతిపరిచయమున, మోహంబై బుద్ధి చలనముం జేయుటయున్ 137

సీ. ఆకాంక్ష జెప్ప వేయక చూచు వనికంబుఁ, దలఁపు చేతను తృప్తిఁ గొలుపు మదికి
వనజాక్షికొంగు సోఁకిన మేను గరుదాల్చు, మొగము విప్పుగఁ జేయు మగువ పగిన
వర్థి నొయ్యనఁ గోర్కి చదుగ నుద్యోగించు, పదుగఁ జాలమి కేటి కనుచు మానుఁ
జెలిపల్కు మెచ్చి కోయిలపల్కు దూషించి, సధరంబు మధువున కానఁ జెందు
శిరసుపైఁ జేయఁ బొదగన్నుఁ జేరఁ బోయి, హింస సేయకుమని చేతికిచ్చుఁ దిగిచి
తిన్మయతి నొంది కలికి చేతఁ లను హారిప, రాయణుండైన విప్రనారాయణుఁడు. 138

శా. ఆవిప్రోత్తము వజ్రపంజరనిభంబై నిశ్చలంబై నన
ద్భావం బంగనసాహచర్యగుణసంపర్కంబునన్ లోహమై
గ్రావంబై దృఢదారువై తరుణవృక్షంబై ఫలప్రాయమై
పూవై తిన్మకరందమై కరఁగఁ బోనిశ్చితం బల్పమై. 139

గీ. గాఱఁ ద్రావిడమిహిరసంగతి మసిమాఱఁ, జేవన నతిండు పొరలఁ దవ్వియు వెలింగి
తివిచలనుఁ జేరెఁ బో బోఁడిదాన రసుడు, డెందమునఁ జాల సంతస మందె నంత,

వర్షర్తువర్ణనము.

గీ. రంగవిభునకు క్షిపనారాయణుండు, చేయుతో మాలికలకుఁ జాంపేయకములు
చేసవి రొసంగెనని పొంగిల్విరు లొసంగ, మఱిఁ దలంచెను దరువాతియుతు వసంగ.

సీ. చాతకవ్రజపిపాసావ్రతోద్యాపనా, కార్యనిర్వాహకాచార్యవరుఁడు
భూపురంధ్రీగ్రీష్మతాపజ్వర ప్రణాశన, రసౌషధచికిత్సాపరుండు
మహనీయభూమిభృద్గుహావిహారిమయూర, సందోహనటన శిక్షాగురుండు
శతపత్రమిత్రాపహృతజగజ్జీవన. ప్రత్యర్పణక్రియాప్రథితదాత
పెంపిన నీరంధ్రబంధురామోఘ మేఘ, జాతిసంజాతవృష్టిసంఘాతవాఃప్ర
ధూత ధూళితల శీతల వాతధూతి, నాప్తహర్షాగమంబు వర్షాగమంబు. 142

గీ. అన మాయప్పు లీకపోలేని యనుచు, ధరణిసంపున కొలుకారు తిరువుకాఁడు
నింగి నుడిగ్రాని యాఁగినభంగి నప్పుడు, చందకరుఁ డుండెఁ బరవేషమండలమున. 143

వ. అంత. 144

శా. పార్థఖ్యాతిలసత్కటిత్రుటికటప్రస్ఫోటవిస్ఫోటితా
వర్ధ్యగ్రాకనిపాతజాతఘనగర్జాడంబరవ్యాప్తి వ
త్వర్ధ్యంబున్ ధరణీజనంబు చకితంబై యార్జునః ఫల్గునః
పార్థః కృష్ణ యనన్ ధరిత్రిఁ దొరఁగెన్ బ్రత్యగ్రవార్బిందువుల్.

క. కటపెట తోటతోటరాలెడు, పొటపొటచినుకుల ధరిత్రిపొద వట్టువడన్.
పొటసొట నాఁకట పోలుచుఁ, దటతిట పడువాతికములదైన్యము వాసెన్. 146

శా. అంభోద ప్రకరంబు లత్తఱి సముద్యద్దీర్ఘ నిర్ఘాతసం
రంభాఘాతవిభగ్నదిగ్భ్రమకకుంభోర్వీధ్రగ్రావఖండావలీ
దంభాఁచ్ఛశ్వేతవాహినీకలుమపాథస్సంభదంభోరుహై
కుంభద్రోణము గాఁగ వాన గురిసెన్ ఘోరాంబుధారాకృతిన్.

క. ఘోరము లగువ వర్షా, వారములం దొక్క నాఁడు వారిధారా
సారంబు పయోధరముల్, ఘోరంబుగఁ గురిసె ముసురుకొని నిశిదాకన్. 148

క. అనిశి వేళఁ దనచవిక, లోనివిజితతమఁగుప్పై విలోలత పట్టుఁడున్
వానపయిఁ జిలుకవాకిటి, తేనియపైఁ జేరి దేవదేవియు నుండెన్. 149

శా. యాదోరాశివిశేషతోదితద్యుగంతాదుర్యాక
వైశ్యోదేహీపరబ్రహ్మదురత్నతుధమురాశ్యోర్మిత్రవాదిత్రయా
శైదంపత్యవిధానదానసగరిమాసర్వజ్ఞపాదాసతా
ర్యాదిత్వోద్యగతాము సేశ్వరనివాసారత్నసారత్నమా ! 150

క. అలఘుమాకృతిగుణాఢ్య స్తుత్య, తృలితాంగహృదంగ మలతరణివిధాసా
ఫలముఖకలితమునూక్త్రా, ఫలదంబునిదాన దీనరక్షార్థినా ! 151

మాలినీవృత్తము. అనుజధృతశరాసా ♦ యాత్రితాపన్నరాసా
మనుజకవరవాసా ♦ మంజుహాసోత్తవాసా
అనుభృతనిజదాసా ♦ యుష్మత్కార్యభువాసా
అనుపమదరహాసా ♦ యాతుభిద్వంద్రహాసా. 152

గద్య.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర శ్రీరామచంద్ర
కరుణాతరంగితవైభవ సారంగనృసింహమంత్రిపుంగవతనూభవ
పరిచితభగవద్భాగవతకైంకర్య విధాన తిమ్మయామాత్యప్రధాన
ప్రణీతంబైన వైజయంతీవిలాసం
బను మహాప్రబంధంబు నందు
ద్వితీయాశ్వాసము.

వైజయంతీ విలాసము

అను

విప్రనారాయణ చరిత్రము

తృ తీ యా శ్వా స ము.

క. శ్రీజానకీవిలాసా, త్రైజగత్సల్లాప వసుమతీద్యోపేటీ
రాజితలేపా యార్జిత, రాజకతియశకలాప రఘుకులదీపా. 1

వ. అవధరింపుము మట్లు నిరర్గళ ధారావర్షంబు గురియుచుండఁ దీనియప్పై దేవదేవి యుండుట
యెఱింగి యప్పుడవ్విప్రనారాయణుండు. 2

ఉ. వారిజపత్రనేత్రవిటు వానచెపంబున నింటిలోనికిం
జేరఁగఁ బిల్చి నాతిలఁపుఁ జెప్పినఁ జేకొన కుండిన న్బలా
త్కారము దోప మంచుఁ బలుకం బగిభామిని గాదు చెంతనుం
జేరినమీఁదఁ గుక్కుటము సేయు సుపాయముఁ జేయుటొప్పగున్. 3

క. అని తానయ్యువతిం గని, వనితా చలినుండ నేల వాకిటికడ నే
ద్వనితావున కేటుఁరమ్మనఁ, జనితా నాలోనిగదపచక్కినె యున్నన్. 4

క. అరయ్యద మిక్కిలి శైత్యం, బిరయ్యద కేతెమ్మ వేగయింతి నివాతం
బగుచున్నది యిచోఁ బివనఁ, దొయ్యలి యా బ్రహ్మచారిలో నిట్లనియెన్. 5

ఉ. అరయఁ జెక్కువాపరము లారయను జేరఁట వచ్చి యున్నఁడుం
జేరఁగరమ్ము నీవని స్పృశించుట లేదిది యేమి నాపయిం
గూరిమి నేఁడు మీఁపరి వకుం జనుదెమ్మని యూనతిచ్చు టో
మారివ రేణ్య నన్నెరసి చూచుటకో మతి నిక్కమో యనన్. 6

విప్రనారాయణుండు దేవదేవితోఁ దనమనోరథము తెలుపుట.

ఆ. నిన్ను గోరవి చూడ నున్నదే పదియూరు, నన్నుపసిఁడి కొదవ లెన్నఁగలదె
మాయాళీష్ట మైనమాట వల్లను వచ్చి, యుంత దాఁచనేల యింతివినుము. 7

క. పరసతిముఖ పంచాయుధ, గురుతల్పగకర్మములు మనసు గురువై చెప్పన్
పరి నింకొకపంచాయుధ, గురుతల్పగకర్మమున నీవు గురువగు మనుదున్. 8

ఉ. ఆపరమేశుసాక్షి యతఁ డమ్మెయి వాడిన మన్మథార్తవా
గ్జాపరిశేంగము న్విజనశంపదుఁ దాట రొయికిఁగి చిక్కురా
దాపరిబోద యుప్పుడు తెలరెము త్రి మెలంగఁ గల్గుటల్
వాపరివారిలో నని మనంబు ఘనం బగువేశ్య నుల్పుఁగన్.

చ. ఎనసి మనంబునందు పతికిం బతికిన్వల పంకురించినన్
గొనకొని ధాత్రి చేమఁగుల కొమ్ములు వచ్చినయట్లు లింక ని
ష్ఫనికిఁ బ్రమాదపాయుఁడై పైతిరు జేమన పీకపీనిఁ జెం
దినవలరాచపెక్కి తరితీపుల చేఁ దలకొక్కఁ జేసెదన్. 10

వ. అని యూహించి యతని కిట్లనియె. 11

గీ. అనఘ మీరితిరువడిపారే వాక్రయించి, నప్పుడే నుద్దేసారిరథ నాదికములు
శౌచకాధీనములు గావె దానికేమి, విప్రవధదోషము మీదానికిన్న పంబు. 12

శా. క్షేత్రక్షేత్రజ్ఞప్రకృతిస్వరూపవిమలజ్ఞానప్రమాణజీవోత్తమ
శ్రోత్రశ్రోత్రధ్యాత్మసుఖస్వరూపులు లయవిష్ణుధ్యానపారాయణుల్
మిత్రామిత్రసమలబ్ధవాదృశులు స్వామిప్రాకృతులోక్త ని
మ్మాత్రద్వారము చేసిఘోరపరికించులుం జేరఁ గాంక్షింతురే? 13

క. పరకాంత దోష మటుపైఁ, బరికించిన శూద్రజాతిఁ బడపుడతి స్పే
వరదాసి నీవు మాంచి, ధరఁడవు వైష్ణవుఁడ వంటఁదగునె మహాత్మా. 14

ఉ. విప్రకులావతంస పృథివీస్థలి నిట్టపవిత్రురాల వి
ష్ణుప్రతిమాను చేక్రియ నిమన్ పృష్టియింపఁగ చేర్తు నాపుడున్
విప్రులఁ బొందరని యుపవిత్రులు పూజ్యులటన్న భారతీ
యుప్రథితో క్తి గాదనవితా పరిహారము నీదుశంకకున్. 15

శా. దాసీసంగతుఁ డైనవ్యాసు గురుకాంతాగామి శీతాంశు వే
శ్యాసౌభాగ్యవిభుఁడై నకాశిసుని శూద్రాపత్యక వ్యారతి
వ్యాపస్తుందగునప్పరాశరుని దేవార్చన పెట్టిరే
నీసంగంబున వారికైవగతి తెన్యైనాఁ గానిమ్ముకన్. 16

వ. అనినఁ గ్రమ్మఱ నమ్మగువ యిట్లనియె. 17

ఆ. విడువఁబట్టితివనుచేయ వైష్ణవము గాని, మీర లాడుమాటలీరు చూడ
వనఘ నోపలఁ బట్టుఁడును నోరుతోఁ దేల, టన్నరీతి తోఁచు చున్నదిపుడు. 18

చ. పశుపువకే సృజించె మును పద్మభవుఁడాటుల బ్రహ్మయట్టివం
గడమునఁ బుట్టి యున్నకడ గాదని కోపితి నేను నీవయో
వడుగవు బ్రహ్మనిష్ఠుఁడవు వైష్ణవధర్మవిదుండ వాపసుల్
నుడుగఁగ జాగుప్స పుట్టకిటునో కటులాడెఁ దలంపుమా మదిన్. 19

గీ. తోఁప యారూఢపాతిత్యదోష మిందు, బంధువించు భవద్బ్రహ్మచర్యమునకు
వైష్ణవోత్తమ నా కిందువలనఁ జిక్కె, మొదలిపాటును వచ్చినఁ గొదవ లేదు. 20

గీ. అనఘచారిత్ర శ్రీవైష్ణవాపచార, మెట్లు సేయుదు మిమ్మంటి యేనటన్న
భావభవపుష్పభల్లధారావిభిన్న, హృదయుఁడై తొయ్యలికి నతఁ డిట్టు లనియె. 21

క. అపచారము గాదిది మా, కుపచారమె గాని యోతలోదరి సమ్య
క్కృపచేఁ గైకొని కంబర, రిపుచేఁ జాఁకుండ నుద్ధరింపుము పన్నన్. 22

క. ఓపతి భగవత్సేవకు, వాసి గణింపంగ భాగవతసేవయె త
ద్దాసుల కైంకర్యముఁ గృప, జేసిన రంగేశ్వరుఁడు చేయుటె సుమ్మా. 23

వ. అనిన నమ్మాటకు మందస్మితసుందరవదనారవిందయై యిందువదన దేవరచిత్తంబు
కర్తవ్యం బెద్ది యనిన. 24

విప్రనారాయణుఁడు దేవదేవిం గూడుట.

క. తిరువళికి మలపు మనవుసుఁ, దిరువళికి మఱందినపుడె దేవరదాసిం
దిరువడిపాళ కైంకర్యముఁ, బరువడిఁ గావించు టెట్లభాసము గాదే. 25

క. దీపము మన్మథరాగో, ద్దీపము లక్ష్మీకరము మదికి భయహర మా
దీపము లేనిరతు లుప్పు, లోపము లవి చీఁకటింటిలోఁ బెకిరింతల్. 26

వ. మఱియును. 27

క. ఆడెదుకొమ్మ పదంబులఁ, బాడెదు కలకంఠిమోము భావజకేళిం
గూడెదు సకియల చోటుల్, చూడక రహిఁ బుట్ట దంగ్రు మగుఁ బాలమదికిన్. 28

వ. అనిన నతం డిట్లనియె. 29

క. దీపములకు దీపము దగు, నీపములఁ దగదటన్న నింతి యిటుల నె
దీపంబు మలఁప వలదా, దీపము వదనందు చీర చెర పాఁటితున్. 30

క. వాఁడు పదరెప్ప యుండే, కావింపు మన ద్విజాంగుళమ్ము విడిచి రా
జీవనయన దిగ్గన నన్, ద్రిదియును దమకు వదలునే దొరకైవడుటయున్. 31

క. వలిపెంపుఁజీర తెరలో, వలిదీపచ్ఛాయ వారకై వస్త్రేశ
బలపలకై రాఁ దొరకును, వెలుపలఁ బ్రసరించె లేఁత వెన్నెల పోలెన్. 32

క. తెలుప తెరకైవడి సెపమున, నెత్తిఁ గట్టినదలుప విడిచి నిలిచినఁ గడు న
త్తఱి మెఱసె నోరకుఁ బాసిన, కలకంఠునరాతి చేతిఖడ్గముఁ బోలెన్. 33

వ. అసమయంబున. 34

ఉ. చూచినయంతలోఁ దనకుఁ జొప్పడు గాఁక వధిజ్యధన్వుఁడై
లాచినమన్మథుండు కరలాఘవ మొప్ప నిశాతపుష్పనా
రాచపరంపరల్ పఱపి బ్రయ్యలు చేసెఁ దదీయశీలమున్
గాచినధైర్యవజ్రమయకంకటమున్ బటుశౌర్యధుర్యతన్. 36

వ. ఇట్లు విగతధైర్యుండై యవ్విప్రవర్యుం డయ్యతివ కిట్లనియె. 37

గీ. కొమ్మ నీమోవియమృతంబుఁ గ్రోలకున్నఁ, బ్రాణములు నిల్వ వలనుతాపమున మేన
దయనొసఁగు బ్రాహ్మణోత్తమాంతిప్యయునిన, వాక్యమాహింపు వాఁడుడు వనితపలికె

గీ. విటజనోచ్ఛిష్టమైనట్టి వేశ్యమోవి, వేదపారాయణాతి పవిత్రమైన
వైష్ణవాస్యంబు సెట్లంట వచ్చువనిన, వలపు దొలకాదఁ బలికె న వైష్ణవుండు. 39

క. అవులపెన్నయు ధరణీ, దేవులపాదములు యతులద్భుక్కులు కవినా
చావృత్తి వహ్నివాజి, శ్రీవదనంబులు కదుస్ శుచిత్వపదంబుల్. 40

వ. అదియునుం గాక. 41

క. మృగయావిహారవేళల, మృగదంశకవక్త్రములును మీనాంకాజే
మగువలపవంబులు శుచు, లగు నుచ్ఛిష్టత్వమంట దప్పని పట్లన్. 42
అని ధర్మశాస్త్రసూక్తులు, మనుముఖ్యస్మృతులు తెలుపు మానిని యిఁక నీ
వనుమానము మాని పెనన్, వను మన్మథకేళి దేలువాఁడుడు వేడ్కన్. 43

క. వారిమణి యవ్విటాబిమ, నోరథమును గూడి నిజమనోరథ మొనరం
జారసిలి కాఁగిలించెను, మారకేళీమఖదయంబు మదిఁబో నతనిన్. 44

వ. అంత. 45

సీ. అత్మిహస్తమునఁ బంచాయుధచిహ్నము, ల్యాహవమూలంబులఁ దాదుకొల్పి
దల మైనచెమటతో ట్రైలమితోఁ జెన్నొంద, పలికభాగంబునఁ గలుగఁ జేసి

జవిలిరేఖలకు దీర్ఘము లిచ్చి దైన్య, భావంబుగా దాస్యభావంబుఁ జేసి
మానిదుర్లభ మైనమణితమంత్రరవంబు, శ్రవణసంగతి రహస్యముగఁ బలికి
చెవిమ్మి రతిదేవపూజాక్రమమ్ము దెలిపి, యఖిలసంస్కారములు నిటు లాశ్రయించి
మన్మథప్రాభవ్యుఁడైన యమ్మాణవకుని, మృగవిలోచన నిజశిష్యునిగ వరించె. 46

క. నటుఁడైన వైష్ణవుని నిటు, విటుఁ జేసెఁగ దేవదేవి విదమాయలచే
నటుకయ్యెఁ జేరఁగలిగిన, నెటువెయ్యెఁగలేరు వేశ్యలిల మగవారిన్. 47

క. కాయజుఁడు చేయునాయల, కాయజుఁడు హరుండు నంబుజాక్షుఁడు లోనై
తోయజనయనలఁ బాయరు, హేయజనుల్ వరులనంగ నెంత ధరిత్రిన్. 48

గీ. మున్ను కందర్ప విశిఖ విచ్ఛిన్న హృదయుఁ
డగుచు దిన మొక్క కల్పమై యార్తిఁ బొరలు
విప్రనారాయణుండిప్డు వన్నెలఁడిమురతి
లీల నారాత్రి నిమిషంబుఁ బోలిగడచె. 49

వ. ఇవ్విధంబునఁ గతిపయదివసంబులు గడచిన యనంతరంబున నామానినీమణియందుఁ
బ్రేమాతిశయంబున నవ్విప్రనారాయణుండు. 50

సీ. దినముఁ జల్చిన్ను మజ్జనమాడఁ జలిదాఁకు, నీకంచు వేన్నీళ్ళ నెమ్మిఁ గాఁచు
బుధవార శనివారములు దీరు వోకుండ, శిరసంటు నెచ్చఁగాఁ జేసినానెఁ
జమురు పట్టించి యంగములు మర్దనచేయు, మేదించు మేనిపై మినుపపిండి
తలనిమ్మపండ్లు జొబ్బిలఁ బిండి సీకాయఁ, బులిమి తైలపుఁ జిడ్డువోవ దువ్వ
జలకమాడించు మడుఁగువల్వలు ధరింపఁ, జేయు శిరసార్పఁ గ్రొమ్ముడి సేయు విరుల
సరులపైఁ జుట్టి తిరుమణి చాదుకొనిన, దాఁక నిలుచుండు నెదుటనద్దంబు పూని.

వ. ఇట్లు నిజసేవాపరాయణుండైన యవ్విప్రనారాయణు మోహాతిరేకంబుఁ గనుంగొని
జనితామోదంబున నవ్వనితావతంసంబు. 52

ఉ. వైపరి తోంటినెచ్చెలిక ప్రవర్తనలన్నియుఁ గట్టిపెట్టి తా
నాపరిచర్యఁ జేసెడు దినంబును దాసరి దాసరీతి నే
నీపరిపాటిఁ దార్చునగు నింటికి దీనిఁ దటాల్న మత్ప్రతి
జ్ఞాపరిపూర్తియయ్యెనిఁక జాడ్యము సేయఁగ నేమి యిచ్చటన్. 53

వ. అని తలంచి యవ్విప్రనారాయణుం గనుంగొని యవ్వరారోహ యిట్లనియె. 54

క. సామి యలకించినుం డిట, నే మీ తిరువడిహా లాశ్రయించుట విని పు
త్రీమోహంబున మప్పుడి, యామడ మాయమ్మ వచ్చినదినముఁ జూడన్. 55

గీ. వచ్చి యిప్పుడు మాయప్పవద్ద నున్న, దంచు నీ ప్రొద్దు నింటి కేఁ జటకపోయి
రమ్మనీ వచ్చెద నిక్కడఁ దల్లివాఁడ, పోయివత్తునె యనుచు వధూప్పనురుఁకు. 56

గీ. జల్లనిరొమ్ము గుండెధాతవు ల్లల్లటిల్లె
వెంగమున పద చెడె దేహంబుబిగువు పడలె
ప్యాంతము గలంగఁ జేకాళ్ళశైత్య మొందదె
నోదలుచెదరించె మఱుమాట వెడలదయ్యె. 57

వ. ఇట్టు గుండె జల్లని వివర్ణవదనుండై మూర్ఛిల్లిన యట్లుండి కొండొకసేపునకుఁ దెలి
వొంది తెప్పిరి దప్పికిఁ బానీయంబులాని సేదఁదేఱి పైదలిం గనుంగొని దీనాలాపం
బుల నిట్లనియె. 58

గీ. నీవు నీవారియింటికిఁ జేఁదు పోయి, రేపువచ్చెద నంటివి రేయి సాల్గు
జాలు నినుఁబాసి రొట్లుఁదు సోలతాంగి, యేను వచ్చెద వెంటనే యింటి కనిన.

క. ఏ వెలఁదు మిమ్ము రమ్మన, దేవర వేంచేసి రేని తిరువడిహాను జే
సేవింపఁగఁ బనివినియొద, భావింపఁగ నింతకంటె భాగ్యము గలదే. 60

విప్రనారాయణుఁడు దేవదేవి యింటికిం జనుట.

క. వేంచేయుఁడనిన దెలిని జనించెన్ మోముననె మనము నిర్మల మయ్యెం
జాందల్య మడిగ నొయ్యనఁ, బంచప్రాణములు డిందుపాటును బొందెన్ 61

వ. అంత. 62

ఆ. ఇనుపకలప నొక్కయిక్క నిక్షేపించి, కంపక్రిందఁ గొయ్యకలపమాటి,
చేదబొక్కఁ బోదను జేర్చి భాండంబుల, లోఁతుసీళ్ళ మడుఁగులోన ముంచి. 63

చ. వటుఁడవు దాస్త్రమందిరకవాటము వాటముగా ఘటించి పె
ల్లట నొకత్రాటఁ గట్టి పదిలంబుగఁ దాళము పెట్టి తోఁటవా
కిట బలుగాడికి న్గడె బిగించి వెలిం బలుకంప పాటి మి
క్కుటముగఁ బంక నద్దిరిపెగూడ ధరించి పరించి వెంబడిన్. 64

సీ. శ్రీవైష్ణవులు నిరీక్షించిరా తిరుమణిఁ, దుడిపింతు రన్నట్టిజడుఁపు మాని
స్మార్తులు చూచిరా సభఁ బరిహాసంబుఁ, జేయుదు రన్నట్టిసిగ్గు విడిచి
బాంధవు లీక్షించిరా యపాశైక్యయుఁడని, యిల్లుచేర నీ రన్నవిచార మడిగి
ప్రభువు లెఱింగిరా యభివాదనమున, సన్మానింప రనునభిమాన మెడలి

వైష్ణవమునఁ బట్టెతిరుమణివశముఁ జేసి, బ్రహ్మచర్యంబు జందెముపాలు చేసి
విటజనోచ్ఛిష్టమైన యక్కుటిలవేశ్య, యంటున వతండు బ్రాహ్మణ్యమంటు వఱచె.

క. తోయజభవసుతుఁ డాగతిఁ, గాయజబారిఁ బడి కాముకస్యకతో న
జ్ఞాయనమాట నిజంబుగఁ, బోరొం దోడుకొని వేశ్య పోయినదారిన్. 66

వ. ఇవ్విధంబున నవ్విప్రనారాయణుండు కురంగనయన పిఱుందన శ్రీరంగపురంబునకుం
జనియెను. 67

వేశవాటికావర్ణనము.

సీ. వారటధ్వజధనుర్జ్యారటద్భృంగ, జంఝూటఝుంఝుంక్రియాపంకులంబు
లంజకావిటమనోరంజకస్ఫుటవచ, శ్శంథిళీసంగ్రథమోజ్జృంభణంబు
శ్రద్ధజేశ్యాంబికారుద్ధనైజప్రియా, యల్లకావలి తత్పల్లవంబు
గోత్రికాలాదివారాత్రిమూర్తి ధవత్రాప, వేశ్యాపథర్మాసపంబు
హోరిలావణ్యగణ్యపణ్యాంగనాక, దంబశృంగార చేష్టావిటంబవివిధ
ఖేలనాసాంద్రమదనేంద్రజాలకపట, నాటకంబుఁ గాంచెఁ బురివేశవాటికంబు. 68

సీ. కచ్చించి సొగటాలు గణికలతోఁ, గుక్కుటాండము లపణముగా నాడువారు
ద్రవిణముల్ పైపన్నిదము లొడ్డి మాత్సర్య, గతిఁ గోడిపందెముల్ గట్టువారు
వైచిత్రిగాఁ గోలఁ గాచి పన్నిదమాడి, చెఱకుమోపులు లీల నఱుకువారు
గుఱిచూపి యటకేగి పఱతెంచువందాఁక, నూఁపఁగినధిక్కృయము ల్మాపఁగువారు
సాధ్యులై గోత్రికాలల నధివసించి, విటులవేశ్యాజనముల చక్కటులఁ దీర్చు
వారలును గల్గి శంబరవైరిపంత, పేటయన నొప్పనవ్వేశవాటమునను. 69

సీ. లంబస్తనములు మూలస్థానముల పంట, గడితంపువికలఁ గట్టి త్రోచి
పుత్రికావిర్మాల్యపుష్పదామంబులఁ, దొట్టికొప్పులలోన దోపితురిమి
పుక్కిటిశ్ళతీడెంపుఁదొక్కు మెండుగఁ జేసి, కంఠగర్తంబులఁ గాపుఁ గట్టి
బోరును మోముఁ లబిజ్జువోఁ బచ్చపసపున, మేదించి నూని చేమెరుఁగు పెట్టి
శుకముల జేతఁ దమదిక్కు చూడరోయు, వయసుతోనుండు రవ్వేశవాటియందు
మూవశరథు క్తవిర్మ్యక్తకుప్కపత్ర, భాజనములైన వృద్ధవేశ్యాజనములు. 70

సీ. కట్టువర్గము లమ్మగారి పుట్టంబులు, తిలకంబు పూఁతచెందిరపుఁ బిండి
కంఠభూషణము లక్కలిదేవిపాదాలు, భోగవిత్తము హరిజోగుకోలను
లారాధ్యదైవతం బంబ కామ్యాయుక్తి, యుత్యర్ఘ మద్యంబు నిత్యసేవ
శ్రవణీయసుఖగోష్ఠి బవిసీలసంగీత, మెల్లారసివపత్తు లిష్టసఖులు

నగుచుఁ దముఁజూచి విటజనుల్ నగుచునుండ, నందవల పంచసాయక మందిరములఁ
గాచుజాగిలములు వోలెఁ గాచియుండ్రు, వేశ్యవాటికల ద్వారవేదికలను. 71

సీ. చిట్టికుంకుమఁ బొట్టుఁ జెట్టు పెన్నుదుటికిఁ, గంపారుపూఁత చెంద్రంపుబొట్టు
జమిలిముత్తెంపుఁ గంఠసరి దాల్పు మెడకును, దట్టంపుఁగోలుపాదాల పేర్లు
వలిపంపుపన్నె రవ్వలు కట్టు మేనికి, మాటిపుట్టపుపెట్టె మైలబట్ట
కపురపుడెము తెల్లిగానియాసోరికిఁ, గోలుమాలినట్టి యూగొంటుకక్కు-
కటకటా పువ్వు లమ్మునంగడికె కట్టె, లమ్ముఁ జేసెను మిమ్ము దైవమ్ము టంచు
వృద్ధవేశ్యల నగపింతు రుద్ధతప్రవర్త లగుధూర్తవిటులు దుర్వారకటులు. 72

వ. ఇట్లనేక ప్రకారంబు లయినవేశ్యావిట ప్రకారంబులఁ గనుంగొనుచు నవ్విప్రవరా
యుఁ డిందు దేవదేవీపురస్సరంబుగాఁ దదీయగృహంబుఁ బ్రవేశించి యుండు. 73

సీ. పకిసెలపట్టుమంచముఁ బట్టుతలగడ, బటువుదిక్కులు మార్క పుటపుఁబులుపుఁ
జేదివ్యప్రతిమ వ్రాతబంధములు, మేల్కట్టు గొజ్జఁగినీటిగాజుకొప్పె
పట్టెకోళ్ళమంచకటి జవ్వాది పకెవతట్టు, పుముఁగుఁ బింగాణికప్పెరపుఁ గ్రోవి
గోడుగుఁ జావలు గండపాడిపెట్టె సుసుపాన, గడియారము మంచముక్కాళిపుట
కెండివారిందుఁ బటికంపు గిండిచెంబు, జాలవల్లిక పైఁడిబోగాలబరిణ
పంజరసుకంబు మణితశబ్దముఁ బఠించు, పావురపుజోడుఁ గలదు తాగారమునను. 74

గీ. దేవదేవిప పేతుఁదైత భావభవని, హారగతి నుండె నన్యవిచార ముడిగి
ప్రతిన నీడేర్చుకొని యుదంచితమనఃప్ర, మోదపరిపూర్తినుండె నప్పైదలియును. 75

క. అటు దేవదేవి యువ్విటు, విటుఁ జేసినటన్న వార్తవినినప్పుడె కా
ర్యటికగతి దాసురాలై, తటుకున నయ్యప్ప లంజెతనముం బాసెన్. 76

క. కుందంబుల వలుగనియుర, విందంబులు వరని రంగవిభుపూజకు నే
వందంబులు సేయుదు నను, చందంబున జేగురించె శరదృతు వంతన్. 77

శరదృతువర్ణనము.

సీ. కార్తిక చంద్రవిస్ఫూర్తి వక్త్రముతోడఁ, జంద్రికామందహాసంబుతోడ
హారిదంతిరాజ్య విస్ఫురదంబరముతోడ, విమల కల్హారనేత్రములతోడఁ
దారావళీస్వచ్ఛ హారావళులతోడ, నతులరాజమరాళ గతులతోడ
నభ్రవిభ్రమకాదభ్రమధ్యముతోడ, నవలకోమల పదాబ్జములతోడ
వితతసత్కాశచామర ప్రతతితోడ, నకల కవిరాజ సంస్తుత్య కీర్తులమైక
జీవనస్థితి నెరసె నానావసీత, నమల శారదసమము విలాసలక్ష్మి. 78

వ. ఆ సమయంబున. 79

సీ. ప్రసరమై యొకచోటఁ బాటీర, కర్పూరకస్తూరికా దులకమ్మ తావి
దండిగా నొకచోటఁ బిండివంటలవెంటఁ, బ్రబలించు తైలాజ్య పరిమళములు
రహి నొకచోటఁ గూరలతాళింపులతో, రంపుసంభార సౌరభములు
రమణ నొక్కొకచో సురాభ్రాజదుత్తమల్, గమలించుమాంసంపు గములకములు
గ్రమ్మకొని యొక్కచో నంబికాసమర్చ, నాసముద్భూతమై చేయు వాసనలును
అంతఁ దోదోఁపు లాడంగ లక్ష్మిదేవి, పందు గేతించెఁ గన్నుల పండువగుచు. 80

వ. ఆ దినంబునందు. 81

ఉ. అచ్చినవంక నైనఁ దమరావల నవ్వులదూసి [illegible]
ప్రచ్చిలిరైన శేవధనము ద్దిగనమ్ముడు వెట్టినైన నం
తెచ్చుగ నంతరించి తమ చేదతికంబుఁ దలంప కర్థము
ద్దెచ్చి యమండు వేశ్యలకుఁ దీర్తురు పండుగదండుగ వ్విటుల్. 82

క. మింతజనదత్తమేమీ, కంతసముద్భూతరవము కదుసెమ్మది ను
త్కంఠ పరిపె వేశ్యాకల, కంఠుల కత్తితి గృహోపకంఠములందున్. 83

వ. ఆ సమయంబున. 84

సీ. గణికాభుజంగ సంఘటన యాతాయాత, జామాతృభయదవాచ్యాప్రభూత
వివిధ మాయోపాయ విరచనప్రఖ్యాత, కర్కశోభల సద్వృకత్కతిన చేత
నందనీపల్లవానంద దత్తవిఘాత, జవపాతకూన్యాంగ జప్రపాత
యజ్ఞాతగోత్ర నామాకార నిజతాత, యుల్లాఘకత సమాయుష్య చేత
జైత్రహృజ్జవ్య సన్యస్త శస్త్రజాత, కలుషవీక్షాతి రస్కృత జ్వలదలాప
పరుషవాచారభటీ సముత్పాద్యమాన, దీర్ఘ విఘ్నాత యాద్దేవ దేవిమాత 85

గీ. విత్త వినాశివిటకోటి వెడల నీటి, విరహపరితాపమును దోఁచి వెతల దేచి
మదనధాటి యనంఘఁ జేరోదవి వెలయు, విపులమై చేయుమణిక యావ్యద్ధకజక.

గీ. ఊరివేశ్యల కెల్లను వారివారి, విటుల పండుగతగవు లంపుటలు చూచి
విప్రనారాయణుని విటవృత్తిఁ దమకు నీవి లేమిక్కుఁ గని దేవదేవి కనిరెం. 87

క. తమ్మి వలపంట కుండఁగఁ, గ్రమ్మి విటులఁగలయు జేర్పఁ గఱపెదు మనకున్
గొమ్మరొ తామరపాకును, గుమ్మరిపురుగులను బరమగురువులు సుమ్మీ. 88

వ. అని విప్రనారాయణుగుఱించి. 89

క. చక్కఁదన మెంత గలిగిన, రొక్కమునకుఁ గాని వల్లరు మహిని జనుల్
రొక్కములు బోరె లాతని, చక్కఁదనం బేమి చూచి పతిగా వలచితో. 90

క. నవమదనుఁడైన మెచ్చవు, తివిరితి వియ్యాలవు వోడిశలకు వలచితో
ధవళాక్షి వీని ప్రేమం, జెవులకు వలచితివో పిల్లసిగకు వలచితో. 91

ఆ. రమణి యితఁడు తిరువరంగం బేరయకోవి, అనుచు బికిర మెత్తినపుడె జనులు
పిఁడె జేవజేవి విటుఁ దన్నుఁ దలవంచు, కోవఁగవలపె నాకుఁ గువలయాక్షి. 92

ఆ. తొత్తు పేరఁ బెట్టి దొడుకు పేరను బెట్టి, పిల్లిజూవ పేరఁ బెట్టి యిల్లు
వెళ్ళ వేదటంచు మెల్లన ముదుగులు, పొఱి విడుదుడుండుఁ బాటఁ బాట. 93

ఉ. పేపరి యేమటన్న విలు వెల్వదఁ జాలఁడు చేత వంటిమా
దాపరిబుట్టయుక ముదుక ధావళిధట్టిరఁ గాని కాన మో
పేసరి మధ్య నీప్రతిన గల్పనిఁక స్వరిపాటి నోయ్యా నీ
దాసరి నోసరింప వలదా పరివేశ్యలు నవ్వకుండఁగన్. 94

వ. అనినఁ దల్లి కాగడికామతల్లి యిట్లనియె. 95

క. పొది నప్పగుము చేనము బ, న్నిద మాడినకోవ మితనిఁ బెద్భితి నిఁక నా
కొదవపని దీజెలె నిఁక నీ, కొదవరొు యని పల్కఁ దల్లి కూఁతున కనియెన్. 96

ఆ. తెలివ జేను శోరుఁ దెలికకుండఁగఁ గాక, చౌరవ గోనుచు విల్లు చోరవశంబె
పలువఁ బొమ్మటంట బరువటె నాకు నీ, యలువఁ బోఁకఁగోసి యలువఁ జాలు.

క. ఇటుచూడు నా ప్రతాపము, విటులం జోఁపిడుట నాదువిద్య మొదల నీ
వటుఁ జేమి భ్రాంతి నాయా, గృటికిక ధూర్తాలు బెదరి పాఱుచు నుందుర్. 98

క. వెచ్చానకు లేదనఁగా, విచ్చటి కేతెంచి యాతఁ డిచ్చిన మేలే
వచ్చినది లాగుకొనిమతి, చౌచోచ్చ యనిపింతు నిదియు నూమతి మనుచున్. 99

సీ. పసపుఁ బిండియు పగపాలు సూర్పినపూఁత, బొట్టుపైఁ జెంద్రంపు బొట్టు పెట్టి
క్రొత్తకమ్ములతోడి కూనలమ్మ పటంబుఁ, గటి విప్పగా రెండుకట్లు గట్టి
మేలిమి పైడిపాగాల సంగతిని వర్తన, మాడు పెద్దపాదా లమర్చి
కప్పపదొమ్మిద క్రిందుగా జాఱుచనుదోయి, పారి బొజ్జికదుపుపైఁ బొరలఁ బెట్టి
విప్రనారాయణోచ్చాటవిధికి దేవ, దేవి యంపిన మంత్రశక్తియును బోలి
పోలుచును వచ్చె మధుమదాలోల విహ్వల, వివిధమాయాప్రధూత యవ్వేశ్యమాత.

వ. ఇట్లు వచ్చి నిలిచి విప్రనారాయణుం గనుంగొని. 101

ఉ. అల్లునియమ్మగారి కిపు డాఁకలి గాక యింటికేమియుం
జెల్లర వెచ్చపచ్చములఁ జీరలు వంపవు తోడికోడ్క్రా కాం
గ్రెల్లను బంధుగ స్వగవు లీయఁగఁ దాఁకి తలంప నీవు చేఁ
జెల్లఁగ రొక్క మీక ధరఁ బిత్తర వారపతు ల్విటావళిన్, 103

సీ. నీపట్టితిరుదణి నీతిదుమార్గంబు, గణికకు పెండిలంగారు లౌ నె
నీపుట్టఁగోఁచియు నీకావి చేష్టము ల్వార, కాంతకుఁ బట్టుచీర లౌ నె
నీముష్టిగూడయు నీతులపిసరులు, వేశ్యకుఁ బందుగుచేఁట లౌ నె
నీవేదశాస్త్రము ల్నిసంధ్య జపములు, లంజెసానికిఁ బంజాలగము లౌ నె
పెట్ట నోపితివా యొప్ప టట్టె యుందు, పెట్టలేకున్న విచ్చేయు పెందలకడ
మొదల తోయింతులకు నొక్కముడుపె గాక, నీపదాచార మేలయ్య దాసరయ్య

విప్రనారాయణుండు తన పుష్పవాటిఁ గరుగుట.

వ. అని మఱియు ననేకప్రకారంబుల నవ్వటునకుఁ గర్ణకఠోరంబుగా నుచ్చాటనవచనంబుల భర్జించిన నతండు. 104

గీ. వేశ్యమాతయు గతవయోవృద్ధయైన, యిది సురాపాన మొనరించి విట్టివేళఁ
గోఁతికలఁ ద్రావియుండఁ దొల్గుట్టభూతి, మాపపించినయట్టి స్వభావమరయఁ 105

ఉ. శుద్ధబుపాత్రురా లిది యశుద్ధపుసూదును పిగ్గొకంత శే
షుదతలీలఁ జాలఁ బరుషోద్ధరణంబుల బూతు లాడెడుం
బుద్ధి గణింప నిశ్చ్యదలి పోవుట కార్యము పోవకున్న నీ
వృద్ధపిశాచికి న్వలయు విత్తము నాకది యొందుఁగల్గెడిన్. 106

క. రూకలుఁటఁ గోకలుఁట మఱి, యూకలు పోకలుఁట గొజిములుఁట యవినాకు
న్లేకుండుట తథ్యంబుఁట, పోకుండుట నీతిగాదు బద్ధిఁ దలంపన్. 107

వ. అని నిశ్చయించి. 108

చ. కరమున బ్రానికుండికయుఁ గంబళి మంపముసందుజంకపైఁ
బరిపపుగూడయు న్గొని తపోయునివాసము నిర్గమించి రొ
వ్వరు దనుఁజూతురో యనుచు వంకమునుం గిడి వ్యాప్తుఁడై
యరిగె నతండు పంచశరువల్గులమాటకుఁ దొంట్రిలోఁటకున్. 109

వ. ఇల్లు చనియుం గొక్కతరుమూలంబున నాసీనుండై యతఁడు తన మనంబున. 110

ఉ. జనని ధనాశ నిట్లు విరసంబులు నన్నని పెక్కఁగోలట
ల్వినదు సుమీ యొకింతయును వీనుల నప్పుడు దేవదేవి యా
ద్యవిత యొకింత గాసిగను నవశ్యముఁ దల్లిదల్చి నన్నుఁ బి
ల్వను పెలిఁ బుచ్చెనో మదిఁ గలంకము మానుపఁ దానెవచ్చెనో.

వ. అని మఱియును. 112

క. అరతిఁ బ్రేమ గల్గిన, వారితిలకంబు రాదె నావెంట నె వే
దారితి యింక కంబర, మైరేతిఁ దరించునట్టినల పెద్యోదయమో. 113

గీ. పతికిఁ బతికి సమానమై జరగకేని, నిరయమున లేదు వలపంత నిగ్రహంబు
పతికిఁ బతికి సమానమై జరగకేని, స్వర్గమున లేదు వలపంత సౌఖ్య మెన్న. 114

చ. తలఁచిన నిద్రరాదు తలిదాకొన మోపలఁ జేర నెవ్వనిం
గిలిచిన గుండె జల్లుమనుఁ జేరుప మనఃపరితాపవేదన
ల్నిలిచినచోట నిల్వ ధృతి నెక్కొన దక్కట రంగరంగ తా
వలచినయింతిఁ బాయునగ వద్దుసుమీ పగవారి కేనియున్. 115

ఉ. సున్నని బాహుమూలములు మాత్న సుధారస మొల్కఁ బల్కులుం
దిన్నని మేనుదీవయు మసించినసిబ్బెపుఁగక్కుగుబ్బలు
గన్నుల నవ్వునెమ్మొగముఁ గన్నులఁ గట్టినయట్లు నాకు నా
మున్నది నామతిభ్రమణమో మరుమాయయొ కొమ్మనైజమో, 116

తే. లాలనముఁజేసి మన్మథకేళి నేఁడు, కుసుమకోమలి యెవ్వనిఁ గూడుకొ
యతఁడు దొలిజన్మమునను శ్రీహరిని మైఁడి, ఘనపుములఁ బూజచేసిన పుణ్యతముఁడు.

గీ. అతివ వైష్ణవమతిరహస్యమునఁ జాల, బరిచయముఁ గన్నయట్టిప్రసన్నురాలు
శూద్రసంపర్కమున కెలచొచ్చు మరల, నిద్యకిట్టి నింతిప్రౌఢయున వచ్చుఁగాక 118

మ. తతి నాశ్లేషదు లెప్పుడు ధనము చేతంగల్గ నరించుపు
ణ్యతపశ్శాలికిఁ గాక నిర్ధనునకున్ సాన్నీ కేల సిద్ధించు నా
పతిసంపర్క మవక్రవిక్రమవిరాజద్రాజదోర్దండమం
డితసామ్రాజ్యధురాటి చేరఁ జను నే విశ్వాగ్యదామోదరున్. 119

క. ధనమూలము జగమంతయు, ధనవంతునిఁగాని వేశ్యతల్లి దరిద్రున్
దనకూఁతుఁ జేరనీయదు, ధన మేందది దాని కొసఁగఁ దథ్యం బైనన్. 120

సీ. ముసిఁడిమ్రాఁకున నైతమును బండ్లు గల్పించి, చెఱకున కేల పుష్పింపఁ దారొ
బూతిగద్దెను నైతమును గంధ మొనరించి, కుందనంబున కేల కూర్పఁ దారొ

బోలము బొక్కస సైతమును బుట్టఁ గల్పించి, శ్రీగంధమున కేల జేర్పఁ దారొఁ
బుట్టక్రోవుల సైతమును జేసె నలిగించి, గేదంగి కేల గల్గింపఁ దారెయు
ధరణి నిరక్షరకుక్షుల ధనులఁ జేసి, విద్యగలవారి కేల దుర్విధులఁ జేసె
బ్రహ్మ నవ కేటి కతని కేర్పరిగ నెంచి, పుడమి వర్ణించు కవులఁ జెప్పెడిది గాక. 121

ఆ. తమరు చేమి త్రివ్వి తల కెత్తి రమరులీ, యుర్వి మనుజులేమి యొసఁగ రైరి
నింగి వారసతుల నిర్మాత్యికలఁ జేసి, పుడమి మాతృభూతముల సృజించె. 122

క. వల్లి గలశయ్యాపిద్రయుఁ, జెల్లి గలఘుటంబునందుఁ జేర్చిననీరున్
దల్లి గలవేశ్యఁ దగిలిన, పల్లవసుఖములును బోధిపల్లవసుఖముల్. 123

క. లతికానలు జవ్వనమున, వితతంబుగ వార్ధకము ప్రవేశంబైనన్
శతకంచుకంబు లూడ్చిన, కృతకఫణుల్ వారసతులు కేవల మరయన్. 124

సీ. ధనముకొప్పిరదండఁ జెమభూతి మున్నట్లు, గంగదరి మొంపలి గాచినట్లు
రసకూపమున వంటె రాకట్టు గలయట్టు, మొగిలిపువ్వున ముండ్లు మొలచినట్లు
అమృతకుంభము వగ్ని యావరించినయట్లు, శ్రీగంధమునఁ బాము చేరినట్లు
తేనెతెట్టకుఁ జుట్టు రానీఁగ లున్నట్లు, పట్టెకంకటి వల్లి పట్టినట్లు
అవని వేశ్యలఁ జేరి శ్రేయస్సులకును, దల్లులనియెడి విఘ్నాధిదైవతముల
విధి విచారము లేక యెవ్విధి సృజించె, వేశ్య రతిసౌఖ్య మెఱుఁగు నే వేదజడుఁడు.

క. లోలత విటుఁడై నందా, జేలా తల్లుల సృజించు నిటు వేశ్యలకున్
గీ తెలుఁగక చెతిచెను విధి, కూళయి గొడ్రాలు బిడ్డకుట్టి మెఱుఁగున్, 126

గీ. బ్రహ్మచర్యంబునకు నంతరాయ మొందదె. జలజముఖి మైత్రియును గొనసాగదయ్యె
వసుధఁ బరికింప నిది సుమీ వ్రతము చెడ్డ, సుఖము దక్క దటన్న వచోనిరూఢి

గీ. ప్రాగ్భవంబునఁ జేసిన పాతకంబు, వతను సంతాప మను పేరు వసుధ వింపఁ
జేయుచున్నాఁడు శ్రీరంగశాయి వగవ, నేల కర్మక్షయం బౌట మేలు గాదె. 128

ఆ. శతభిషగ్వరుండు పశు రౌషధీనాథుఁ, డమృతధాముఁ డిందిరాను జన్మఁ
బట్టి రాజరాజయక్ష్మచేఁ గృశియించుఁ, గర్మ మనుభవమునఁ గాక చెడునె.

మ. నిల దీయుంగము రంగనాథ వరమేని శ్వేఁదజ స్మిహీ
పరిలాగ్ని శ్వసనార్ధతత్వముల సాదఁద్రాశ్య నెమ్మేనఁ బో
ద్యాళిభుర్మాఁబుల నింతి శేత్రములఁ గీరాలాప ప్రాణంబులన్
జలజాక్షేక్షణ మేనిలో నిఱయులన్ సాయుజ్య మొందింపవే. 130

విప్రనారాయణుఁడు పాపన్నివారణమై శ్రీరంగమూర్తిని స్మరించుట.

వ. అని ప్రార్థించి యాపద్ధరణంబునకు హరిచరణ స్మరణం బకరణంబని నిటలతటఘటి
తాంజలియై యిట్లనియె. 131

ఆ. రంగ రంగనాథ రంగేశ రంగేంద్ర రంగశాయియో పురాణపురుష
నీకృపావిధూతి నీబంటుబంటుల, పాదధూళి మీఁదఁ బఱఁగఁ జేయు 132

సీ. అక్షీణ కరుణాకటాక్ష వీక్షణ రమా, రక్షితాపాంగ సారంగవిభుని
బర్హిర్ముఖాహారపశ్యతో హారగరుద్రథ, సార్వభౌమ తురంగ విభుని
కమనీయవత్స మహాప్రభణామణి ప్రభా, రాజిరాజత్తనూరంగ విభుని
బహుముఖబ్రహ్మాండ భాండ కాండాంతిక, రాత రావలి బాహ్యరంగ విభుని
మానసంబునఁ దలఁచెద మన్మథ ప్ర, హార సంతాపితా ధీర చారు ధీర
బృందసహాకేళి ధామ కళిందజాత, రంగ రంగద్విభుని శ్రీరంగవిభుని. 133

వ. అని వేఁడి తలంచిన. 134

సీ. శరణాగతావన స్ఫురణాపముల్ల, సత్కరుణాకటాక్షకింకరకుభుండు
కమలాకుచద్వయ యూవిమలానులేప, కుంకుమలాలి తాంకవక్షోవిభుండు
ప్రపదానితాన తత్త్రిపదానవాధిపద్వి, పదానవాహితాధిక విభుండు
శతకోటి రవివిభాతతికోటిమానితక్షితి, కోటిమానవాధిక ప్రభుండు
శక్తిహీనత వేళ్యామరక్తిఁ బొరలు, భక్తపరితాప ముడుప నుద్యక్తుఁ డగుచు
రంగదాత్మం ప్రభవ రక్తిరంగదంత, రంగ వాంఛాప్రదాయి శ్రీరంగశాయి. 135

సీ. వెడఁదవెన్నుదుటిపై వెదురాకువెరుపుతో, దిద్ది తీర్చినపట్టె తిరుమణియును
నామంపుఁబట్టెలనడుము శుద్ధసువర్ణ, వర్ణమై తనరు శ్రీచూర్ణరేఖ
కంబుకంఠమునఁ బంగరుహాక్షమణులతో, భాసిల్లెడుతులసీపూసపేర్లు
మెఱుఁగారుపాక్కల మెలపుతోఁ, దాల్చినపవ్వాప మగుసొంటిజన్నిదంబు
గ్రొత్తపెన్నూలి మూంజిఁ గీల్కొలిపినట్టి, పసపుఁ గౌపీనమును బచ్చబట్టతడుపు
నమరఁ జీన్నారిచిలుతపాయమున మున్ను, జగతి బలి వేఁడినట్టి వేసము ధరించి. 136

క. హారమణిఖచిత మగు బం, గారపుఁ దనగిన్నె వారకామిని కొసఁగక
శ్రీరంగ దివ్యధామ ని, వారుఁడు స్వయమర్థచోరుఁడై కొనిపోయెన్. 137

శా. కల్యాణైకనిదాన దానవజనఘ్న స్తోమసత్కారితా
త్రిశ్వేంద్ర ప్రవితాన తానవయుత శ్రీవృద్ధజః పోషితా
పాల్యాశాపవదీన దీనజనరక్షా శాహరోద్యూతికా
సల్యాగర్భనిదాన దానవ కశాచార్యాన్వయగ్రామణీ. 138

క. భక్తతురంగమ జనకవ, ముక్తాభవనార్గళవయాళి యాత్రావేళా
సక్తాంక గౌతమముని, గార్హస్థ్య పాదపాద కమల వినోదా. 139

మాలినీవృత్తము. ఉచితసుఖతరంగా యుద్ధధీరాంతరంగా
పదవిమలితరంగా భవ్యతేజోయుగంగా
విదితకపితురంగా విద్ధమాయాకురంగా
ప్రదరవిధినిషంగా భక్తభవాముషంగా. 140

గద్య.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర శ్రీరామచంద్ర
కరుణాతరంగిత వైభవ సారంగనృసింహ మంత్రిపుంగవతనూభవ
పరిచితభగవద్భాగవతకైంకర్య విధాన తిమ్మయాభిధాన
ప్రణీతంబైన వైజయంతీవిలాసం
బను మహాప్రబంధంబు నందుఁ
తృతీయాశ్వాసము.

వైజయంతీ విలాసము

అను

విప్రనారాయణ చరిత్రము

చతుర్థాశ్వాసము.

క. శ్రీత్రిభువన నుతకీర్తీ, పాత్రావనయుత ప్రపన్న భావవిరాజ
ద్గాత్రపరిచారికాధిక, చిత్రితమునిచిత్తధామ శ్రీరఘురామా. 1

వ. అవధరింపు మట్లు దేవదేవిగృహంబుఁ బ్రవేశించిన పతితుం గనుంగొని యవ్వేశ్యమాత
యిట్లనియె. 2

ఆ. ఎందునుండి వచ్చి తెవ్వరాయనవు పేరెద్ది యిటకు రాఁ బనేమి యనిన
వేశ్యమాత కనిరియె విజన కాలత్రియిఁ గృపిపటుండు శాంబరీపటుండు. 3

ఉ. ఓయలివేణి యిప్పరిసె యుండుదు సమ్ముఁడఁ గాను విప్రనా
రాయణమూర్తి శిష్యుఁడను రంగఁ డటందురు పేరు మీకు నేఁ
డాయన పంపినాఁ డొకయనర్ఘ్యమనువస్తువు కొమ్మ యందుకొ
మ్మా యని గిన్నె నిచ్చె పెదమాయల జెల్లికి లంజెతల్లికిన్. 4

చ. పతితము బ్రహ్మరుద్రసురసంయమిముఖ్యుల నాత్మమాయ మో
హితులుగఁ జేయుపాము వెలయింతివి మోహితఁ జేయ లేక ప్రా
కృతజనువట్ల తాను దనగిన్నె నొసంగను బంటుకోవ నై
మతికరి వేశ్యమాత పెదమాయ లకేయుల విఘ్నమాయఁకున్. 5

వ. ఇట్లు గిన్నె నొసఁగినఁ గైకొని ప్రమోదమానమానసయై యతని నంతర్గృహంబునకుఁ
దోడ్కొని చని నూత్నరత్నకంబళాస్తరణంబున సుఖాసీనుం గావించి. 6

సీ. జాలవల్లికతోడ బాగాలుఁ జెల్ల, నాకులను గైరవల్ల గంధాక్షతములుఁ
గప్పురముఁ బైఁడి పెంగుల దుప్పటియును, నెదుటఁ బెట్టిన నవ్వటుఁ డిట్టులనియె.

క. ఓ కామిని విడె పేటికి, మాకు సదా బ్రహ్మచారి మహీనిధి మీరు
వ్వా కొనఁగ రాదు మేమున్, గైకొన నుచితంబె యనిన గామిని పలికెన్, 8

క. మీ రొల్లకున్న మీయయ్య, గారికి నిందనిన నరేఁదు గటికాంచికతో
వారికి నిచ్చుట మాకప, చారము వారలును బ్రహ్మచారులు గారే. 9

వ. అనిన వేశ్యాంబ వటున కిట్లనియె. 10

ఉ. మజ్జితి వోలె మాపదుచు మార్మపలన్ జలికింపఁ బూని నీ
పెజ్జితవాలు మానవని కేర్చు నిటాడఁగ నింటనుండి దాఁ
జెజ్జునఁ గోపగించుకొని చెప్పఁడు చేయఁడు లేచి పోయె మీ
పెజ్జియగారు మంచిగురువే కలిగెం జను పెట్లు చెప్పనో. 11

చ. అలుకలు చాలు రమ్మనవయా యయగారిఁ దమమ్మ కింత బు
ల్పాటనుఁ బనేమి తాఁ దొలఁగి పోయినయప్పటినుండి పిల్ల యుం
బలుకదు మమ్ముఁ గూడి పెనుబెందుగు చేయ దిదేటి కింటిలోఁ
గలహ మటంచుఁ బల్కు నలకైతవమాణవకుండు దానితోన్. 12

క. జే రమ్మనిన నచ్చునె, మీరలె పిలువఁదగుఁ గాక మీయల్లునిఁ దో
తేరఁ దగువారిఁ బంపుఁడు, మీ రెఱుఁగనితగవు గలదె మేదినియందున్. 13

క. నావుడు నవ్వేశ్యాంబిక, యావటుని జూచి పిలువనంపఁ గదే మా
యావి యతేఁ డింత కేరయెడఁ, బోవుకో తావెఱుఁగ నింటకుఁ బోదునటన్నన్. 14

ఉ. ఏరయెడ కేల పోవునతఁ డెవ్వరికైనను జిక్కువాఁడె తా
నాయన మీకు నీవలకు వచ్చినయప్పటు బిద్ది దా సుఖో
పాయత నున్నవాఁడు శ్రుతిపాఠము సేయుచుఁ దోఁటలోన నే
మాయయగారటంచు నలమాయలమారి చనెం దటాలునన్. 15

క. దయ యెటువంటిదొ రంగే, శయునకును దానుపై నిజశ్రీపాద
ద్వయిఁ దద్వేశ్యాగారము, గయకంటెఁ బవిత్రతంబుగా నొనరించెన్. 16

గీ. ఆటుల వటుఁ డేగనంత నక్కుటిలమతులు, పసిఁడిగిన్నియఁ జూచి యుప్పొంగి లేద
బిట్టువస్తువు మనలఁ గనట్టుబట్టి, రీతివలె నున్నయది దీనిరీతి యనుచు. 17

క. చెన్నారు పసిఁడిగిన్నియఁ, గన్నారం గనియు నమ్మకక్క పరీక్షార్థం
బన్నారీమణు లప్పుడది, సొన్నారిం బిలిచి తెచ్చి చూపించుటయున్. 18

గీ. అతఁడు నది దాఁటి దానిపై నితత మైన, కంఠ చంద్రకాంత మణి విలాసంబువలన
దేవదేవునాట పలికియుఁ బలియునట్లు, గిన్నె మేలైన దిది పదార్థ్యమ్మె పసిఁడి 19

క. మీ చెలఁది కూడఁ బెట్టిన, కోటి చెలఁ జేయుందుకొంటికో మీ కడకో
కోపాటునఁ బడిరో చిటుల్, తా బెట్టిరో యనిన వేశ్యతల్లి యతనితోఁ బ. 20

గీ. మా దేవదేవి సహోదరియును దాను, విభులేకుఁ దగు వోడ్రనృపతిఁ గాంచి
యాతని కెదుట గీతికావళుల్ వినిపించు, నవ్వేళ నారదవేషి యొకఁడు
నృపతికి గిన్నెఁ గానుక చేసి పాడగన్న, సంగీతవిద్యాప్రసంగవేళ
వచ్చి నదగుట నవ్వును మతి వాఘుండు, ను చితజ్ఞుఁడై మాకు నొసఁగెనవిన
దానికి పటోస్తులను నట్ల తప్పకయును, వాఁడు మెయికోని యేదారి యూఁడు మీకుఁ
గోరిన పదార్థమని తాను వారిఁబోగడి, బాహిరంబున నాపక్కలో హాయుండు. 21

వ. తదనంతరంబు. 22

క. ఈ దినము గంధ మునిడి యూ, నాడింధము నవిచి కజనవి మతితో నో
చేడియ యిన్నాళ్లుఁగను, బోడఁడు బంగారు పెట్టెపోఁ బరికింపఁ. 23

గీ. ఇంతిబంగారుగిన్నియ సంతరించు, వాఁడు దీనికి జోడైన పైఁడిపళ్ళె
రంబు చిట్టిపాటిగిన్నెలు చెంబు సంత రించకుండునె కో యన్న రయుందుకొమ్మ. 24

గీ. సుందరుడి పేర నగరానసుండు నితని, తండ్రి లక్షాధికారి యాతఁడు గడించి
నట్టిసొమ్ములు గాఁబోలునట్టి వెన్ని, గలవో యన్నియు నొయ్యన వలయుఁ గొనఁగ.

వ. అని యతని మగుడం బిలువం దలఁచి. 26

విప్రనారాయణుం దోడ్తేర వేశ్యమాత కావేరిం బుచ్చుట.

క. శ్రీరంగఁ బంపుద మెం మన, గారిం బంపుద మెం యంబికం బుత్తమెం కా
వేరిం బంపుద మో యు, ల్లారిం బంపుద మెం యని తలఁచి వారలతోఁ బ. 27

క. అరయ సమయోచితవా, చారచన ప్రౌఢి మిగుల నడిపన్నది కా
వేరియ కంచెనపనిఁ గడి, దేరినయది పంపవలయు దీనిని యనుచున్. 28

సీ. గనుకించు చమరివాలము లోనఁ గీలించి, యుప్పరంబుగ నోరకొప్పు దిద్ది
నాభి నామంబు నెన్నదుమఁ గస్తురిరేఖ, మోనుగాఁ బాపట మోయఁ దీర్చి
తాటంక వలయమధ్యమునఁ గెంపొవపుప్వు, లవతంసకముగాను మాత్రుకొల్పి
మడుఁగుఁ జెంగావిపావడమీఁద వలివట్టు, చీర కుచ్చెలు జేలఁ జిఱుఁగట్టి
మెఱుఁగుఁదీఁగెయుఁ బెద్దముక్కఱయుఁ బెట్టి, దండతాయెతులును సందిదండ లునిచి

కేల గాజులు గాదె సరాలు కోసి, ప్రేమఁ గైసేసి యద్దానిఁ బెంపు చేసి. 29

వ. అప్పు డమ్ముదుసలి యిట్లనియె. 30

గీ. ఏడువకు కోపగించుకొం చిల్లు వెడలి, పొమ్మనిన నట్టు దాపరికోడ పోయి
తోఁటలో మున్నవాఁడటఁ బోఁటి నీవు, సమ్మతిలఁ బిల్కి యతనిఁ దోడ్తెమ్మటన్న.

క. అమ్మాటకు నది యిట్లను, సమ్మతి కాకేమి పిలువ సమ్మతి గాదా
రమ్మనియంటేఁ జాలును, బమ్మఁడు నా వెంటఁ బెద్దపరుగున వచ్చున్. 32

క. వలపుఁ గలయంటు గానికిఁ, బిలుపే దేవేంద్రపదవి ప్రియురాలు దను
న్బిలిచె ననువార్త విన్నను, నిలిచినచో నిలువ నేర్చునే నిముసంబున్. 33

వ. అది యెంతపని యిప్పుడే తోడితెత్తునని చని యవ్విప్రనారాయణుం గనుంగొని
యిట్లనియె. 34

గీ. దొంగవలె వచ్చి యిచ్చట దొంగినావ. దేమయా బావగారు పెద్దామె కోప
గించినందులకా బళా మంచివాఁడ, వేమ నందును ముసలాపె యేవివేకి. 35

ఆ. అప్పు డిల్లువెడలి యటు వీధికై నీవు, పోవ దేవదేవి పొగిలి మిగులఁ
దల్లిఁ గోపగించి తమరిఁ బిల్వుమటంచు, నంపె నన్ను నీవు నంతలోన. 36

ఉ. ఎక్కడఁ బోయితో యెఱుఁగ కేను వెంటనె వచ్చి యప్పుడే
దిక్కున నిన్నుఁ గానక మది న్వెఱగందుచు దేవుఁడాన నీ
చిక్కుర మెత్తుచో నలువపిల్లలవాండ్ల నిఁకనేపు నీ
యిక్కువ లన్నియు న్వెదకి యే నిటవచ్చితి లేచి రావయా 37

వ. అనిన నతం డిట్లనియె. 38

క. రమ్మనెనా మఱి యేమనెఁ, బిమ్మట నీయక్క నీకుఁ జెరుమాళ్ళా నే
యమ్మ నదల్చెనె యాఁబిడి, సమ్మతి నే వచ్చినానొ సకియరో చెపుమా 39

క. మీయక్క పిలువుమనెనో, మీయమ్మయుఁ బిలువుమనెనొ మృష లాడితివా
మీయక్కతోడు నీకుఁ, మీయప్పకుఁ దప్పుదపు సుమీ కాదేని. 40

క. అని మఱియుమఱియు నిట్లడి, గినమాటలె యడుగఁ బ్రియసఖీవార్తల నా
తనతం బునరుక్తముగా. మినువడి కాముకులమదికి వేడుక గాదే. 41

విప్రనారాయణుండు మరల దేవదేవియింటికిం జనుట.

క. మధురములు సకులవలపులు, మధురంబులు సకులముద్దుమాటలు మిగులన్
మధురము తావలదివసతి, మధురములు తదీయమాతిమాటలు మఱియున్. 42

వ. ఇవ్విధంబున శపథపూర్వకంబుగాఁ దన్ను వదలిన విప్రుడున్నంత వినయసంభ్ర
మంబున గంభీరవాగ్విజృంభణంబుగా వాకంఠధ్వని యిట్లనియె. 43

క. మాయక్క పిలువుమనియెను, మాయమ్మయుఁ బిలువుమనెను మాయయ్యతోడే
మాయింటికమ్మయనే, నే యింకఁ బదవయ్య యేల వేడెద బోరలన్. 44

వ. నావుడు నతండు తన మనంబున. 45

క. రమ్మనక పోదు తాళ్ళు, రమ్మధికము దేవదేవి కది వహాజంచే
యమ్మపలి చేరజమ్మది, రమ్మనెనమాట నమ్మరా దప్పటికిన్. 46

ఆ. మునలిదానిమాట నెసనమ్మి పోరాదు, పోవకుండ రాదు దేవదేవి
రమ్మనంగ దీని కెమ్మియునుండఁగా, ర్యమ్మలంచు సంశయమ్ము నొంది. 47

సీ. దైవయత్నము లేక నెందవు శుభాళు, ధమువు దైవంబు బరిహరింపంగ రాదు
ప్రాణి ప్రారబ్ధకర్మంబు దీనికేమి, కొంత కైవట్టు గానిమ్ము టంచుఁ జనియె. 48

వ. ఇట్లు చనుదెంచినయతనిం గనుంగొని దేవదేవి యిట్లనియె. 49

ఉ. అరయె మకేమి మంచి గురువాయయగారవె యట్లు పోదురా
మాయలవానికి వ్వలపు మాయ మటన్నది నిక్కమయ్యెము
న్యాయమ యేమటన్న నగవై విమదుందురు గానిపాటిగాఁ
జేయరు శాంతి దాల్చి గుణశీలుర మీరలుగంగఁ జెల్లునే. 50

క. నాపేరఁ బెట్టి నిన్నును, నీపేరం బెట్టి నన్ను నిష్ఠురములు నా
నాపరుషము లాడిన నే, లోపలిలాహిరిజనంబులోఁ జరియింతున్. 51

క. మొదలె నీవవెత్తి యటుపై, మదిమది నెపఁ దప్పి కోపమున నాడిన నీ
వది గురుతు చేసికొని యరు, గుదువా కేఁ గాక యూనె గుఱుతా నీకున్. 52

వ. అని ఇట్లు దేవదేవి యూరడించినఁ దదీయాలాపంబు చనుదెంచి యిట్లనియె. 53

ఆ. నవ్వు చేసికొంద్రు నామాట కలుగరు, వృద్ధటంచుఁ బెద్దపెద్దవారలు
దేవరట్లమీరు శ్రీవైష్ణవులు మాయ, నజమాట లెగ్గు పట్టఁ దగునె. 54

వ. అని యివ్విధంబున వృద్ధవేశ్యాపి యతిశాంతురాలై సాంత్వ వచనంబులు పలుకరి
గనుంగొని యతిండంత రంగంబున నది యంతయు దేవదేవికిఁ దనయందు దనురక్తి
గలుగుట నెఱింగి వ్రతిక నతిక్రమింపలేక ప్రియోత్సులాడుటగా భావించుకొనియె.

క. కేవలవైరాగ్యభ్రాంతుఁడు, భూవలయము దిరుగఁ గన్నపోలిక వసుఁడై
తావలచినట్టివానికి, స్త్రీ వలచినట్టులుండుఁ జిత్తములోనన్. 56

వ. అవధరింపుము. 57

గీ. విటకిభామణిదైనయవ్వటుకిభాను, జేకిని పంపెంగనూనియు సెలఁగి శిరసు
అంటెఁ గేడ్డోయి తాళంబు లతికయిల్ల, బోడితలమీఁదఁ దాండవం బాడు చుండె

గీ. ఇప్పినంబున శిర సంటి యుంగమర్ద, నంబు గావించి మావచూర్ణంబుఁ బ్రామి
మజ్జనం బార్చి చెంగావిమడుఁగు లిచ్చి, నామములు పెట్టుకొనఁ జేసి ప్రేమ వరిని.

గీ. గంధకర్పూరకస్తూరికావిలేప, నాదుల నలంకృతునిఁ జేసి యువలఁ దాను
శిరసు మజ్జన మాడి వల్వరుస వన్ని, దీర్చుకొని తన్మనోవాంఛ దీర్చ వంత. 60

బంగారుగిన్నె లేదని యర్చకులు జియ్యరున కెఱిఁగించుట.

మ. అట రంగేశ్వరువర్చకు ల్నియతి మాధ్యద్దివ మధ్యాహ్నము
వ్వటినై వేద్యము వేళ దేవళములో బంగారపుంగోర నె
వ్వటివోఁ గానక చంచలాత్ము లయిలో బల్మందవం బాదిగాఁ
దటసంస్థానము లెల్లఁ జూచి యటుపైఁ దత్పాత్రి లేకుండినన్. 61

గీ. వారలును దేవళపుటధికారి నైరి, జియ్యగారికి విన్నవించిన నతండు
నదరిపడి లేచి మతియును వెదక వలయు, పట్టరసిరియుండుఁ గానక పరితపించి. 62

క. గిన్నె యిట నున్న దేవర, సన్నిధి నేఁ గంటి వింతజను లీలోనే
కన్నపు దొంగలువచ్చిరి, మిన్నక యీలోనివారి ద్రుంగి రటంచున్. 63

క. బడిపనులవారి గొల్లల, గుడినంబుల జంగవరుసఁ గొని చేకొలఁదిన్
బడిమారెఁ ద్రిదండంబున, నెడమఁగుడి వ్వారసింహ మెత్తినరీతిన్. 64

గీ. ఇట్లు గోలాహలంబుగాఁ బెట్టఁ బెట్టి, వీఁక నందఱ నచట మెయ్యాఁక జేసి
యుమ్మర మ్మైనయాతివేరమ్ము మదికిఁ, బుట్టి యతఁ డేగఁ దలవరికొట్టమునకు. 65

సీ. కొన ముక్కుపైనుండి కనుబొమ్మలకు వెళ్ళు, నాభినామంబు సన్నముగఁ దీర్చి
చెవిచెంత కొరగవేసిన కోరసిగపందు, తెల్లచెంగులబట్ట పెళ్ళఁ గట్టి
అనుకువేళ్ళను గంధమును నాభినుండి, మూఁపులదాఁక బంగారు పూఁతఁ బూసి
చెలఁగుదిక్కునఁ దోఁక చెఁఱగు మూలఁగ, నీలికాసెచే హనుమంతు కాసె జేసి
తొడవుఁ గత్తులం గుడెలును గదల నొంటి, పోకవీడెము లమర మైచేత కరముల
నొంటరులుగొల్వఁ దలవరి మంటపమున, నధివసించిన దండనాయకునిఁ గాంచి. 66

వ. తీర్థప్రసాదంబు లిచ్చిన నతండు ప్రత్యుత్థానంబు చేసి యందుకొని వెంచేసిన ప్రయో
జనం బేమి యని యడిగిన నతం డిట్లనియె. 67

గీ. అవసరము చెల్ల ముగియ ననంతరమున, రాత్రి పవళించువేళ శ్రీరంగశాయి
యానవాలారగించు పదాలువన్నె, బంగరపుగిన్నె పోయెను బట్టపగలు. 68

క. అపన్నత స్వామికి నిజ, దాసుండ వైనట్టి నీవు తెలపరిపని యా
జ్ఞాపింపఁ జేయఁ గోటెల, లో పొవ్విట్టులైన నిన్ను లోకులు నగరే. 69

ఉ. పోకడ లేదుగిన్నెఁ గొనిపోయిన ప్రముద్దులు నూరు వేశ్యకే
లోకె యుదఁగి యుంద్రు పురిలో వెదకింపుము చీఁకటిం బర
స్థానము నేయకుండ నిఁక సన్నిధి మాకపరాహ్ణ కాలనే
వానియమం బటన్నఁ దగువారలఁ బంపి యుతెండు చయ్యనన్. 70

గీ. ఊరఁ గల్గినయగసాలివారి నెల్ల, నింటికడ్డకి కొండొరు నెఱుఁగకుండ
కేయఁ బిలిపించి శ్రీరంగశాయిగిన్నెఁ, దస్కరుఁడు దీసినట్టిదంబుఁ జెప్పి. 71

క. కంచును రాగియు వెండియుఁ, గాంచనమును మాత్రికాదికము లగునులం
బుంచాణము వారిండ్లకుఁ, గొంచక కొనివత్తు రమ్ము కొనుటకుఁ జోరుల్. 72

క. అట్టియది మాకు నెవ్వఁడు, నెట్టన తెలిఁగించు వానికి నిచ్చెద నేఁ
గట్టినయాదుప్పటి నే, నట్టియెడన్ బ్రచుర మరిని యెన్నఁడుఁ జేయన్. 73

వ. ఇట్లు పట్టణంబునం గల లోహకారకు లెల్లఁ బ్రత్యేకంబుగా రహస్యంబునం జెప్ప
వట్టియెడ. 74

గీ. అందు వేశ్యాగృహంబున హైమపాత్రఁ, గన్న యగసాలిబత్తుఁ డాగిన్నె సుద్ది
చేకతంబునఁ దలవరి కెఱుక చేసి, దనిరెను ఘనమైన మెచ్చుఁ గైకొని ముదమున.

వ. దానికిఁ బ్రమోదమానమానసుండై తలవరియు సమ్మదసాఁ దరుణోదయంబున. 76

సీ. వలదయ్యపత్తి కోజ్జ్వలదండ కాండముల్, ఘల్లుఘల్లు మనుచు మ్రోఁగలఁ జెలంగ
మనుపారఁ జికిలి చేసినవిచ్చుకత్తులు, తపనదీప్తులఁ దళ్తళ్ యనంగ
హనుమదాకృతులు ప్రాసినకంచుటరిగలు, జాళింపుర వళి చే డాలు మించ
నదరుఁ గ్రోవుల మ్రోఁత కదరి పల్లిక్కులు, నాత్తరావముల వాయసము లరుగ
ముందటను గంచుకొమ్ము మిన్నంది మొరయ, జారచోరులగుండియల్ జల్లనంగ
వెదలి కోలాహలంబుగా వేశవాటిఁ, జేరి యప్పట్టణము తలవారి గాంచె. 77

వ. అందు. 78

సీ. ఎఱమట్టిపూఁతచే మెఱుఁగారుగోడలఁ, బై క్రింద సున్నపుఁబట్టియలును
ద్వారబంధమున సింధూరంపుబొట్లును, గడపపైఁ బసపు నక్షత్రలవాలు

భిత్తిభాగమునఁ గ్రొమ్మెఱుఁగుటద్దములు, చూరుల మాంసంపుఁదోరణములు
తిన్నెపై నంబికాదేవిపాత్రింటులఁ, బూజ చేసినమద్యపూర్ణఘటము
గలిగి ఘనసారకస్తూరికామగంధి, గంధపుష్పాక్షతార్చనబంధురాభి
నవకలశభాసిగృహదేవభవనమాది, తేంతిరం శైవయావేశ్యమందిరంబు. 79

దేవదేవియింట బంగారుగిన్నె దొరకుట.

వ. కని తదియబహిర్ద్వారప్రదేశంబునఁ దాను నిలిచి పరివారజననివహంబు నంతర్గృహంబు శోధింపందగువారిఁ బనిచినంజని వారును. 80

క. అందులఁ దగినగృహంబుల, నందున లన్నియును వెదకఁగా నొకచోటం
జందనపుమందసంబునఁ, గుందనపుంగోరఁ గాంచికొని చనిదానిన్. 81

క. తలవరియెదుటం బెట్టిన, నలవేశ్యఁ దదీయమాత నగ్గిన్నియ జీ
య్యలకదనం గొని చనఁగా, నలనామణితల్లి వారలకు నిట్లనియెన్. 82

క. ఇటులేమి యెఱుంగ మేమియు, నిటుఁ దొక్కఁడు గిన్నె మాకు వేడుకతోఁ దా
నిటఁదెచ్చి యిచ్చి యుంటను, నిటుఁడై యున్నాఁడు దగ వివేకింపవయా. 83

వ. అన విని యత్తలవరి యతనిం దోడితెండని నిజభృత్యులం బనిచినం జనివారలు తదీయశయనాగారంబున నున్న యవ్విప్రనారాయణుం గనుంగొని. 84

క. దండము దండ మిదెవ్వరు, తొండరడిప్పాడులు గిన్నెదొంగ సాక్షో
రండిట వేంచేయుం డిదె, దండమిడ నచ్చినాఁడు తలవరి మీకున్, 85

తలవరి విప్రనారాయణుని గిన్నెతో జియ్యరు కప్పగించుట.

క. అని బహువిధముల పోల్లుం, దనముల నాడుచును దొంగనాసామిని
గొబ్బున వేంచేయుం డనుచును, జని యాతనిం జియ్యగారి సమ్ముఖమునకున్. 86

వ. తోడ్కొనిచని యత్తలవరి వారల నక్కనకపాత్రంబుతో జియ్యల కొప్పించిన నతండు వేశ్యం గనుంగొని యగ్గిన్నియ మీకు జేకియుండెర నెఱింగింపుమనిన నవ్విప్రనారాయణుం జూపి యది యిట్లనియె. 87

సీ. ఈదాసరయ్య తా నేఁడాదినుండి. మాదేవదేవికి నిటుఁడై వసించుఁ
దోఁటలో భిక్షమెత్తుచుఁ బ్రసాదముచున్న, వాని నింటికిఁ దెచ్చె వలపుచేత
వెదురు పెట్టుమగాని యెఱుంగ మీతని వంకఁ, బడెదు బియ్యము స్వయంపాకమునకు
వెన్నఁడు విడెమైన నియ్యపటంచును, వేమను గోపించి యిల్లువెడలి

పొమ్మనిన నప్పోయి యొక చిన్నబ్రహ్మచారి, చేత గిన్నియ యిచ్చి తెంచె వానిఁ జేరవి
శిష్యుఁ డనియెడుఁ బరామర్శించుఁ డనిన, విప్రనారాయణుండు సభావితతి కనియె.

క. నా కిక్కడి శిష్యుఁడు నే, నీకాంగిని తెప్ప తెలియుఁ డిది నిజమైనన్
శ్రీకాంతుని గిన్నియ నే, నీకాంతకుఁ దెచ్చి యిచ్చు టిదియును నిజమే. 89

క. ఈమాటే గుఱిసేయుఁడి, యేమాటలకుం బనేమి యిఁక నావుడు న
జ్ఞామాతమాటలకు నే, వ్యామాత పరోపచేతిరై యిట్లనియెన్. 90

గీ. రంగఁ డను పేరు సైత మెఱుంగఁ జెప్పి, యున్నవాఁడను శిష్యుఁడఁను జేపటంచు వచ్చె
పతినిఁ గడు గట్టిచేసెను వసువుదొంగ, కొదగుతీ కల్లతో నిజ మెట్టుకోఁచు. 91

క. తనవంటి పిల్లసికయే, తనకుంబలెఁ దులసిపేర్లు తనవలె నీ చా
దినతిరునామము రూపే, తనివంటి దొకింత నలుపతిం దరయుంగన్. 92

ఉ. పతి పదలించిపం బదుకువాఁడు భయంపడి యేదఁ జెప్పుకో
తొడిఁబడవంచు వాని నిటుఁ దోడ్కొని చేరక తాను వచ్చి యీ
గడుపరిదొంగ మమ్మొడియఁగట్టెడు శిష్యుఁడు లేఁడటంచు మున్
నుడికెద దృష్టము ల్పలుక కొండొక శోధన దీని కిమ్మియున్ 93

ఉ. తెలుపల మే మెఱుంగుదుము తెల్లని కెల్లను బాలటంచు మి
ట్లరయఁగ వేద్కఁగాఁడయి యుపాయమునం తెలిశానిచే ముమ్ం
జెతిచెను బాయఁ బెట్టియిలు చేర్చను దేవరస్వామ్ముఁ దెచ్చియీ
యుఱవనివాళ్ళి యింతయురి యోవని కావక పోసపోయితిన్. 94

క. అని యిట్లు దేవదేవిజ, వనివాక్యమ్ములను విప్రనారాయణుఁ డా
డినమాటలు విని విద్వ, జ్జనముల వజ్జయ్య ధర్మపథిఁ గూర్పించెన్. 95

వ. ఇట్లు గూడిన విద్వత్సభాజనులు గొందఱు విప్రనారాయణుం గనుంగొని. 96

ఉ. పటుఁడవటె యగ్రజన్ముఁడవటె వైష్ణవుఁ డౌవటె తాను గ్రమ్మఱ
న్నిట్టుఁడవటె దేవతాధనము వేశ్యకు ముచ్చిలి యిచ్చినాఁడవటె
యిటువలె నాను భ్రష్టుఁడు హరీ జగదీశ్వర రంగ రంగ యీ
కుట్రలునిచేత వైష్ణవులకుం దలవంపులు చేసె దిక్కులన్. 97

మ. అభియాతు ల్మొద లీమతంబునకు మాయావాదు లాక్షేయదు
ర్వ్యభిచారం బది మేరువంతయున మాయాన్నిర్ధ్య లేదంద్రు పె
ల్లభియోగింపుదు రన్యదుష్కృతము గోరంతైనఁ గొండంతగాఁ
బ్రభువుల్ హాస్యరసప్రియు ల్మనల నీపాలైన మన్నింతురే. 98

వ. అని యిట్లు మాధిరాను ఆయిన శ్రీవైష్ణవజనంబులు మనంబుల ఘనంబగు భేదంబు
బొందుచుండ నవ్వుల నితరమతంబులవా రతని నుద్దేశించి. 99

ఉ. చోరుఁడనంగ రా దొరులసొమ్ములు ముచ్చిలినం బ్రసన్నునిన్
జారుఁడనంగరాదు పెలుచం బరకాంతలఁ గూడ నీ దవా
చారుఁడనంగఁ గూడ దనిశంబును వేశ్యలతో రమించినన్
బోరన మీర లీతనికిఁ బూనుఁడు బ్రహ్మరథంబు వైష్ణవుల్. 100

వ. అని పోల్లింకవను లాడుచుండ రాపతుయుంబున జియ్యరు సభాసదుల కిట్లనిరి.

గీ. పరఁగ దేవరసొమ్ము దేవరకుఁ జేర, దొంగ దొంటు వోయిసేమి యనంగఁ జెల్ల
దరసి శిక్షింపఁ దుండిన వాత్మ్య పదిలే, పదదు గావున ముచ్చు శిక్ష్యుండు కావలయు.

సభాసదులు విప్రనారాయణునకు శిక్ష విధించుట.

వ. అని మఱియు వేశ్యాంబపలుకులును విప్రనారాయణు వాక్యంబులును సభాంతరంబున
సవిస్తారంబుగా వారలకుం దెలిపి ధర్మంబు లెట్లుండునని వారలు దమలోన. 103

గీ. పెట్టలేదని తర్కించునట్టి విటుని, వేశ్యలూరక పిల్తురే విత్తమీక
హేమపాత్రికఁ జూచి కాకితనిపట్టె, నామనులు చూచి పిలిపించినారె మరల.

క. ఏఁటికిబట్టి వేదుక, కాఁడై యుఁతడింట నుండెఁగాని యుతరుఁ డే
వాఁడు ల్లేఁడని యూవ్రూ, బోఁడి యనిరెు వితఁడు నట్ల పొందుగఁ జెప్పెన్. 105

క. ఈయర్థంబున గిన్నియు, నీయన యూవలయుఁగాని యుతరులకు వృథా
రోయుడఁ బనేమి యదవద, నీయక యిది ధర్మమని వచింపుఁడు పెద్దల్ 106

గీ. ఏవ్వరేనియుఁ గొనిపోయి యూక గిన్నె, వదలిపోవదు వారింటికదుఁ దానె
యొరులు గొనిపోయి యొసఁగఁ బ్రయోజనంబు, గలుగ దటుగాన నితఁడీవలయు గిన్ని

ఉ. కొంచక లేయునుంబవలు గోవెలకేఁతడు పువ్వుదండ ల
ర్పించు వైపంబునం బ్బరిచరింపుచు నుండినటుఁడి యయ్యు జే
పంచను బొంచి యగ్రకులు వద్దఁ దొలంగిన పండు చూచి లం
కించఁగ నోపునే పసిఁడిగిన్నియ పంకయమేల దీనికిన్. 108

వ. అని నిశ్చయించి యవ్విప్రనారాయణునందుఁ జోరత్వం బాపాదించి సభాసదు
లందఱు జోరత్వంబున వర్తిలంగ జియ్య కెఱింగించిన విని యతండు దీనికిందగు
శాస్త్రియట్లుండునని వార లిట్లనిరి. 109

ఆ. ధనముఁ గొనుటయొండెఁ దలఁగొట్టుటయొండె, బాలయింటి వెడల నడుగుటొండెఁ
గాని దంపఁదగిన కార్యంబుఁ జేసినఁ, జంపఁ దగదు విప్రజాతిఁ బతికి. 110

క. అని విజ్ఞాపితేశ్వరునిక, ధనమున్నది గాన బట్టిశాస్త్రి యొకట్టి యీ
యాన కొనరింపందగు న, య్యనువునఁ జేయించి పంపను గొండెదనకు. 111

ఆ. ధనము పెరయ లేదు తలముణ్ణి గొరిగించు, కొన్నవాఁడు గాన సున్న తలఁపు
ఉడిగి నీవు వెడలనవదు టెని శాస్త్రోక్త, శిక్ష యితని కిట్లు సేయుఁడనుచు 112

శా. ఈమాడ్కి న్గుడిజియ్యతోఁ దపథవాంశ కోత్కిగా నాడఁగా
నామాట ల్విని దీనవక్త్రమువదనుండై విప్రనారాయణుం
డీమే జెటికి రంగనైనఁ దివిర నమ్మెన్నారైన మున్నింతురే
సీమన్ సిద్ధము నాదు దేహము విపజ్జింతు న్మారిప్రీతిగన్. 113

వ. అని యిట్లు తనత్యాగంబునకుఁ గృతనిశ్చయుండై. 114

సీ. అరియు శీతాంశుసోదరియును వజ్రంబును, వాలు విల్లాలుఁ గోల్యాలు నగుచు
హారుఁడు పందజకులేశ్వరుఁడు నాగరుఁడును, దేహంబు వాహంబు గేహ మగుచు
నరుఁడు కంసత్రస్తాపరుఁడును మరుఁడును, మిత్రుండు శత్రుండు పుత్రుఁడగుచు
హేమంబు శిఖిపింఛదామంబు నామంబు, పొంబట్టుఁ దలచుట్టు బొట్టునగుచు
గౌస్తుభమణివరంబు గంగాసుధరంబు, సొంపుపతకంబు పాదంబు సొంపునగుచుఁ
దెలియ నేదేవుఁడా దేవు నిలిపె నాత్మ, రంగనాథుఁ ద్రిలోకకాంత రంగనాథు.

వ. ఆ సమయంబున. 115

శ్రీరంగనాథుడు సభకు విచ్చేయుట.

సీ. నికటాక్షకశిభాను లోకట సహస్రమా, కరముల శంఖచక్రములు మెఱయ
శ్రీకాంత వక్షస్స్థలి కౌస్తుభంబున, బంగారుప్రతిమ నాఁ బ్రతిఫలింప
ఛత్రాయమాన శేషఫణామణిప్రభ, దినవాథదీప్తులఁ బొనుగుపఱుప
వాయుభక్షణము నీశ్వరులు సురలు పంక్తి, పరిసేవింబులకును శిరసు లొగ్గ
వాసవానలయమదైత్యవరుణవాయు, వైశ్రవణశర్వగీర్వాణపతులు గొలువఁ
గరుణఁ బ్రత్యక్షమయ్యె భక్తప్రజాంత, రంగవాంఛాప్రదాయి శ్రీరంగశాయి 116

సీ. రథబిల్లుదివ్యదుందుభినినాదంబులు, గంభీరగరావిజృంభణముగ
నటియించునప్సరఃకుటిలాలకావళి, ప్రచురవిద్యుల్లతావిలయముగను
ప్రసరించుదేవతావిసరరత్నవిభూష, లమరేంద్రచాపవిభ్రమములుగను
పడి రాలుపూఁదేనెజడివాన సోనలు, ధారాశధారాంబులు రముగను

విప్రవారాణాత్మభూమిప్రవృద్ధ, వేదశాస్త్రీప్సితతాపసోదనమున
మెఱుఁగుఁ జెంబరవరు లను వేఖుతిలులు, గురిసెనప్పుడు మందారకుసుమవృష్టి. 117

వ. అంత నద్విప్రవారాయణుండు దాదిసారాయణ దివ్యమంగళ విగ్రహంబు లోచనానందంబుగా సందర్శించి రోమాంచకంచుకిత సర్వాంగుండై సాష్టాంగదండప్రణామం బాచరించి కేలుదోయి ఫాలభాగంబునం గీలించి. 118

సీ. పద్మత్రియీశిఖాచరణాయ శరణాయ, పావనాయ సురాధిపావనాయ
పారిజశ్వరిజనీవరాక్షాయ రక్షాయ, శంకరాయ విజాప్తశంకరాయ
భవతాపవ్యాధయరంజనకాయ జనకాయ, నాయకాయ గిరీశనాయకాయ
హేలాశయనకార్ద్రినేళాయ యీశాయ, కారణాయ పదాఘవారణాయ
దేవరంగేశ తేనమస్తే నమోస్తు, దేవ మాంపాహి పాహి త్వమేవశరణ
మన్యథైవం విజానత్వ మహం నవేద్మి, సర్వసాక్షీభవాన్ సను ప్రతునిదేత్వి. 119

కుధరధనుర్ధరముఖ్యులి, బుధరాజస్తుత్య మిమ్ముఁ బొగడ నవిద్యా
త్మధరుండ నన ర్హుఁడ నే, వధరస్పందన మొనర్ప నఖిలాధీశా. 120

క. పాపయిని దేవతావి, త్తాపహరణనిందఁ బ్రాప్తమైనది దీనిం
బాపి విమలాత్ముఁ జేయుఁ డ, యాపర లక్ష్మీశ త్రిభువనసైకనివేశా. 121

వ. అని విన్నవించిన కోవెలపారుపత్తెంబున నధికారియైన జీయ్యరున కిట్లనిరి. 122

క. లీలావినోదమునకై, యీలాగున నేను వీరి నిరువుర రతిరా
త్యేలిం గూర్చితి మద్వశ. మాలిక యితఁ డప్పరశుపదము యీసతీయున్. 123

క. కోవెల నుండఁగఁ గైకొని, యీవేలఁదికి గిన్నె సేన యిచ్చితివది గై
కో వచ్చునె మరలఁగ నా, యీవికిఁ దిరుగండుఁ గలదె యెప్పటికైనన్. 124

వ. అని యానతిచ్చి సకలజనులు గనుంగొన నయ్యాదినారాయణుండు విప్రనారాయణు శరీరంబునఁ బ్రవేశించె నందుల కాశ్చర్యనిమగ్నులై యఖిలజనంబు లతని శక్త్యంత ధైర్యభక్తి వినయసంభ్రమంబులం బునఃపునర్నమస్కారంబు లాచరించి రంత. 125

గీ. బ్రహ్మపథిరయిల్ల భక్తి నప్పురమునన్ను, ఐోత్తముని బ్రహ్మరథమున నునిచి పట్ట
ణమున గేగించి రధికసంభ్రమము మీఱ, జీయ్య ముందఱికోమ్మనఁ జేరి మోప. 126

గీ. ఇవ్విధంబునఁ బట్టణం బేఁగి రంగ, ధాముని సన్నిధి కరిగి యతండు దండ
వత్ప్రణామంబు లిడి తిరువాయిమొడ్లిప, బంధమూర్తుల వినుతులర్పణ మొనర్చి. 127

శా. ఆరూఢాత్మవరోపసదాంధతను శంకాతంకముల్ లేక స్వే
చ్ఛాకీర్తి స్థతుం జేసి నొనర్చినయనాచారంబు లోఁగొంటి నీ

కారుణ్యంబున నేఁడు నేరములు సైరించెదు రంగేశ యో
శ్రీరంగేశ్వర శాశ్వతశ్రుతిశిరస్సింహాసనాధీశ్వరా. 128

శా. శ్రీరంగక్షేత్రమందు నిల్చి కపురాచక్షుర్మందిరా దుర్గ గా
ఢోరాశిన్ దులసీవనంబునఁ ద్రిపాద్ద్యుతిన్ బరిన్ సన్మణీ
గారాప్తి న్వసియించి సంస్మరణమాత్రంబు న్నివారింపు మో
శ్రీరంగేశ్వర శాశ్వతశ్రుతిశిరస్సింహాసనాధీశ్వరా. 129

వ. అనుచు సన్నుతించిన నుపప్రసన్నుండై యతండు కోరినయట్ల యొసంగి యద్దేవ
దేవుం డిట్లనియె. 130

క. వనజభవవంశవర్ధన, ఘనమగు నీ పుష్పమాలికాకైంకర్యం
బున నీకుఁ గల్గు సంతతి, మను మత్సామీప్యపదవి మల్లోకములన్. 131

మ. ఘనుఁ డన్నాయక గోపికాజనరతివ్యాపారకేళీలసే
దనమందై వెలసెం దదీయపరిణం ద్వత్పుణ్యచారిత్రమున్
వినవలెం బ్రస్తుతి సేయఁ దీని వినిన న్విన్పించిన న్వ్రాసినన్
ఘనులం జేర్పఁ గన్నవారలకు సామ్రాజ్యంబు చేకూర్చెదన్. 132

శ్రీరంగనాథుఁడు విప్రనారాయణున కాళ్వారునామ మిచ్చుట.

గీ. అనఘ తొండరడిప్పొడియనఁగఁ బరఁగు, నీకు నాళ్వారుపేరు సాఁగాక యనియె
నతఁడు తొండరడిప్పొడియాళువార, లనఁగఁ బ్రఖ్యాతిఁ జెలువొందె నవనియందు.

గీ. జియ్యరును దేవదేవికి నెయ్య మెసఁగ, విహితవస్త్రాభరణ సమన్వితము గాఁగఁ
గనకపాత్రి సమర్పించి యనుపుటయును, నత్తరిఁ బోఁడియు విరక్తి దీయుగుచు.

క. పెరుమాళ్ళకు నా గిన్నియ, యిరుమడుగుల పసిఁడి గాన్క యిడితన కదియే
తిరువారాధనగాఁ గొని, సిరివరు రంగేశ్వరుని భజింపుచు నుండెన్. 135

ఉ. న్యాయగుణప్రదీపన వనచ్ఛవిలజ్జిత భారతీధవా
న్యాయతినవ్యదేహ చరణాబ్జభవాశ్రిత తప్తదేహ యా
తాయతబాహుదండ విహితాహవచండ సుబాహుదండ గా
ధేయముఖాధ్వరక్షణ సుధీజనబోధన యాధ్వరక్షణా. 136

క. దశరథరాజకుమార, న్మశకరిపుభాగధేయ పుణ్యమందార ఫలా
స్వాదశీల చాపటంకా, దశరథరాజేంద్ర రాజమృగేంద్రా. 137

చతుర్థాశ్వాసము

మణిగణనికరవృత్తము. పాదపాంసుపాలితాశ్మ ♦ పాదదారవేదవా
వేదవాదినీయుతాబ్ధి ♦ వేద్యభృత్యకృత్యవాదితా
వాదితాంగజారిచాప ♦ వాధవేష్టజాలకా
వేరిజాలకాంక్షితాబ్ధి ♦ సిద్ధకల్పపాదపా.

గద్య.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర శ్రీరామచంద్ర
కరుణాతరంగితవైభవ పారంగునృసింహ మంత్రపుంగవతనూభవ
పరిచితభగవద్భాగవతకైంకర్య విధాన తిమ్మయాభిధాన
ప్రణీతంబైన వైజయంతీవిలాసం
బను మహాప్రబంధంబు నందుఁ
జతుర్థాశ్వాసము.
సంపూర్ణము.

వేమన వేదాంత దర్పణము

అద్దమునకు కనబడు ప్రతిబింబమువలె ఈగ్రంథరాజము నందు వేమన యోగీంద్రునిచే చెప్పబడిన భక్తి, జ్ఞాన, వైరాగ్యములు ప్రస్ఫుటమగునట్లు నేమనూరి గంగాధరంగారిచే మిగుల పరిశ్రమతో తాత్పర్య విశేషాంశములు వ్రాయబడిన పద్యములు ద్రాక్షాపానకములై, భావములు అమృతగుళికలై విశేషాంశములు విజ్ఞానపుంజములై విరాజిల్లుచున్నవి. మోక్షాపేక్షులకు ముంజేతి ముకురమువంటి యీగ్రంథరాజము తినబోవుచు రుచులడుగనేల చదివి సంతసింపుడు.

వలయువారు:

యస్. అప్పలస్వామి అండ్ సన్సు,
పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు.
రాజమండ్రి.